సాహితీ
గత వారం ... వివిధ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 203, పేజీలు : 10+4 వెల : 6.50

దేశప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం: రాష్ట్రపతి 5లో

తీరానికి కొట్టుకొచ్చిన 250 కిలోల డ్రగ్స్

# ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యుల పోస్టులు భర్తీ

## సెప్టెంబర్ 5,7,10 తేదీల్లో మౌఖిక ఇంటర్వ్యూలు

**విజయవాడ,ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ ఆస్పత్రుల్లో ప్రత్యేక నిపుణతలు గల సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం నేరుగా మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఏపీఎంఎస్ నియామక సంస్థ(బోర్డు) సభ్య కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఇందుకు సంబంధించి ప్రత్యేక షెడ్యూల్ ఈ ఉత్తర్వుల్లో నిర్దేశించారు.నేరుగా నిర్వహించే ఈ మౌఃక పరీక్షలు సెప్టెంబరు5(మంగళవారం) జనరల్ మెడిసిన్, సర్జరీ,చర్మవ్యాధుల నిపుణత,మైక్రోబయాలజీ,ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాల్లో ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు జరుగుతాయి. సెప్టెంబరు 7వ తేది (గురువారం) గైనకాలజీ, అనెస్థియా,ఈఎన్‌టీ,పాథాలాజీ విభాగాల్లో కదయం 10గంటల నుంచి 1గంట వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు జరుగుతాయి.సెప్టెంబరు 10న(శనివారం) పీడియాట్రిక్స్, ఆర్థోపిడిక్స్, ఆప్తామాలాజీ, రెడియోలాజీ, చెస్ట్ డిజిసిజ్ విభాగాల్లో ఉదయం 10గంటల నుంచి 1 గంట వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.సెకండరీ హెల్త్(ఏపీవీవీపీ) డైరెక్టర్ కంట్రోలు పరిధిలోని ఆస్పత్రుల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు.పరిమితి సంఖ్యలో శాశ్వత ప్రాతిపదికన,కాంట్రాక్ట్ విధానంలో ఈ పోస్టు భర్తీ జరుగుతుంద.పూర్తి మార్గదర్శకాలు అంతర్జాలంలో సంబంధించి వెబసైట్ ద్వారా తెలుసుకోవచ్చునని ఉత్తర్వుల్లో వివరించారు.అభ్యర్దులు తమదరఖాస్తులను నేరుగా మౌఖిక ఇంటర్వ్యూల సందర్భంలో ఇవ్వొచ్చును.సీఎం జగన్ ఆయాఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యులను నియమిస్తున్నట్లు వెల్లడించారు.

# దసరా కానుకగా ఒక డిఏ

ఉద్యోగులకు సర్కార్ వరం

కొత్త పెన్షన్ విధానం అమలుపై ఆర్డినెన్స్

కాంట్రాక్ట్ రెగ్యులరైజేషన్ జీవోలో మార్పు

ఎన్జీవోల 21వ మహాసభలో సిఎం జగన్


సోమవారం విజయవాడలో ఎపిఎన్జీవోస్ 21వ మహాసభలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమం, అభివృద్ధి, సేవా ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉద్యోగులే నిలుస్తున్నారని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.సీపీఎస్ స్దానే జీపీఎస్‌ను అత్యంత అధ్యయనం తరువాత అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు,త్వరలో ఇందుకు సంబంధించి ఆర్డినెన్స్ విడుదల చేస్తామని స్పష్టం చేస్తారు. ఉద్యోగస్తులకు దసరా కానుకగా ఒక డిఏను మంజూరు చేస్తున్నామని,కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజెషన్ జీవోలో మార్పు చేసామన్నారు.2014 జూన్ కటాఫ్ నిబంధనను తొలిగించామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి మంచి చేసామన్నారు.వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని మహిళలకు అయిదు అదనపు క్యాజులీవులు ఇస్తామని ఉద్యోగుల హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఏపీఎన్జీవోస్ 21వ మహాసభల్లో సోమవారం ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు.సభలో జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం ఉద్యోగుల సమస్యలు,ప్రభుత్వం వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు,ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్న శ్రద్దపై ఏపీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసరావు ప్రశంసిస్తూ ప్రసంగించారు.తమకు పెండింగ్‌లో ఉన్న రెండు డిఏల మంజూరు,వైద్యఆరోగ్యశాఖలో మహిళలకు ప్రత్యేకంగా అయిదు క్యాజులీవులు మంజూరు చేయాలని కోరారు.బండి శ్రీనివాసరావు ప్రసంగం అనంతరం సీఎం జగన్ ప్రసంగిస్తూ విధాన నిర్ణయాలు(పాలసీలు) చేసేది ప్రభుత్వమైతే, అమలు చేసేది మాత్రం ఉద్యోగులేనన్నారు.ఉద్యోగుల సంతోషం, భవిష్యత్తు తమ ప్రభుత్వ ప్రాధాన్యత, తన బాధ్యత అన్నారు. ప్రభుత్వ కుటుంబంలో కీలక సభ్యులు ఉద్యోగులని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తూ 1.35లక్షల శాశ్వత ఉద్యోగాలు ప్రారంభంలోనే ఇచ్చామన్నారు.ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే సమస్యలు వస్తాయని వారించినా వెనకడుగు వేయలేదని సీఎం జగన్ చెప్పారు.తాము నిజాయితీ, కమిట్మెంట్‌తో అడుగులు వేసామన్నారు.పదవీ విరమణ వయస్సుని 60నుంచి 62 ఏళ్ళకు పెంచామన్నారు.గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు వరకు ఒక్క రుపాయి కూడా జీతం పెరగని వారికి ఈ ప్రభుత్వంలో జీతాలు పెంచామన్నారు.ఓట్లు వేయించుకోవాలన్న దుర్బుద్దితో గత ప్రభుత్వం జీతాలు ఎన్నికల సమయంలో పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గినా,ఖర్చులు పెరిగినా,కోవిడ్ కాలంలో పేదలను బతికించుకున్నామన్నారు.డీబీటీ ద్వారా ప్రజలకు సరాసరి లంచాలకు,వివక్షకు తావివ్వకుండా సంక్షేమ ఫలాలు అందించా మన్నారు.ఎవరూ ఊహించని గడ్డుకాలం వచ్చినా,ఈ ప్రభుత్వం వదిలేయలేదన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీని బతికించి, ≫2

# టిడిపి రాగానే బిసిలకు శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు

## బిసి ఉపకులాలాలకు దామాషా ప్రకారం నిధులు

## గన్నవరం చేరుకున్న లోకేష్ పాదయాత్ర

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 21, ప్రభాతవార్త :** టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బి.సిలకు శాశ్వత కులదృవీకరణ పత్రాలు అందచేస్తామని టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. బి.సి ఉపకులాలకు దామాషా ప్రకారం నిధులు విడుదల చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం ఉదయం గన్నవరం నియోజకవర్గానికి చేరుకుంది. తెల్లవారుఝామున 3.30గంటలకు యాత్ర గన్నవరం నియోజకవర్గం నిడమానూరుకు చేరుకుంది. తెల్లవారు జామున సైతం లోకేష్‌ను చూసేందుకు ప్రజలు రోడ్లవెంట బారులు తీరారు. ఈసందర్భంగా నిడమానూరు శివారులో క్యాంప్ వద్ద సోమవారు సాయంత్రం వెనుకబడిన తరగతుల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. తమకు ఆరోగ్యభద్రత, ప్రత్యేక నిధిని ఏరా ్పటు చేయాలని కోరారు. గీత కార్మికులకు, ఇతర బిసి కులాలకు సియం తీరని అన్యాయం చేసారని వాపోయారు. కులధృవీకరణ పత్రాలు సకాలంలో రాకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. దేవాలయాల్లో దోబీ పనిని రజకులకు ఇవ్వాలని కోరారు. వీరందరి సమస్యలనూ సానుకూలంగా విన్న అనంతరం లోకేష్ మాట్లాడుతూ దేవాలయాల్లో ≫2



సోమవారం హెచ్‌సిఎల్ వద్ద సెల్ఫీ తీస్తున్న లోకేష్

# ప్రజలకు సర్కార్‌పై తగ్గిన నమ్మకం

## తాగుబోతులను తాకట్టుపెట్టి అప్పు చేస్తున్న ప్రభుత్వం

## బిజెపి కార్యకర్తల సమావేశంలో ఎంపి బండి సంజయ్

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని భారతీయ జనతా పార్టీ, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.ఏపీలో పెద్ద ఎత్తున మతంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అవినీతి,అరాచక ప్రభుత్వం రాజ్యమేలుతుందన్నారు.ఈ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించాల్సిన అవసరం, సమయం ఆసన్నమైందన్నారు.భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం(ఓటర్ చైతన్య మహాభియాన్)లో కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్ విధానంలో మాట్లాడిన బండి సంజయ్ ఏపీ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. తాగుబోతులను తాకట్టుపెట్టి అప్పు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్‌దేనన్నారు.మద్యానిక్న నిషేదిస్తామని వాగ్దానాలు చేసి లిక్కరు బాండ్లు విడుదల చేస్తారా? అంటూ ప్రశ్నించారు.అప్పులు అరాచకాల్లో ఏపీ,తెలంగాణా ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయన్నారు.దొంగ ఓట్లుతో మళ్ళీ గెలిచేందుకు ఏపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.బిజెపీ ఏపీలో బలీయంగానే ఉందన్నారు.గతంలో ఏపీలో మాదిరిగా దేశంలోను బిజెపి పట్ల చులకన భావంతో విమర్శలు చేసారన్నారు.తరువాత ఏమైందో అందరికి తెలుసున్నారు. ఏపీలో అంతో,ఇంతో ప్రజలకు మేలు జరుగుతుందంటే అందుకు కేంద్రం ఇస్తున్న నిధులే కారణమన్నారు.తెలంగాణ ,ఏపీ ప్రభుత్వాలు అవినీతిలో, అప్పులు చేయడంలోను. అరాచక


ఎంపి బండి సంజయ్

పాలనలోను ఒక దానితో ఒకటి పోటీ పడుతున్నాయన్నారు.డ్రగ్స్,గంజాయి,మద్యం, భూకబ్జాలు దందాలతో ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు దోచుకుని తింటున్నాయన్నారు. ఏపీలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 10వేల నకిలీ ఓట్లును నమోదు చేసే పనిలో అధికార పార్టీ ఉందన్నారు.ఈ విషయంలో కేంద్ర ఎలక్షన్ కమిషన్ సీరియస్‌గా ఉందన్నారు.అనంతపురం జెడ్పీ సీఈవోను సస్పెండ్ చేసారన్నారు.ఈ విషయంలో బిజెపి కార్యకర్తలు ప్రజలను అప్రమత్తంచేసే దిశలో ముందుకు అడుగులేస్తా ≫2



విక్రమ్ ల్యాండర్ తీసిన చంద్రుని దక్షిణ ధృవం

## ఎక్కడ దిగాలని అన్వేషిస్తున్న చంద్రయాన్-3

**శ్రీహరికోట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్ 3 లోని విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధృవం మీద దిగక ముందే పరిశోధన మొదలు పెట్టింది. చీకటి ప్రదేశంలో ఫోటోలుతీసి భూ కేంద్రాలకు పంపించింది. అక్కడ గోతులు, మిట్ట ప్రాంతాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రస్తుతం సాఫీగా వున్న ప్రదేశాన్ని అన్వేషిస్తోంది. మిట్ట పల్లాలు లేని సురక్షిత ప్రదేశంలో దిగడానికి సిద్ధమవుతోంది.అలా క్షేమంగా దిగితే రష్యా వారి లూనా25 లాగా కాకుండా మనం చరిత్ర సృష్టించడం ఖాయంగా ఇస్రో వర్గాలు అంటున్నాయి.


గోడౌన్‌లో వేలానికి సిద్ధంగా ఉన్న ఎర్రచందనం దుంగలు

## ఎర్ర బంగారం విక్రయానికి సర్కార్ సిద్ధం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ఎర్రచందనం విక్రయం ద్వారా వందల కోట్ల ఆదాయంపై దృష్టి సారించింది. గత యేడాది 16వ విడత ఎర్రచందనం దుంగల విక్రయం చేపట్టింది. ఈ యేడాది 17వ విడత ఎర్రచందనం దుంగలు విక్రయించేందుకు ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గ్లోబెల్ టెండర్లను ఆహ్వానించింది. సెప్టెంబరు 1 నుంచి 8 వరకు ఎర్రచందనం దుంగలు విక్రయించేందుకు ఎపిఎఫ్‌డిసి వైస్ ఛైర్మన్ డికె సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణ చేస్తుండగా స్వాధీనం చేసుకుని వాటిని గ్రేడింగ్ చేసి విక్రయా ≫2

# అసైన్డ్ భూములపై ఆంక్షలు తొలగింపు

## ఆనందంలో అన్నదాతలు: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ లో 32 లక్షల ఎకరాలపై ఆంక్షల తొలగింపుతో భూములపై అన్నదాతలకు సంపూర్ణ హక్కులు లభించాయని, దీంతో రైతన్నలు ఆనందంలో మునిగి తేలుతున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాద్యమాల వేదికగా సోమవాం ఆయన పలు అంశాలు వెల్లడించారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడంతో అన్నదాతల ఆర్థిక, సామాజిక భరోసా ఏర్పడిందని అన్నారు. ఈ భూములన్నింటిని 22(ఎ) జాబితా నుండి ప్రభుత్వం తొలగించిందని, తద్వారా కొత్త కొత్త రుణాలు, భూమార్పిడి, క్రయవిక్రయాలు వెసులుబాటు కల్గిందన్నారు.

**చిరు ధాన్యాల ఎగుమతుల్లో ఏడో స్థానంలో ఆంధ్ర ప్రదేశ్:** చిరు ధాన్యాల ఎగుమతుల్లో దేశంలో ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. 2022-23 ఎగుమతుల్లో దేశం మొత్తం మీద 1,69,049 మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తే కేవలం ఎపి నుంచి 1,319.78 మెట్రిక్ టన్నులు ఎగుమతి చేసారన్నారు.

**పప్పు ధాన్యాల సాగును కేంద్రం ప్రోత్సహించాలి:** గత సంవత్సరంతో పోలిస్తే విత్తిన విస్తీర్ణం 10 శాతం తగ్గినందున పప్పుల ధరలు పెరగవచ్చని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి, పప్పుధాన్యాలు, మినుములు, కూరగాయల సాగును ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం చొవ తీసుకోవాలని అభ్యర్థిస్తునా ్ననని అన్నారు.

**సర్వేలన్నింటిలోను ప్రజా తీర్పు వైఎస్సార్సీ వైపే:** టైమ్స్ నౌ, ఈజీజి ఒపీనియన్ పోల్స్ 2024 ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25 ఎంపి సీట్లను వైఎస్సార్సీ గెలుచుకుంటుందన్న అంచనాలను బలపరుస్తున్నాయని అన్నారు. సిఎం వైఎస్ జగన్ తన వాగ్దానాలను నెరవేర్చేందుకు నిస్వార్థంగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో తిరుగులేని ప్రజానాయకుడిగా కొనసాగుతున్నారన్నారు.

**చంద్రబాబు మాయాజాలం:** చంద్రబాబు ఇచ్చే రాఖీ కట్టుకుంటే ఇంటర్ బైపిపి చదివి ఇంజనీర్ కావచ్చు. పోలీస్ అయ్యి వర్క్ ఫ్రమ్ హోమ్ చేయొచ్చు. ఆస్కార్ నామినేషన్లుకి వెళ్తే నోబెల్ ప్రైజ్ రావచ్చు. స్వాతంత్ర్య ఉద్యమంలోను పాల్గొనవచ్చు. అది నేనే కట్టా, ఇది నేనే పెట్టా అని మాట్లాడొచ్చు' అన్నట్టు ఉంటుందని అన్నారు.

## పాతికేళ్ల లోపునే రూ.50లక్షలకు చేరనున్న

# ప్రజల సగటు ఆదాయం

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ అంచనా

**విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత దేశంలో మధ్య ఆదాయ వర్గం ఎదుగుదలపై 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పరిశోధనా విభాగం ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ఎంతో ఆశావహంగాఉంది. ఆర్థిక సంవత్సరాలు 2011, 2022 మధ్య పదేళ్ళ కాలంలో దాఖలు చేసిన ఆదాయపన్ను రిటర్న్లు ఆధారంగా దేశంలోని మధ్య తరగతి ఆదాయాలు పెరిగిన తీరునుఈ నివేదికలోని గణాంకాల ప్రకారం ఆర్థిక సంవత్సరాలు 2013,2022 మధ్యకాలంలో మధ్య తరగతి భారతీయుల సగటు ఆదాయం మూడు రెట్లు పెరిగింది. అంటే వారి ఆదాయం ఈ 11సంవత్సరాల్లో రూ.44లక్షల నుంచి రూ.13 లక్షలకు పెరిగింది. 21వ శతాబ్దం మొదటిదశాబ్దం తర్వాత భారతీయుల ఆదాయం పెరగడం గణనీయ పరిణామం.గడచిన పది సంవత్సరాల్లో దిగువ మధ్య తరగతి ప్రజలు ఉన్నత ఆదాయ వర్గం స్థాయికి ఎలా ఎదిగింది. 'కొత్త మధ్య తరగతి ఎదుగుదల' అనే శీర్షికతో వచ్చిన ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక వివరించారు. అలాగే ఇదే కాలంలో అసలు ప్రభుత్వానికి పన్నే చెల్లించాల్సిన అవసరం లేని విధంగా ధాఖలు చేసేఆదాయపన్ను రిటర్న్లు సంఖ్య ఎలా పూర్తిగా మాయమైంది ఈ నివేదికలో పొందుపరిచారు.

**పట్టుదలతో లక్ష్యసాధనే భారతీయుల ప్రత్యేకత:** 2047 నాటికి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నూరేళ్ళకు ఇండియా పూర్తిగా అభివృద్ధిచెందిన దేశంగా అవతరిస్తుందన్న ఆకాంక్షను ప్రధానమంత్రి తన ఆగస్టు 15 ప్రసంగంలో ఢిల్లీఎర్రకోటపై వ్యక్తం చేసారు. మరో 24 ఏళ్లలో వికసిత్ భారత్'ను చూస్తామన్న ప్రధాని కోర్కె 140కోట్లకు పైగా ఉన్న భారతీయులందరి మనసులలో ఉందంటే అతిశయోక్తి లేదు. ఆర్థిక సంవత్సరం 2047 నాటికి రూ.14.9 లక్షలకు పెరుగుతుందని అంచనా. అలాగే మధ్య తరగతి భారతీయుల ప్రస్తుత సగటు ఆదాయం రూ.2 లక్షలు 24 ఏళ్ల తర్వాత 49.7 లక్షలకు పెరుగుతుందని ఎస్బీఐ పరిశోధనా బృందం అంచనా వేసింది.ఈ సంఖ్యా వివరాలు లేదా అంచనాలన్నీ, భారీగా, అత్యంత ఆశాజనకంగా ఉన్నాయి. పెరుగుతున్న భారత జనసఖ్య, ముఖ్యంగా పనిచేసే వయసులో ఉండే యువత జనాభా ఎక్కువ ఉన్న కారణంగా పై అంచనాలను నిజం చేయడం అసలు కష్టమే కాదు.

మూడు దశాబ్దాల క్రితం మొదలైన ఎదగాలనే ఆకాంక్ష.సంపన్న దేశాల సరసన నిలబ డాలనే బలమైన కోర్కె ఫలితంగా దేశాభివృద్ధితో పాటు జనం ఆదాయాలుపై స్థాయిలో పెరగడం కష్టమేమి కాదు. 1947లోనే స్వాతంత్ర్యం సంపాదించిన మన సోదర దేశం పాకిస్థాన్‌తో పాటు, ఇతర దక్షిణాసియా, ఆసియా దేశాల పరిస్థితులతో పోల్చితే భారతదేశంలో అన్నీ సానుకూల ఆంక్షలే కనిపిస్తున్నాయి. దేశంలో కొన్ని దశాబ్దాలుగా రాజకీయ ఆర్థిక సుస్థిరత చట్టప్రకారం సాగే పరిపాలన వంటి అంశాలు వచ్చే పాతికేళ్ళలో ఇండియాను సంపన్న దేశాల జాబితాలో చేర్చుతాయనడంలో సందేహం లేదు. అనేక ఆటుపోట్లు, అననుకూల సంకేతాలు, పరిస్థితుల మధ్య కొట్టుమిట్టాడు తున్న సమకాలీన ప్రపంచంలో భారతదేశం ఏకైక ఆశాజనక ప్రాంతమని అంతర్జాతీయ నిపుణులు, ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.



ఎన్జీవోస్ సభకు హాజరైన ఉద్యోగులు

# దసరా కానుకగా ఒక డిఎ

>>55వేల ఆర్టీసీ కార్మికులను రెగ్యులరైజ్ చేసామని సీఎం జగన్ గుర్తు చేసారు.1998-2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తూ ఉద్యోగాలు ఇచ్చామన్నారు.తమ ప్రభుత్వం ఏ ఒక్క ఉద్యోగికి అన్యాయం చేయలేదన్నారు.ఉద్యోగులందరికి తోడుగా నిలబడ్డామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులపై మమ కారం ఉన్న ప్రభుత్వం తమదన్నారు.ప్రతి గ్రామంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగుల ఉన్నారో ,గ్రామ స్థాయిలోనే ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయన్నారు. గ్రామ స్థాయిలోనే ఇంగ్లీషు మీడియం బడులు న్నాయన్నారు.ఆర్థికంగా ఉన్న ఒడిదుడుకులున్నందున ఉద్యోగులు ఆశించిన రీతిలో తాను ప్రయోజనం కల్పించకున్నా,వారికి అన్నివిధాలు అండగా ఉంటామన్నారు. సీపీఎస్ అంశంపై తాను ఏ విషయంలోను గురిపెట్టనంతంగా సమయం కేటాయించానన్నారు.ఏడాదిన్నర అధ్యయనం అనంతరం సీపీఎస్‌కు బదులుగా తమ ప్రభుత్వం మెరుగైన విధానం తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.ఎంప్లాయ్ గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ తీసుకుని వచ్చామన్నారు.ఈ విధానం అమలులోకి వచ్చిన తరువాత దేశమంతా మనపై వైపు చూస్తుందన్నారు. ఉద్యోగులు ఇబ్బందుల గురించిఎప్పుడు సానుకూలరీతిలో స్పందించామనా న్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత 2019 నుండి 3లక్షల 19వేల ప్రభుత్వ ఉద్యోగాలున్నాయన్నారు.అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు.13జిల్లాలను 26 జిల్లాలుగా మార్చిన తరువాత జిల్లా కలెక్టరు.ఎస్పీ వంటి ఉన్నతాధికారుల సేవలు ప్రజలకు దగ్గరయ్యాయన్నారు.దీని వలన ఉద్యోగులకు ప్రజల్లో గౌరవభావం పెరిగిందన్నారు. సీఎం జగన్ ప్రసంగం అనంతరం ఆయనను ఉద్యోగ సంఘ నేతలు పరిచయం చేసుకున్నారు.తరువాత ఆయనను ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగాసత్కరించారు. రాష్ట్ర మం త్రులు బొత్స సత్యనారాయణ,బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఆదిమూలపు సురేష్.జోగి రమేష్,తానేటి వనిత ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,చంద్రశేఖరరెడ్డి, ఎపీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.

**భారీగా హాజరైన ఎన్జీవోసంఘం ప్రతినిధులు:** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల స్టేడియంలో సోమవారం జరిగిన 21వ ఏపీ ఎన్జీవోస్ మహాసభకు భారీ ఉద్యోగులు హాజరయ్యారు.సీఎం జగన్ ప్రసంగిస్తున్నంత సేపు వారు ఈలలు వేస్తూ.కేరింత కొట్టారు.టైమ్ లిమిట్‌లేకుండా కాం ట్రాక్టు ఉద్యోగుల పర్మినెంట్,ఇంక్రిమెంట్ ప్రకటన సందర్భంలో డ్యాన్సులు చేసారు.సీఎం జగన్ ప్రసంగానికి ముందు ఎన్జీవోస్ నాయకులు బండి శ్రీనివాసరావు ఉద్యోగులను ఉత్తేజ పరుస్తూ ప్రకటించారు. ఎన్నికల లోపు ఆయన సీఎం జగన్‌ను ఐఆర్ ప్రకటించాలని కోరారు.

# ఎర్ర బంగారం విక్రయానికి సర్కార్ సిద్ధం

>>నికి సిద్ధంచేశారు. 615.833 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను అంతర్జాతీయ కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా ఈ-టెండర్ కం ఈ వేలం పద్ధతిలో 1వ తేదీన ఫస్ట్ సిద్ధం చేసిన దుంగలను వేలం వేస్తారు. అనంతరం మరికొన్ని ఎర్రచందనం దుంగలను రెండోసారి సెప్టెంబరు 8న వేలం వేస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి ఎర్రచందనం దుంగల విక్రయం అనంతరం ఎగుమతి చేసేందుకు అవసరమైన అనుమతులు కూడా తీసుకొంది. రాష్ట్రంలో రాజంపేట, తిరుపతి, పీలేరు, బాకరాపేటలలో ఎర్రచందనం గోడౌన్‌లు ఉన్నాయి. ఆ తర్వాత బిసి గ్రేడ్‌లుగా కూడా ఇప్పటికే అధికారులు విక్రయానికి సిద్ధం చేశారు. రాష్ట్ర ఖజానాకు ఎర్రచందనం దుంగల వేలం ద్వారా ఎన్ని వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందో సెప్టెంబరు 10 నాటికి స్పష్టం కానుంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:21/08/23

| DAY - SINGAM SERIES Dr No:201 | DAY - KUIL SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.100000/- 863992 | 1st Prize Rs.100000/- 346237 |
| 2nd Prize Rs.7000/- 27962 | 2nd Prize Rs.7000/- 62632 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04072 07274 25383 44997 53881 | 15276 20667 53449 56091 57453 |
| 66789 91424 93588 97235 98395 | 71099 77858 89173 90563 92668 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1751 1902 2530 3004 3205 4178 7013 | 4030 4465 4900 5853 6627 6887 8200 |
| 7362 7686 9777 | 8851 9500 9523 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0980 2010 2541 3242 3981 4214 6965 | 0401 1390 2854 3135 3820 3991 4317 |
| 8837 8920 9330 | 7260 9159 9205 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1237 3315 4505 6169 7383 8662 | 0092 2014 3989 5581 6907 7852 9186 |
| 0146 1325 3397 4515 6175 7459 8630 | 0117 2034 4025 5632 6937 7889 9193 |
| 0158 1608 3443 4602 6179 7498 8753 | 0129 2064 4064 5645 6977 7904 9399 |
| 0277 1941 3528 4670 6219 7509 9100 | 0266 2183 4249 5649 7183 7914 9408 |
| 0350 2011 3771 4895 6330 7569 9178 | 0420 2297 4588 5657 7195 7969 9458 |
| 0422 2022 3777 4992 6394 7676 9346 | 0424 2423 4691 5685 7203 7999 9584 |
| 0453 2111 3854 5202 6415 7832 9580 | 0716 2587 4784 5732 7340 8016 9782 |
| 0694 2197 3899 5263 6442 7932 9630 | 0965 2696 4834 5832 7415 8060 9860 |
| 0724 2236 3922 5541 6522 8135 9673 | 1013 2971 4977 5837 7423 8063 9862 |
| 0860 2273 3993 5604 6555 8277 9686 | 1105 3366 5065 5969 7633 8088 9922 |
| 0925 2307 4002 5710 6565 8306 | 1184 3439 5088 6022 7702 8471 |
| 0964 2648 4047 5739 6831 8323 | 1465 3484 5104 6037 7711 8758 |
| 0966 2820 4235 5837 7032 8370 | 1557 3773 5314 6071 7772 8788 |
| 1115 3033 4297 5881 7113 8398 | 1895 3779 5380 6185 7787 8936 |
| 1210 3128 4334 6030 7355 8431 | 1952 3797 5472 6666 7828 9092 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:21/08/23

| DAY - ROSA SERIES Dr No:201 | DAY - DEAR SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.100000/- 487193 | 1st Prize Rs.100000/- 216158 |
| 2nd Prize Rs.7000/- 64707 | 2nd Prize Rs.7000/- 36649 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01709 04809 16421 20788 39971 | 07072 13960 27719 34469 50180 |
| 43452 46409 58470 61414 98166 | 61488 80412 84338 91872 98863 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0073 0118 0796 2194 2276 2794 3044 | 0071 0130 0469 0837 0958 3583 7405 |
| 6751 7933 8817 | 9231 9728 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0214 1409 3247 4882 5625 5656 7507 | 0628 0854 1538 3293 4074 6465 6548 |
| 7573 7750 9445 | 6634 8115 8312 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0097 1446 3088 4405 5711 7089 8718 | 0109 1448 3114 4311 6139 7570 9062 |
| 0221 1494 3336 4511 5873 7142 8734 | 0115 1475 3301 4495 6244 7655 9264 |
| 0266 1500 3356 4553 5982 7336 9018 | 0116 1742 3481 4508 6386 7781 9349 |
| 0349 1583 3413 4564 5993 7645 9028 | 0131 1771 3535 4622 6390 7843 9355 |
| 0521 1754 3433 4616 6122 7675 9230 | 0184 1961 3615 4640 6411 7891 9358 |
| 0567 1861 3595 4712 6235 7769 9289 | 0202 1981 3628 5126 6540 7970 9444 |
| 0581 1901 3666 4806 6239 7954 9325 | 0433 2022 3680 5139 6668 8017 9483 |
| 0766 2038 3676 4850 6276 7996 9694 | 0447 2040 3736 5383 6810 8220 9508 |
| 0826 2349 3981 5028 6631 8001 9850 | 0539 2239 3838 5588 7060 8299 9619 |
| 0942 2550 4134 5081 6641 8086 9874 | 0592 2252 3938 5879 7130 8545 9961 |
| 0981 2672 4139 5115 6642 8133 | 0791 2513 3997 5923 7254 8644 |
| 1238 2759 4271 5198 6665 8338 | 0946 2547 4002 5987 7345 8655 |
| 1318 2834 4290 5268 6962 8588 | 1070 2727 4010 6012 7442 8783 |
| 1352 2914 4341 5338 7035 8609 | 1122 2730 4124 6086 7477 8966 |
| 1444 3027 4365 5522 7061 8658 | 1397 2985 4241 6133 7509 9016 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:21/08/23

| DAY - THANGAM SERIES Dr No:201 | DAY - VAIRAM SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.100000/- 774806 | 1st Prize Rs.50000/- 513941 |
| 2nd Prize Rs.7000/- 24923 | 2nd Prize Rs.7000/- 87109 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08819 27932 53526 56368 59636 | 08413 09238 20272 24644 28332 |
| 72953 82718 86356 87549 89295 | 28823 42233 54918 73265 96016 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0318 2116 3437 3517 5192 6293 6336 | 1940 3669 4757 4805 5461 5625 5771 |
| 6992 9017 9894 | 6326 6726 7910 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0087 0223 0807 1195 5135 5561 5682 | 0888 3050 3822 4670 7098 7200 7684 |
| 7270 9091 9349 | 8352 8595 9142 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1659 3240 4676 5750 7648 9260 | 0009 1285 2687 4237 6528 7981 8966 |
| 0059 1795 3333 4873 5874 7831 9279 | 0027 1452 2713 4266 6619 8075 9030 |
| 0083 1812 3441 4977 6213 8099 9318 | 0035 1465 2963 4857 6658 8096 9107 |
| 0112 1841 3479 5048 6277 8204 9322 | 0103 1650 3037 4911 6892 8123 9200 |
| 0511 1943 3618 5066 6516 8231 9396 | 0168 1680 3069 5170 7062 8142 9406 |
| 0522 2047 3659 5134 6521 8353 9400 | 0251 1758 3095 5378 7065 8149 9408 |
| 0601 2178 3665 5279 6548 8399 9574 | 0284 1763 3104 5408 7099 8179 9537 |
| 0749 2192 3879 5318 6576 8400 9657 | 0523 1874 3375 5560 7196 8371 9759 |
| 0779 2604 3989 5389 6731 8513 9739 | 0549 1947 3396 5648 7220 8464 9929 |
| 1089 2607 4125 5390 6765 8687 9805 | 0709 2001 3426 5842 7257 8500 9947 |
| 1126 2743 4497 5449 6938 8869 | 0743 2110 3721 5947 7340 8516 |
| 1347 3102 4520 5538 6945 8898 | 0763 2124 3810 6040 7464 8616 |
| 1428 3108 4570 5539 7069 8961 | 0885 2142 3812 6087 7596 8786 |
| 1555 3140 4629 5641 7411 9008 | 1057 2216 3818 6209 7683 8815 |
| 1622 3235 4668 5743 7575 9065 | 1095 2532 4050 6346 7763 8865 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:21/08/23

| DAY - NALLANERAM SERIES Dr No:201 | DAY - MANI SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.50000/- 673406 | 1st Prize Rs.50000/- 276799 |
| 2nd Prize Rs.7000/- 81744 | 2nd Prize Rs.7000/- 44781 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07900 11446 26592 30987 54186 | 04268 14146 21194 21786 27022 |
| 55658 69106 87321 91175 95037 | 27209 35427 47047 73406 93302 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0346 0360 2423 3889 4285 5823 6197 | 0107 0366 3266 4591 4762 6025 6666 |
| 7191 8858 9528 | 6723 7842 9780 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1012 1896 1922 2090 3660 8173 9237 | 1719 2149 2378 3916 6445 6526 6898 |
| 9251 9536 9794 | 7684 8415 9172 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1801 3176 5183 6102 7013 8714 | 0008 1157 2417 3586 5265 7335 8707 |
| 0214 1828 3479 5221 6167 7088 8822 | 0101 1215 2441 3655 5703 7338 8870 |
| 0473 1831 3485 5267 6171 7204 8829 | 0206 1246 2476 3876 5808 7407 9354 |
| 0490 1894 3685 5460 6225 7208 8830 | 0209 1424 2635 3979 5877 7501 9371 |
| 0500 2022 3692 5486 6367 7240 8904 | 0218 1465 2759 4002 6120 7712 9561 |
| 0527 2053 3716 5493 6407 7285 9001 | 0242 1502 2848 4123 6150 7718 9619 |
| 0586 2095 4040 5532 6481 7303 9305 | 0278 1507 3078 4200 6200 7768 9627 |
| 0630 2211 4090 5535 6588 7602 9567 | 0342 1578 3180 4219 6850 7872 9794 |
| 0855 2286 4187 5616 6784 7804 9675 | 0391 1615 3261 4236 6946 7942 9795 |
| 0864 2745 4274 5755 6787 7944 9697 | 0417 1618 3286 4274 6959 8196 9929 |
| 1173 2784 4441 5790 6792 8163 | 0653 1860 3335 4481 6979 8454 |
| 1190 2802 4561 5893 6803 8192 | 0765 2101 3342 4750 7063 8459 |
| 1570 2947 4694 5922 6874 8526 | 0865 2116 3375 4777 7164 8475 |
| 1574 3129 4766 5927 6886 8641 | 0882 2376 3459 4845 7220 8525 |
| 1778 3154 4783 5984 6894 8692 | 1124 2414 3495 4865 7221 8534 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:21/08/23

| DAY - KUMARAN SERIES Dr No:201 | DAY - VISHNU SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.50000/- 144620 | 1st Prize Rs.50000/- 468127 |
| 2nd Prize Rs.7000/- 27107 | 2nd Prize Rs.7000/- 53920 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00674 13449 25228 30746 74626 | 06266 12732 20046 45340 57385 |
| 79909 93457 94054 97623 99052 | 59012 62170 67424 69495 83056 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0738 1296 1985 3528 4009 4814 5274 | 0883 1745 1763 2734 5138 5378 7389 |
| 5862 6780 8894 | 7505 8161 9193 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0403 0467 0755 1327 1831 3003 3506 | 2592 3505 4993 5196 5475 6243 6836 |
| 7697 8808 8896 | 7695 9030 9624 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1141 3035 4567 6088 7452 8844 | 0030 1159 2275 4183 5321 7322 9028 |
| 0098 1205 3135 4753 6222 7491 9101 | 0126 1421 2326 4287 5323 7397 9044 |
| 0169 1246 3180 4810 6224 7542 9102 | 0140 1424 2338 4360 5413 7443 9169 |
| 0235 1277 3252 4864 6334 7588 9118 | 0304 1589 2419 4391 5669 7448 9288 |
| 0270 1422 3451 4958 6430 7605 9130 | 0538 1630 2439 4400 5813 7574 9324 |
| 0333 1531 3463 5025 6520 7620 9467 | 0545 1676 2694 4490 5954 7663 9335 |
| 0390 1603 3549 5047 6548 7820 9485 | 0549 1717 3137 4540 5971 7727 9675 |
| 0573 1626 3721 5556 6655 7840 9758 | 0590 1728 3284 4846 5991 7839 9705 |
| 0714 1845 3833 5720 6818 8470 9805 | 0697 1785 3311 4853 6273 8286 9708 |
| 0730 2169 4004 5777 6819 8622 9895 | 0734 1898 3328 4899 6438 8309 9717 |
| 0914 2241 4148 5798 6906 8674 | 0739 2080 3470 4996 6770 8471 |
| 0978 2338 4167 5846 6914 8685 | 0817 2196 3483 5115 6803 8502 |
| 0979 2416 4232 5878 7043 8690 | 0948 2211 3584 5153 6874 8634 |
| 1053 2575 4334 5886 7124 8715 | 1092 2221 3893 5208 7145 8708 |
| 1085 2922 4407 6055 7149 8793 | 1094 2263 4179 5318 7316 8908 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:21/08/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:201 | DAY - LION SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514823 | 1st Prize Rs.50000/- 357439 |
| 2nd Prize Rs.7000/- 69675 | 2nd Prize Rs.7000/- 79244 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14507 25223 36112 36631 47422 | 13241 13904 24942 35390 46430 |
| 58808 69990 71713 82145 93732 | 57601 68889 79422 81936 92415 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0202 1475 4150 4551 5162 7185 7963 | 1262 3026 4168 4807 4929 5453 6892 |
| 9309 9748 9981 | 6989 7961 9782 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2437 4602 5510 5998 6960 7756 7911 | 0306 0309 2590 3207 3704 3740 4571 |
| 8018 9388 9735 | 5709 8490 9705 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0257 1530 2891 4288 6105 7243 8835 | 0073 1434 3172 4267 5691 7134 9028 |
| 0328 1576 2918 4327 6135 7359 8849 | 0108 1461 3227 4271 5858 7150 9102 |
| 0447 1638 3110 4328 6180 7640 8983 | 0116 1549 3268 4301 5957 7411 9217 |
| 0474 1690 3232 4383 6399 7685 9267 | 0145 1670 3462 4462 6106 7421 9223 |
| 0501 1779 3305 4468 6426 7715 9494 | 0204 1761 3468 4544 6241 7999 9499 |
| 0732 1780 3456 4836 6458 7730 9529 | 0205 1885 3512 4677 6354 8135 9560 |
| 0840 1823 3482 4889 6469 7931 9552 | 0267 1997 3518 4834 6379 8217 9613 |
| 0937 1885 3502 5128 6719 8085 9592 | 0413 2063 3750 4840 6441 8244 9626 |
| 1013 1895 3567 5375 6739 8185 9919 | 0417 2265 3757 4914 6574 8261 9831 |
| 1078 2077 3714 5450 6781 8207 9927 | 0432 2353 3825 4935 6711 8326 9833 |
| 1208 2142 3718 5503 6864 8277 | 0590 2360 3851 4984 6735 8763 |
| 1300 2151 4114 5525 6892 8292 | 0602 2628 3972 5399 6755 8766 |
| 1332 2349 4160 5841 6922 8364 | 0779 2668 4047 5607 6830 8866 |
| 1336 2679 4175 5848 7093 8436 | 1309 2775 4092 5616 6836 8870 |
| 1411 2718 4287 5854 7224 8544 | 1390 3024 4150 5634 6905 8960 |

# శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు

>>పనిచేసే నాయిబ్రా హ్మణులతోపాటు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మి నెంట్ చేస్తానని జగన్ మోసం చేసాడని విమ ర్శించారు. జగన్ మాదిరిగా తాను అమలు చేయ లేని హామీలు గుప్పించి పారిపోనని, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై పార్టీలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేవాలయాల్లో తలనీలపై వచ్చే ఆదాయంలో పది శాతం నాయిబ్రాహ్మణుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. జగన్‌పాలనలో గీతకా ర్మికులు సంక్షోభంలో కూరుకుపోయారని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రన్నభీమా పటిష్ట వంతంగా అమలు చేయటంతోపాటు, నిరాకేఫ్‌లు ఏర్పాటు చేసి గీతకార్మికులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మద్యం దుకాణాల్లోనూ గీతకార్మికులకు వాటాలు ఇస్తామన్నారు. టిడిపి ప్రభు త్వం హయాంలోనే యంబిసి కార్పోరేషన్ ఏర్పా టు చేసి దానికి నిధులు కేటాయించిన సంగతిని ఈసందర్భంగా లోకేష్ గుర్తుచేసారు. బిసిసంక్షేమ శాఖ మంత్రి పేషిలో పనిచేసే ఉద్యోగులకు జీతా లు ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వ పాలన ఉందని ఎద్దేవా చేసారు. నిధులు విధులు లేని కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసారని విమర్శించారు. బిసిలను ఆదుకునేందుకు రాయితీ రుణాలు ఇస్తామన్నారు. జగన్ విధ్వంస పాలన వల్ల రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని ధ్వజ మెత్తారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. రజకసోదరులకు ఎమ్మెల్సీ ఇస్తామని జగన్ మోసం చేసాడని తాము మాత్రం ఏహామీ ఇవ్వకుండానే దువ్వా రపు రామారావుకు ఎమ్మెల్సీ ఇచ్చామన్నారు. బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యమన్నారు. కీలక పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చిన జగన్ ఇతర కులాలను మోసం చేసారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల మంది బిసిలపై అక్రమ కేసులు పెట్టారని పేర్కొన్నారు. బిసిలు అంతా పునరాలోచన చేయాలని తమ సంక్షేమానికి పాటుపడుతున్న టిడిపి అండగా ఉండాలని కోరారు.

**లోకేష్‌కు విమానాశ్రయ నిర్వాసితుల వినతి :** విమా నాశ్రయ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాదయాత్రలో నారా లోకేష్‌కు వినతి పత్రం అందచేసారు. భూములిచ్చిన రైతులకు అమరావతిలో భూములు కేటాయిస్తామని ఇంతవరకు కేటాయించలేదని, సకాలంలో కౌలు చెల్లించటంలేదని తెలిపారు. విమానాశ్రయ నిర్వాసితుల కాలనీలో కనిస వసతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. వీరి సమస్యలపై సానుకూలంగా స్పందించిన లోకేష్ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**హెచ్‌సిఎల్ వద్ద సెల్ఫీ:** టిడిపి హయాంలో గన్నవరంలో ఏర్పాటయిన హెచ్‌సిఎల్ ఐటి కంపెనీ వద్ద నారా లోకేష్ సెల్ఫీ తీసుకున్నారు. తమ హయాంలో ఏర్పాటయిన సంస్థ ఇదని ఈనాలుగేళ్ళలో కొత్తగా ఒక్క సంస్థ అయినా ఏర్పాటు చేసారా అని సూటిగా ప్రశ్నించారు.

# ప్రజలకు సర్కార్‌పై తగ్గిన నమ్మకం

>>న్నారు. ఏపీలో హిందువులపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల్లో అడగడుగునా ఆందోళన సృష్టిస్తూ రాకుండా చేస్తున్నారన్నారు. భక్తులను కాపాడలేక కర్రలు ఇస్తారా?.వెంక టేశ్వరస్వామిని అవమానిస్తే పుట్టగతులుండవ న్నారు. కొత్తగా నియమితులైన టీటీడీ చైర్మన్ ఎవరండీ?, ఆయన బిడ్డ పెళ్లి క్రైస్తవ ఆచార పద్ధతిలో చేసిన మాట నిజం కాదా? అని,నేను నాస్తికుడనని ఆయన గతంలో చెప్పలేదా? అని ప్రశ్నించారు.ఆయన రాడికల్ కాదా? ఇంకా సిగ్గు లేకుండా తిరుమలలో అడవులున్న విషయం తెల్వదని టీటీడీ చైర్మన్ చెబుతున్నాడటా కదా!, ఆయనకు పుష్ప సినిమా చూపించాలా? అని ఎద్దేవా చేసారు.నరేంద్రమోడీ నాయకత్వంపై నమ్మకంతోనే పవన్ కల్యాణ్ ఎన్డీఏలో చేరారన్నారు.పవన్ కలా ్యణ్ ప్రజాభిమానం ఉన్న నేత అన్నారు.ప్రజా సమస్యలపై జనంలోకి వెళ్తుంటే ఆయనను అడ్డుకోవడం దారుణమన్నారు.రెండు రాష్ట్రాలు విడిపోయినా తెలంగాణా,ఏపీ ప్రజల మధ్య మనస్పర్ధలు లేవన్నారు. అధికారంలోకి రావడానికి మళ్లీ మనస్పర్ధలు రెచ్చగొట్టాలని,ఆ విధంగా ఓట్లు కొల్లగొట్టాలని కేసీఆర్,జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు.తాను ఏపీ అధికార పార్టీ కార్యకర్తలకు ఓ అప్పీల్ చేస్తున్నానన్నారు.రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు ,విగ్రహాల విధ్వంసం ఎంత వరకు సమంజసమన్నారు.ఒక మతానికి కొమ్ము కాస్తున్న శక్తులకు అజెండాలు,జెండాలు పక్కన పెట్టి సంతుష్టీకరణ జరగాలన్నారు.హిందు దేవాలయాలను కాపాడుకోవాలన్నారు. ఏపీలో నకిలీ ఓట్ల నమోదును అడ్డుకుంటామన్నారు.

# కృష్ణ నీరు సాగుకు వద్దు..తాగడానికే: కెఆర్ఎంబి

**హైదరాబాద్, ఆగస్టు 21ప్రభాతవార్త :** కృష్ణా నదిలో నీరు తక్కువగా ఉన్నందున సాగునీటి కోసం కాకుండా తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే వాడుకోవాలని కృష్ణా నది నిర్వహణ బోర్డు (కెఆర్ఎంబి) త్రిసభ్య కమిటీ సమావేశం పేర్కొంది. హైదరాబాద్‌లోని జలసౌధలో కెఆర్ఎంబి సమావేశం సోమవారం జరగింది. బోర్డు సభ్య కార్యదర్శి రాయిపురే, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఈ ఎన్సీ నారాయణరెడ్డి హాజరైనారు. తెలంగాణ ఈ ఎన్సీన మురళీధర్ సమావేశంకు హాజరు కాలేదు. త్రిసభ్య కమిటీ సమావేశం వాయిదా వేయాలని మురళీధర్ రెండు రోజుల క్రితం బోర్డుకు లేఖ రాసినారు. సమావేశంకు హాజరైన నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలు వివరించారు.

ఎపి అవసరాల కోసం హంద్రీ నీవా, పోతిరెడ్డిపాడు,నాగార్జున సాగర్ ఎడమ కాల్వాకు సంబందించి 30 టిఎంసిల నీరు అడిగారు. కెఆర్ఎంబి త్రిసభ్య సంఘం కార్యదర్శి రాయిపురే మాత్రం నీరు తక్కువ నదిలో అందుబాటులో ఉందని చైర్మన్ సంప్రదించి నీటి కేటాయింపులు చేపడుతామని తెలిపారు.

గత ఏడాది ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా నీటిని వాడుకొందని ఆ నీటిని జమచేయాలని వాటిని పరిగణలోకి తీసుకొని నీటి కేటాయింపులు జరుపాలనని కృష్ణా నది యాజమాన్యం బోర్డు చైర్మన్‌కు తెలంగాణ లేఖను రాసింది. ఆగస్టు 11న మురళీధర్ లేఖ రాస్తు 2022-23 సంవత్సరంలో 205 టిఎంసిలను 34: 66 నిష్పత్తిలో పంచుకోవాల్సి వుండగా 51 టిఎంసిలు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వాడుకొందని ఆయన వివరించారు. ఇక వచ్చేసంవత్సరం నుంచి 50:50శాతం నీటి కేటాయింపులు వుండాలని తెలంగాణ కోరుతున్నది. 66:34 నిష్పత్తిలో బచావత్‌ట్రిబ్యునల్ కేటాయించిన 811 టిఎంసిల నీటిని వాడుకోవడం సాధ్యం కాదని తెలంగాణ తెగేసి చెప్పింది. కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖకు లేఖలు రాస్తూ తెలంగాణ ఒత్తిడి పెంచుతున్నది.



ఢిల్లీలోని ఎయిమ్స్ 48వ స్నాతకోత్సవంలో మాజీ ఉద్యోగులకు జీవితసాఫల్య పురస్కారాలు అందజేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కావేరి వివాదంపై సుప్రీం ప్రత్యేక బెంచ్‌కు సీజె సమ్మతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** తమిళనాడు ప్రభుత్వం కావేరి రిజర్వాయర్లనుంచి 24వేల క్యూసెక్కుల జలాలను విడుదలచేసేవిధంగా కర్ణాటక ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ దాఖలయిన పిటిషన్‌పై ప్రత్యేకధర్మాసనం ఏర్పాటుకు సుప్రీం సీజె డివైచంద్రచూడ్ అంగీకరించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీరు అత్యవసరమని అందువల్ల 24 వేల క్యూసెక్కుల జలాలు విడుదలయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయాలనికోరారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ పిటిషన్‌ను విచారించారు. కావేరి జలాల వివాదంపై విచారణకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేయాలని, ప్రస్తుతం డెల్టా జిల్లాల్లో ఉన్న పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అత్యవసరమని అన్నారు. కౌన్సెల్ విజ్ఞప్తిమేరకు బెంచ్ మరొక ధర్మాసనం ఏర్పాటుకు అంగీకరించింది. కావేరి వాటర్‌మేనేజ్‌మెంట్ అథారిటీ ఈనెల 11వ తేదీ 15వేల క్యూసెక్కులనుంచి పదివేల క్యూసెక్కుల నీరు విడుదలచేయాలని ఆదేశించిందని, కెఆర్ఎస్, కబిని రిజర్వాయర్లనుంచి వచ్చే పక్షం రోజుల్లో ఈ నీటిని విడుదలచేయాలని కోరారు. అయితే కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికీ అమలుచేయలేదన్నారు. బిళ్లిగుండులు రిజర్వాయమరులో ఈనెల 11నుంచి 14వ తేదీవరకూ చూస్తే 6148, 4852, 4453, నాలుగువేల క్యూసెక్కుల నీటిమట్టం ఉందని అభ్యర్థనలో వివరించారు. కర్ణాటకనుంచి తమకు రావాల్సిన వాటా జలాలను నిక్కచ్చిగా పంపిస్తేనే సాగులో ఉన్న పంటలకు వీలవుతుందన్నారు. 14.913 లక్షల ఎకరాల సాగునీరు మెట్టూరు రిజర్వాయరుకింద సాగవుతోందని, బిళ్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే జలాలపైనే మెట్టూరు ఆయకట్టు ఆధారపడి ఉంటుందని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. కెఆర్ఎస్, కబిని రిజర్వాయర్లనుంచి విడుదలచేసే జలాల ఆధారంగానే తమిళనాడుకు జలాలు అందుతాయని, నైరుతి రుతుపవనాలకాలలో భారీ ఎత్తున నీరు సాగయి ఉందన్నారు. వర్షాకాలంలో కురువాయి, సాంబా పంటలు కావేరి డెల్టాలో సాగయ్యాయని, మెట్టూరు రిజర్వాయరుకు నైరుతి రుతుపవనాల కాలంలో కీలకంగా మారతాయని తెలిపారు. 40 లక్షలమంది రైతులు ఈఆయకట్టుపై ప్రత్యక్ష పరోక్షంగా ఆధారపడి ఉన్నట్లు తమిళనాడు తరపున ముకుల్ రోహత్గి వాదించారు.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యానే తమిళనాడుకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించిన విధంగా కర్ణాటక ప్రభుత్వం కావేరి జలాలను విడుదలచేయాలని, నెలవారీ షెడ్యూలు పూర్తిచేయాలనికోరారు. తమిళనాడు ఎంకె స్టాలిన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం సెప్టెంబరు నెలకు రావాల్సిన వాటాను కూడా విడుదలచేసేవిధంగా కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలనికోరారు. 28.849 టిఎంసిల నీరు రావాల్సి ఉందన్నారు. తమిళనాడుకు చట్టబద్ధంగా రావాల్సిన జలాలను విడుదలచేయాలని ఆదేశించాల్సిందిగా కోరారు.

# 45మంది ప్రముఖులకు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 21 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధరంగాల్లో విశేషమైన కృషిచేసిన ప్రముఖులను కీర్తి పురస్కారాలతో సత్కరిస్తూ వస్తోంది. దీనికి కొనసాగింపుగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 45మందిని కీర్తి పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. పురస్కారాలకు ఎంపికైన వారిలో : డా. చెన్నమనేని హన్మంతరావు ఆధ్యాత్మిక సాహిత్యం; డా. వెలుదండ వెంకటేశ్వరావు ప్రాచీన సాహిత్యం; సంగెనేని రవీంద్ర సృజనాత్మక సాహిత్యం; ఎన్.గోపాలకృష్ణ కాల్పనిక సాహిత్యం; చేవూరు సుబ్బారావు అనువాద సాహిత్యం; డా. రూప్‌కుమార్ దబ్బీకార్ అనువాదం; సంగనభట్ల చిన్నరామకిష్టయ్య బాలసాహిత్యం; రేగులపాటి విజయలక్ష్మి ఉత్తమరచయిత్రి; చలసాని వసుమతి ఉత్తమ రచయిత్రి; కె.ప్రభాకర్ వచన కవిత; చెఱుకు సత్యనారాయణరెడ్డి గేయకవిత; నందాపురం బిచ్చయ్య పద్యరచన; డా. శాస్త్రుల రఘుపతి పద్యరచన; కూర చిదంబరం కథ; చుండూరు సీత నవల; రామచల్ల ఉపేందర్ హాస్యరచన; ఎన్.ఆర్. పృథ్వి వివిధప్రక్రియలు; నాగబాల సురేష్‌కుమార్ ఉత్తమ నాటకరచయిత; దొంతి జంగయ్యగౌడ్ ఉత్తమనటుడు; బెంగుళూరు పద్మ ఉత్తమనటి; అభినయ శ్రీనివాస్ నాటకరంగంలో కృషి; వెంకు జనరంజన విజ్ఞానం; డా. గుంజి వెంకటరత్నం పరిశోధన; ప్రొఫెసర్ అమరేశం రాజేశ్వరశర్మ ఛందస్సు; ప్రొ. అన్నంరాజు సుబ్బారావు సాహిత్య విమర్శ; వల్లూరి రమేష్ అవధానం; డా. సాకేభారతి మహిళాభ్యుదయం; విన్నకోట మురళీకృష్ణ లలితసంగీతం; డా. చల్లా విజయలక్ష్మి శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు; తేలు విజయ జానపద గాయకులు; వై.గంగాధర్ జానపద కళలు; డా.షేక్‌హసీన జీవితచరిత్ర; పరాంకుశం వేణుగోపాలస్వామి పత్రికా రచన; పేరిణి శ్రీనివాస్ పేరిణి నృత్యం; డా. చింతా రవిబాలకృష్ణ కూచిపూడి నృత్యం; ధనంజయ లాడె సంఘసేవ; టి.రమేష్ హేతువాద ప్రచారంలో కృషి; ప్రొ. కందిమళ్ళ భారతి గ్రంథాలయ సమా చార విజ్ఞానం; వేముల శ్రీనివాసులు గ్రంథాల యకర్త-ముల్కనూరు; వేముల వెంకటేశ్వర్లు సాంస్కృతిక సంస్థ నిర్వహణ; అలీ ఇంద్రజాలం; శ్యాం మోహన్ కార్టూనిస్టు; డా. సంధ్యాలక్ష్మి జ్యోతిషం; మేకిరి దామోదర్ ఉత్తమ ఉపాధ్యాయుడు; భార్గవి చిత్రలేఖనం-మహిళ ఉన్నారు. త్వరలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఒక్కొక్కరికి కీర్తి పురస్కారంతోపాటు 5,116రూపాయల నగదుతో ఘనంగా సత్కరిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ఆచార్య భట్టురమేష్ తెలిపారు.

## వారం - వర్జ్యం

22-8-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
షష్ఠి రా.09-50; స్వాతి తె.04-21
వర్జ్యం ఉ.9-11 ల 10-51
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**వృషభం:** సామాన్య ధన లాభం. ఆచి తూచి వ్యవహరించడం శ్రేయస్కరం.

**మిథునం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. క్రయ-విక్రయాలు యథాతథం.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** మనస్పర్థలకు అవకాశం. ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** సంయమనం పాటించండి. భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మకరం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఖర్చులధికం. వ్యాపారులకు యథాతథం.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సన్నీ విల్లా వేలం నోటీసు వెనక్కి.. అనుమానం వ్యక్తం చేసిన కాంగ్రెస్

**ముంబై, ఆగస్టు 21:** బాలీవుడ్ నటుడు, బిజెపి ఎంపి సన్నీడియోల్ విల్లా వేలానికి ఇచ్చిన నోటీసును బ్యాంకు ఆఫ్ బరోడా ఉపసంహరించుకుంది. ఈ మేరకు సోమవారం ప్రకటన చేసింది. సాంకేతిక సమస్యలను కారణంగా చూపి, నోటీసును వెనక్కి తీసుకుంది. దీనిపై కాంగ్రెస్ అనుమానం వ్యక్తంచేస్తూ, విమర్శలు గుప్పించింది. లోన్ తిరిగి చెల్లించని కారణంగా సన్నీకి చెందిన ఓ విల్లాను వేలం వేయనున్నట్లు బ్యాంకు ఆఫ్ బరోడా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. తన తండ్రి ధర్మేంద్ర, సోదరుడు బాబీతోపాటు జుహూలో ఉన్న సన్నీ విల్లాను గ్యారంటీగా చూపించి ఆయన ఈ రుణాన్ని పొందారని, దాదాపు రూ.56 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే లోన్ రికవరీలో భాగంగా సన్నీ విల్లాను వేలం వేయనున్నట్లు మీడియాలో వెల్లడైంది. సెప్టెంబరు 25న ఈ వేలం జరగనుంది. ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇది బీటౌన్‌లో చర్చకు దారితీసింది. తాజాగా నోటీసును ఉపసంహరించుకున్నట్లు బ్యాంకు ప్రకటించింది. దీనిపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. బ్యాంకు ఆఫ్ బరోడాకు రూ.56 కోట్లు చెల్లించాల్సి ఉన్నందున సన్నీడియోల్‌కు చెందిన జుహూలో ఉన్న విల్లాను ఇ-వేలం వేయనున్నట్లు వచ్చిన వార్తలను అందరం చూశాం 24 గంటల్లోనే సాంకేతిక సమస్య కారణం చూపుతూ బ్యాంకు ఆ నోటీసును ఉపసంహరించుకుంది. ఈ సాంకేతిక కారణాల వెనక ఎవరున్నారనేది ఆశ్యర్యంగా ఉంది అని విమర్శించారు. ఇదిలా ఉండగా, సన్నీడియోల్ 'గదర్2' విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. 2001లో విడుదలైనే గదర్'కు సీక్వెల్‌గా గదర్ 2' రూపొందింది. ఇందులో సన్నీదేఓల్ తారాసింగ్ పాత్రలో నటించారు.

# ఇండియా డే పెరేడ్‌లో సందడి చేసిన సమంత

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** న్యూయార్క్‌లో జరిగిన ఇండియా డే పరేడ్‌లో సమంత పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి యేటా న్యూయార్క్‌లో నిర్వహించే ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. సమంతతోపాటు మరికొంతమంది నటీనటులు, ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఆధ్యాత్మిక గురువు శ్రీ రవిశంకర్, జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడారు. ఈ రోజు న్యూయార్క్‌లో ఉండడం చాలా గర్వంగా ఉంది. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ఎంతగొప్పవో, ఈ రోజు నేను చూసిన దృశ్యాలు మరోసారి అర్థమయ్యేలా చేశాయి. ఈ క్షణాలు నా మదిలో జీవితమంతా నిలిచి ఉంటాయి. ఈ అరుదైన గౌరవం నాకు దక్కేలా చేసిన అందరికీ ధన్యవాదాలు. అలాగే నా సినిమాలను ఆదరిస్తున్నందుకు అమెరికా ప్రజలకు కృతజ్ఞతలు అని చెప్పారు. అలాగే అక్కడి వాళ్లందరితో కలిసి సరదాగా గడిపారు. ఇక ఈ వేడుకల్లోగతంలో అల్లుఅర్జున్, అభిషేక్ బచ్చన్, రానా దగ్గుబాటి, రవీనాటాండన్, సన్నీడియోల్ పాల్గొన్న విషయం తెలిసిందే.

# ఎపి ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**



**విజయవాడ,ఆగస్టు21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ(బిజెపి) అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. సోమవారం బిజెపి విజయవాడలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహనపై రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో పురందేశ్వరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్యుల చేతిలో ఉన్న గొప్ప ఆయుధం ఓటు అన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు గతంలోను ఇప్పుడు జరుగుతున్నాయన్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్లను తొలగించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. వేల సంఖ్యలో ఓట్ల విషయంలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉరవకొండలో ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడిన ఇద్దరు ఉన్నతాధికారులు సస్పెండ్ అయ్యారన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇచ్చిన ఫిర్యాదుతో సస్పెన్షన్ చేసారని తెలిపారు. ఓటర్ల జాబితా పర్యవేక్షణ కోసం స్థానికంగా కమిటీలు వేయాలని డిమాండ్ చేసారు. వలంటీర్ల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ల జాబితాలో చేరికలు, తీసివేతలు జరుగుతున్నాయన్నారు. వలంటీర్లు పంపిన సమాచారాన్ని క్రోడీకరించి అవకతవకలు పాల్పడేందుకు హైదరాబాద్‌లో ఒక వ్యవస్థనే ఏర్పాటు చేసారని తెలిపారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమవుతుందన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ అక్రమ విధానాలను ప్రజల దృష్టికి తీసుకుని వెళ్తున్నామన్నారు. బిజెపి ఓటర్ల జాబితా రూపకల్పనలో అక్రమాలను అడ్డుకుంటుందన్నారు. ఈ విషయంలో తమ కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి వారిని జాగృతం చేస్తారన్నారు. ఓటర్ల జాబితాలను పరిశీలించి అక్రమ ఓటర్ల నమోదు జరిగి ఉంటే ఎన్నికల కమీషన దృష్టికి తీసుకుని వెళ్తారన్నారు.

# సిఆర్‌పిలను రెగ్యులరైజ్ చేయాలి

**తెలంగాణలో కోరుతున్న వైఎస్సార్సీ ఎంపి ఆర్.కృష్ణయ్య ఎపిలోని సిఆర్‌పిలపై ఎందుకు దృష్టిపెట్టరు?: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి**



**అమరావతి, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యాశాఖల్లో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్సు పర్సన్స్ (సిఆర్‌పి)లను రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామంటున్న ప్రభుత్వం 12 ఏళ్ల విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న సిఆర్‌పిలను ఎందుకు రెగ్యులరైజ్ చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వశిక్షా అభియాన్‌లో 3,500మంది క్లస్టర్ రిసోర్సు పర్సన్స్ (సిఆర్‌పి)లు పనిచేస్తున్నా రని, 2011 నుంచి వీరు విద్యాశాఖలో పనిచేస్తున్నారని, వీరందూ బిఎడ్ పూర్తి చేసి టెట్‌లో సైతం క్వాలిఫై అయిన అభ్యర్థులే అని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామంటున్న ప్రభు త్వం వీరిని ఎందుకు రెగ్యులరైజ్ చేయలేదని ప్రశ్నించారు. వైకాపా ఎంపి, రాజ్యసభ సభ్యుడు, బిసి నేత ఆర్‌కృష్ణయ్య తెలంగాణలో సిఆర్‌పిలను పర్మినెంట్ చేయాలని ఉద్యమం చేస్తున్నారని, తెలం గాణ సిఆర్‌పిలకు న్యాయం చేయాలని కోరుతున్న వైకాపా నాయకులు ఎపిలో ఉన్న సిఆర్‌పిల సమస్యలై ఎందకు దృష్టిపెట్టరు? అని ప్రశ్నిం చారు. కృష్ణయ్యకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎపిలో సైతం వైకాపా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఇక్కడి సిఆర్‌పిలకు న్యాయం చేయా లన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో పెంచిన రూ.23,500 జీతంతోనే నేటికీ పనిచేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక వీరికి రూపాయి జీతం కూడ పెంచలేదన్నారు. ప్రస్తుతం వీరితో వారి విధులకు అదనంగా విద్యాబోధన కూడ చేయిస్తున్నారని అన్నారు. విద్యాశాఖలో ఎంతో బాధ్యతగా, కీలకంగా పనిచేస్తున్న వీరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

# కళకళలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపునిత్యకళ్యాణం, మరో వైపు మృత్యుంజయ అభిషేకాలతో కళ కళ లాడింది. సోమవారం పలువురు విఐపిలు రావటంతో పాలకులు బిజీగా కనబడ్డారు.

**ఎనలేని అనుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడస్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయంలో పూజలు: అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు, అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ సాగర్‌బాబు, పర్యవేక్షించారు. ఆలయంలో రికార్డు స్థాయంలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 179 మందిని అనుమతించారు. దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనంచేసుకున్నారు. మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 67 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 2 జరిగినట్లు తెలిపారు. అర్చనలు 117, గోపూజలు 45కాగా రాహుకేతుదోష నివారణ పూజ లు 4029 జరిగినట్లు తెలిపారు. కాగా కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు 1717 మంది కొనుగోలు చేసి దర్శించుకున్నారు.



# నన్ను లొంగదీసుకోవడం సాధ్యం కాదు

**మైలవరం నియోజకవర్గం వైఎస్సార్సీ ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్**

**విజయవాడ,ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** బెదిరించో, మరో రకంగానో తనను లొంగదీసుకోవడం సాధ్యం కాదని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేసారు. తమ నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్ణయాలు తనకు శిరోధార్యమని ఆయన స్పష్టం చేసారు. నియోజకవర్గంలో తానందరితో సన్నిహితంగా ఉంటానన్న విషయం అందరికి తెలుసునన్నారు. కొందరు కావాలని తాను ఒక సామాజికవర్గంతోనే ఉంటాననే విమర్శలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తాను గతంలో నియోజకవర్గంలో పట్టు కోసం కొందరు చేస్తున్న విష ప్రచారాన్ని చేస్తున్నారని తెలిపానన్నారు. వారు ఏదో ఆశించి తనను ఇబ్బంది పెట్టాలనుకోవడం సాధ్యం కాదన్నారు. తమ నేత సీఎం జగన్‌కు, గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు మాత్రమే తాను జవాబుదారీనన్నారు. సోమవారం మార్కెటింగ్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆయనకు అంతర్గతంగా ఇబ్బంది కలిగిస్తున్న పార్టీలోని మంత్రి జోగిరమేష్ వర్గీయులపై పరోక్ష విమర్శలు చేసారు. తానేంటో అధిష్టానానికి తెలుసునన్నారుతానేంటో కుతంత్రాలు చేసే వాళ్ళకి కుడా తెలుసున్నారు. తాను అధిష్టానం అవకాశం ఇస్తే రాజకీయాల్లో ప్రజలకు సేవ చేస్తా లేకపోతే వ్యాపారాలు చేసుకుంటానన్నారు. అదిష్టానం తనను నిజాయితీగా ఉండే ఎమ్మెల్యేల్లో ఒకరిగా గుర్తిం చిందన్నారు. తాను సౌమ్యంగా ఉండటం ఒక వైపు అన్నారు. రాజీపడక పోవడం మరో వైపు అన్నారు. తమ నేతకు అన్ని తెలుసునన్నారు. పదవులు వచ్చే వరకు నక్క వినయాలు చూపించి ఇప్పుడు కుటిల రాజకీయం చేయాలనుకుంటున్నా రన్నారు. సీఎం జగన్‌కు అన్ని విషయాలు తాను గతంలో చెప్పాననన్నారు. మైలవరం నియోజకవర్గంలో గతంలో ఏమీ జరిగిందో, ఇప్పుడేమీ జరుగుతుందో ఆయనకు తెలుసునన్నారు. అదిష్టానానికి తనపై నమ్మకం ఉన్నందున ఇకపై ఇక్కడ జరిగే ఏ విషయాలు అక్కడ ప్రస్తావించనన్నారు. జైలర్ సినిమాలో రజనీకాంత్ అన్నట్లు "ం మొరగని కుక్క. విమర్శించని నోళ్ళు ఉండని ఊళ్ళూ" ఉండవన్నారు. మైలవరంలో మంత్రి జోగిరమేష్ వర్గం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ వర్గీయుల నడుమ కొంత కాలం నుంచి తీవ్ర వివాదాలు జరుగుతున్నాయి. దీంతో వసంత కృష్ణ ప్రసాద్ నియో జకవర్గంలో కార్యకలాపాలకు దూరంగా కొంత కాలం ఉన్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ ఆయనకు స్వయంగా క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆదేశించడంతో తిరిగి యాక్టివ్ అయ్యారు. ఆయనకు సీఎం జగన్‌కు వ్యక్తిగత, రాజకీయ సంబంధాలు బలీయంగానే ఉన్నాయి.



# దొంగ ఓట్లతో గెలవాలని వైఎస్సార్సీ కుట్ర

**వలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారంతో నకిలీ ఓటర్ల సృష్టి**

**టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించడానికి ప్రత్యేక వ్యవస్థ**

**తప్పుచేసే అధికారులు శిక్షార్హులే: టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా**

**అమరావతి, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలన్న కుట్రతో వైకాపా ప్రభుత్వం, జగన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. గతంలో తిరుపతి ఉపఎన్నికల్లో అధికార పార్టీ దొంగ ఓటర్లనే నమ్ముకుందని, అదే పంథాలో ఇపుడు వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారంతో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టిస్తోందని అన్నారు.. మరోపక్క తెదేపా సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తోందని అన్నారు. తెదేపా బలంగా ఉన్న నియోజకవర్గాలతోపాటు మొత్తం అన్ని నియోజకవర్గాల్లో అధికారపార్టీ దొంగ ఓట్ల సృష్టిపై దృష్టిపెట్టిందన్నారు.. ఉరవకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ అండతో అధికారులు 6వేల ఓట్లను తొలగించారని, స్థానిక తెదేపా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారన్నారు.. ఆయన ఫిర్యాదుపై స్పందించి, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులు నివ్వెరపోయారన్నారు.. ఏ రాష్ట్రంలో లేని విధంగా వాలంటీర్ల సాయంతో తెదేపా, ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని వారు కనుగొన్నారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో జరిగిన తప్పిదాలకు బాధ్యుల్ని చేస్తూ ఒక తహాశీల్దార్, అయిదుగురు బిఎల్వోలను సస్పెండ్ చేశారన్నారు. అనంతపురం జడ్పీ సిఇఒగా ఉన్న భాస్కర్‌రెడ్డిని నిన్న సస్పెండ్ చేశారన్నారు.. నేడు శోభాస్వరూప అనే అధికారిణిని సస్పెండ్ చేశారన్నారు. బంగారుపాళ్యంలో ఒక తహాశీల్దార్, వీఆర్వోను సస్పెండ్ చేశారన్నారు. అనేకచోట్ల తప్పుచేసిన బిఎల్వోలపై చర్యలక కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైందన్నారు.



**టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించడానికి ప్రత్యేక వ్యవస్థ:** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించటానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటుచేసి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించిందన్నారు. సజ్జల నేతృత్వంలో ప్రభుత్వ అండదండలతో 400 మంది సిబ్బందితో పనిచేస్తున్న సదరు వ్యవస్థ, క్షేత్ర స్థాయిలో పనిచేసే కొందరు ప్రభుత్వాధికారులు బరితెగించి పనిచేస్తున్నారని దుయ్య బట్టారు. ఇప్పటికే విశాఖ తూర్పు నియోజకవర్గంలో 40వేల ఓట్లను తొలగించారని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఇష్టానుసారంగా ఒకే డోర్‌నెంబర్ పేరుతో 400, 500 దొంగ ఓట్లు చేర్పించారన్నారు. ఆ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల కమిష నర్‌కు ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు లేవన్నారు. గుంటూరు పశ్చిమంలో ఒకే డోర్ నెంబర్‌తో 800 ఓట్లు ఉన్నాయని పత్రికల్లో వచ్చినా ఎపి ఎన్నికల సంఘం స్పం దించలేదన్నారు. బిఎల్వోలు, రాజకీయపార్టీల పర్యవేక్షణలో జరగాల్సి న పనుల్ని వాలంటీర్లు, అధికారపార్టీ నేతలే చేసేస్తున్నారని అన్నారు.

**తప్పుచేసే అధికారులు శిక్షార్హులే:** అడ్డగోలుగా వ్యవహరించిన భాస్కర్‌రెడ్డి, శోభాస్వరూప్ ఏమయ్యారో అధికారులు తెలుసుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం, ఫామ్6, ఫామ్7లో అవకతవకలకు పాల్పడటం, ఫామ్8లో ఇష్టానుసారం మార్పులు చేయటంచేస్తే ఎవరైనా సరే శిక్షార్హులే అవుతారన్నారు.

# ఆర్యవైశ్యుల కష్టాలు, బాధలు వెల్లంపల్లికి ఏం తెలుసు?

**లోకేష్‌ను విమర్శించేస్థాయి ఆయనకు లేదు**

**టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్**



**అమరావతి, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో యువగళం పాదయాత్ర సృష్టించిన ప్రభంజనంతో నగర ప్రజలపాలిట శాపంగా మారిన మూడు కోతులు మీడియా ముందుకొచ్చి పిచ్చిపిచ్చిగా ప్రవర్తించాయని, వెల్లంపల్లి, దేవినేని అవినాష్, మల్లాది విష్ణులు చెడుని ప్రచారం చేస్తున్నారని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్ అన్నారు. సోమవారం పార్టీ జాతీయ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విజయవాడ వన్‌టౌన్ పల్లి, వెల్లంపల్లి పెద్ద పప్పెట్ అన్నారు. వైకాపా ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిందని ప్రగల్బాలు పలికారని, ఆ పప్పెట్‌కు పవర్ లేదని, అది కేవలం తాడేపల్లి స్క్రిప్ట్ మాత్రమే వల్లెవేస్తుందన్నారు. ఆర్యవైశ్యులను వైకాపా ప్రభుత్వం నిట్టనిలువునా ముంచేసిన విషయం విషయం తెలియకపోవటం సిగ్గుచేటన్నారు. ఆర్యవైశ్యులకు తెదేపా ఇచ్చిన గౌరవం మరేపార్టీ ఇవ్వలేదన్నారు. నవంబర్ 1న ఎపుడో ఏదో చిన్నపొరపాటు జరిగితే దాన్ని సరిచేస్తామని తెదేపా అధినాయకత్వం ఇప్పటికే ప్రకటించిందన్నారు. కానీ నవంబర్ 1న జగన్‌రెడ్డి వైఎస్సార్ పేరుతో అవార్డులు ఇస్తున్నారని, నవంబర్1కి, వైఎస్సార్‌కి ఏం సంబంధమో పల్లీ సమాధానం చెప్పాలన్నారు. నవంబర్ 1న పొట్టిశ్రీరాములును గుర్తుచేసుకుని ఆయన పేరుతో కార్యక్రమాలు చేయాల్సి ఉంటే జగన్‌రెడ్డి తన తండ్రి భజనచేశారన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంగలిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్యను అవమానించి, జగన్‌రెడ్డి తన రాజకీయ భవిష్యత్ నిర్మించుకున్నారన్నారు. ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ, పెద్దాయన అయిన వ్యక్తి విగ్రహానికి , చిత్రపటానికి కనీసం దండకూడ వేయని కుసంస్కారి జగన్‌రెడ్డి అధికారికంగా నిర్వహించాల్సిన రోశయ్య సంతాప సభను గానీ, ఇతర కార్యక్రమాలనుగానీ జగన్ ఎందుకు నిర్వహించలేదో పల్లీ సమాధానం చెప్పాలని అన్నారు. పదవి, పవర్‌లేని పప్పెట్ సిగ్గులేకుండా జగన్‌రెడ్డి భజన చేస్తున్నారని అన్నారు. 2014-19 మధ్యలో తెదేపా ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఉన్నతస్థానాలు మొదలు క్రిందిస్థాయి పదవుల వరకు 6,276 పదవులు కట్టబెట్టిందన్నారు. ఎవరెవరికి ఎలాంటి పదవులు ఇచ్చి, ఆర్యవైశ్యుల్ని ఎంతగా గౌరవించి, అభిమానించిందో వైకాపా అజ్ఞానులకు వివరిస్తామన్నారు. ఆకివీడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ఆడబిడ్డకు జరిగిన అన్యాయంపై ఏంసమాధానం చెబుతారన్నారు. నిందితుడని ప్రభుత్వం ఎందుకు శిక్షిం చలేదన్నారు. నంద్యాలలో మండీ అసోసియేషన్ అధ్యక్షుడిని దారుణంగా నడిరోడ్డుపై చంపేశారని, ఒంగోలులో ఓవైకాపా నేత సుబ్బారావు గుప్తాని రోడ్డుమీద, హోటల్లో చితకబాది వీడియోలు తీసి ఆనందించారని, యర్రగొండపాలెంలో మంత్రి కార్యాలయం వెనుక వైకాపా యువకుడిని కత్తితో పొడిచి చంపారని, తన భర్తను చంపినవాళ్లను శిక్షించాలని ఆ ఆడబిడ్డ నేటికీ కలెక్టర్ల కార్యాలయాల చుట్టూ తిరుగుతోందన్నారు. వెల్లంపల్లికి లోకేష్‌ను విమర్శించేస్థాయి లేదన్నారు.

# పంచాయతీరాజ్ సంస్థల పటిష్టతకు రాజీవ్‌గాంధీ సంస్కరణలు దిక్సూచి

**కర్ణాటక న్యాయశాఖమంత్రి పాటిల్**



**తిరుపతి,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పంచాయతిరాజ్ సంస్థల పటిష్టతకు మాజీప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలు గ్రామీణ భారతావనికి దిక్సూచిలాంటిదని కర్నాటకరాష్ట్ర న్యాయశాఖామంత్రి హెచ్‌కె పాటిల్ పేర్కొన్నారు. భారత గ్రామీణ అధ్యయనం పరిశోధన అకాడమీ(అగ్రశ్రీ)ఆధ్వర్యంలో బెంగుళూరులోని గాంధీభవనం ఆడిటోరియంలో ఇటీవల రాజీవ్‌గాంధీ జాతీయ పురస్కారాల ప్రధాన కార్యక్రమం జరిగింది. సదస్సు అంశాలపై అగ్రశ్రీ సంచాలకుడు డాక్టర్ సుందర్‌రామ్ తిరుపతిలో మీడియాప్రతినిధులతో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంస్థల బలోపేతానికి చేపట్టిన సంస్కరణలు, గ్రామీణ భారతదేశానికి దిక్సూచి అని హెచ్‌కె పాటిల్ అభిప్రాయపడ్డారన్నారు. అగ్రశ్రీ సంస్థ నెలకొల్పిన రాజీవ్‌గాంధీ జాతీయపురస్కారాలను ఆరురంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు మెమొంటోలు, అనులేఖనాలతో ప్రదానం చేసినట్లు డాక్టర్ సుందర్‌రామ్ తెలిపారు. రాజీవ్‌గాంధీ జాతీయ పురస్కార గ్రహీతలు కర్నాటక శాసనమండలి మాజీ ఛైర్మన్ ఆచార్య బికె చంద్రశేఖర్, ఐటిఎంఆర్ మాజీ డైరెక్టర్ ఆచార్య ప్రియఅబ్రహం, సెంటర్ ఫర్ ఎకనామిక్ సోషల్‌స్టడీస్ హైదరాబాద్ సీనియర్ రీసెర్చి కన్సల్టెంట్ ఆచార్య ఎం.గోపీనాధరెడ్డి, ఎర్నాకుళం జిల్లా పంచాయతీ కేరళ అధ్యక్షుడు ఉల్లాస్ థామస్, మన్నచనల్లూర్ పంచాయతీ యూనియన్ కౌన్సిల్ తిరుచిరాపల్లి ఛైర్మన్ ఆర్.శ్రీధర్, పశ్చిమగోదావరిజిల్లా విస్సాకోడేరు సర్పంచ్ బి.శ్రీనివాస్ రాజీవ్‌గాంధీ జాతీ య పురస్కారాలు అందుకున్నారని డాక్టర్ సుందర్‌రామ్ తెలిపారు.

# చాంద్రమానం ప్రకారం ఏడుకొండలదేవుడికి రెండు బ్రహ్మోత్సవాలు

**సెప్టెంబర్ 18నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు**

**అక్టోబర్ 15నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** చాంద్రమానం ప్రకారం ఏడుకొండల వేంకటేశ్వరునికి ప్రతి మూడేళ్ళకోసారి అధికమాసం వస్తుండటంతో కన్యామాసంలో (భాద్రపదం)లో వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో(ఆశ్వయుజం)నవరాత్రి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తుంది. పురాణాల ప్రకారం సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా కలియుగవైకుంఠం వేంకటాద్రిపై వెలిసిన తొలినాళ్ళలోనే బ్రహ్మదేవుని పిలిచి లోకకల్యాణం కోసం తనకు ఉత్సవాలు నిర్వహించాలని ఆజ్ఞాపించారట. స్వామివారి ఆజ్ఞప్రకారమే శ్రీవేంకటేశ్వరుడు ఆనందనిలయం మధ్యలో ఆవిర్భవించిన కన్యామాసంలోని శ్రవణానక్షత్రం రోజుకు మొదలయ్యేలా బ్రహ్మదేవుడు తొమ్మిదిరోజులు ఉత్సవాలు నిర్వహించారు. అప్పటి నుంచి నేటికీ నిరాటంకంగా స్వామివారికి ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.

ఈ ఏడాది అధికమాసం రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు 23వతేదీతో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా ధ్వజారోహణం జరిగే సెప్టెంబర్ 18వతేదీనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ తొమ్మిదిరోజుల ఉత్సవాల్లో 22వతేదీ గరుడసేవ, 23న బంగారురథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానమహోత్సవం, ధ్వజావరోహణం ప్రధాన ఘట్టాలు. కాగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15వతేదీ నుండి మొదలుకానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 19వతేదీ గరుడవాహనం, 20న పుష్పపల్లకి, 22న స్వర్ణరథోత్సవం, 23న చక్రస్నానమహోత్సవంతో ముగియనున్నాయి. రెండు బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, ఆలయ అధికారులతో కలిసి సమీక్షించారు.



**సెప్టెంబర్ 18నుండి పెరటాసి శనివారాలు:** ఏడుకొండలవాడికి అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా సాలకట్లబ్రహ్మోత్స వాలు జరిగే సెప్టెంబర్‌నెలలోనే రావడంతో తమిళభక్తులతోబాటు తెలుగు రాష్ట్రాలు, కర్నాటక, ఉత్తరభారతదేశం నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 18వ తేదీ పెరటాసి మాసం ఆరంభమైతే 23వతేదీ తొలి శనివారం, 30వతేదీ రెండవ శనివారం, అక్టోబర్ 7వతేదీ మూడవవారం, 14వతేదీ నాల్గవవారంతో ముగుస్తుంది. శ్రీవేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో యధావిధిగా ఉదయం, రాత్రి వాహనసేవలు నిర్ణీత సమయంలోనే జరుగుతాయి. ఉదయం వాహనసేవలు 8గంటలకు, రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి బ్రహ్మోత్సవాల కారణంగా సెప్టెంబర్ 18నుండి 26వతేదీ వరకు, అక్టోబర్ 15నుండి 23వరకు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలం కార సేవలను టిటిడి రద్దుచేసింది. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులను నిర్దేశిత వాహనసేవకు మాత్రమే అనుమతినిస్తారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిదే ఘనవిజయం

**వైఎస్సార్సీ కార్యాలయాలకు టులెట్ బోర్డులు పెట్టుకోవటం ఖాయం: యనమల రామకృష్ణుడు**



**అమరావతి, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** 2024 ఎన్నికల ముందే వైఎస్సార్సీని రాష్ట్రం నుంచి గెంటేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న సంకేతం పంచాయతీలకు జరిగిన ఉప ఎన్నిక ద్వారా బట్టబయలైందని శాసన మండలి ప్రతిపక్ష నేత, టిడిపి సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. గెలుపు కోసం దిగజారి రాజకీయాలు చేసిన చరిత్ర వైఎస్సార్సీదే అన్నారు. ప్రజలు టిడిపి పక్షాన నిలబడటాన్ని వైఎస్సార్సీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వైఎస్సార్సీ అభ్యర్థులకు ఒక్క ఓటు కూడా రాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక మంత్రులు నోరు పారేసుకుంటున్నారన్నారు. ట్రిబ్యునల్‌లో 1,526 ఓట్ల మెజార్టీతో టిడిపి అభ్యర్థి గెలవటమే ప్రజల్లో మార్పునకు నిదర్శనం అన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్సార్సీ దుకాణం బంద్ అవటంఖాయం అన్నారు. భవిష్యత్తులో వైఎస్సార్సీ గెలుపు అనే మాటే వినే పరిస్థితి ఉండదని మంత్రులు గుర్తుంచుకోవాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి క్లీన్‌స్వీప్ చేయటం, వైఎస్సార్సీ కార్యాలయాలకు టులెట్ బోర్డు పెట్టుకోవటం ఖాయం అన్నారు.

# దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరణ జగన్‌పాలనకు నిలువెత్తు నిదర్శనం

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**



**అమరావతి, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా పుత్తూరు మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రోలక్షమ్మ దేవాలయంలోకి దళితులను ప్రవేశించకుండా అడు కున్న సంఘటనను టిడిపి తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ పొలిట్ బ్యూరోసభ్యుడు వర్లరామయ్య పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా, తిరుపతి జిల్లా పుత్తూరు మండలంలో కులవివక్ష పడగవిప్పటం అత్యంత బాధాకరమని అన్నారు. దళితులకు ఆలయ ప్రవేశంలేదని నిరాకరించటం ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రచరిత్రలో ఇదొక చీకటి దినంగా తెలుగుదేశం పార్టీ భావిస్తోందని అన్నారు. ప్రపంచ దేశాల్లోనే అత్యున్నత ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఖ్యాతిగడించిందని, మన రాజ్యాంగం భారత పౌరులందరికీ సమాన హక్కును రాజ్యాంగం ప్రసాదించిందన్నారు. కానీ తిరుపతి జిల్లా గొల్లపల్లి గ్రామ దళితులకు రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు వర్తించకపోవటం దుర్మార్గం అన్నారు. గ్రామ దళితుల పట్ల కులవివక్ష చూపి ఆలయ ముఖద్వారానికి తాళాలు వేసుకని పూజారులు వెళ్లిపోవటం అత్యంత ఘోరమైన చర్యగా తెదేపా భావిస్తోందని అన్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం కులవివక్షను ప్రోత్సహించటమే అన్నారు. జిల్లా మేజిస్ట్రేట్ వృత్తికి కళంకం తెచ్చేలా వ్యవహరించిన కలెక్టర్ తీరు అన్యాయం అని పేర్కొన్నారు. ఈ ఘటనకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఎం సమీక్ష చేపట్టి వారి సమస్య లను పరిష్కరించాలన్నారు. దళితులు స్వేచ్ఛగా తమకు నచ్చిన మతాన్ని అనుస రించటానికి అవసరమైన చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెదేపా డిమాండ్ చేస్తోందన్నారు. ఈ ఘటనతో ముడిపడి ఉన్న సంబంధిత వ్యక్తులు, వీరి వెనుక ఉన్న వైకాపా శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితలందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

# బాపట్ల జిల్లాలో ఘోరం

**పడవ బోల్తా : తల్లి, ఇద్దరు చిన్నారులు గల్లంతు**

**అమరావతి, ఆగస్టు 20, ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల జిల్లాలో ఆదివారం ఘోం ప్రమాదం చోటుచేసుకుంది.. నిజాంపట్నం హార్బర్ ముఖద్వారం వద్ద పడవ బోల్తా పడిన దుర్ఘటనలో తల్లితో సహా ఇద్దరు చిన్నారులు గల్లంతయ్యారు. సేకరించిన వివరాల ప్రకారం నాగాయలంక మండలం ఈలచెట్ల దిబ్బ నుంచి ముత్తాయపాలెం వెళ్తుండగా అలల ఉధృతికి పడవ బోల్తాకొట్టింది. ఈ దుర్ఘటనలో సాయివర్షిక(25), ఇద్దరు చిన్నారులు తనీష్ (7), తరుణేశ్వర్ (1) గల్లంతయ్యారు గల్లంతైనవారి కోసం అధికారయంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టింది.

# రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్దీ నిరీక్షణ

**దళారులను కట్టడి చేసిన అధికారులు**

**శ్రీకాళహస్తి,ఆగస్టు 21 ప్రభాతవార్త:** సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం ఇసుకేస్తే రాలనంత రద్దీచోటు చేసుకుంది. శివయ్యకుప్రీతి పాత్రమైన సోమవారం ఉదయం నిర్వహించే రుద్రాభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఈ నేపధ్యంలోఅధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం రాత్రి నుంచే శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయంఆలయం వద్ద జాతర వాతావరణం చోటు చేసుకుంది. దాంతో ఇఓ కెవి సాగర్‌బాబు స్పందించారు. ఆయన సహచర ఉద్యోగులు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడులు పట్టుదలగా పని చేసారు. దళారులను కట్టడి చేయటంలో కొరడా ఝుళిపించారు. దళారుల కట్టడికి కంచుగడప ఎదురుగా ఉన్న వినాయకుని ఆలయం వద్ద ఉన్న గేటుకు తాళాలు బిగించారు.

**తగ్గని భక్తుల రద్దీ:** మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఇఓ కెవి సాగర్‌బాబు భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడింది. ఈ నేపధ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు వందలాది మంది హాజర



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న భక్తులు

యారు. సాధారణంగా ఇక్కడ ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఇఓ కెవవి సాగర్‌బాబు గత కొంత కాలంగా వస్తున్న విమర్శలకు చెక్ పెట్టడానికి ప్రయత్నించారు. తన సిబ్బందితో సమీక్షించుకున్నారు. విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పొద్దుపొడవక ముందే ఆయన క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చోనే దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.

వార్త


లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం.

- మాథ్యూ గ్రీన్

# విషమిస్తున్న విషసంస్కృతి

ఆటపాటల్లో విద్య,వైద్య సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్ట లు సంపాదించి భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతున్నది. దేశవ్యాప్తంగా ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, వ్యభిచార రాకెట్లు, పెరుగుతున్న నేరాలతో దేశ ప్రతిష్ట మంటగలుస్తున్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. అందులోనూ ఇటీవల భారీస్థాయిలో పట్టుబడుతున్న మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థులు, మరి కొందరు ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈ వ్యాపారంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడినప్పుడు పోలీసులకు ఎందరో ప్రముఖుల పాత్ర గురించి సమాచారం అందుతూనే ఉంది. అయినా సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించలేకపోయినట్లు చెబుతున్నారు. మాదకద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకిందనీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లోనే భారీగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్ తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో గంజాయి సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, చరీస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపులేకుండా పెరుగుతుంది. గతంలో ఎక్కడో ఏమూలనో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవితకాలం జైలులోనే ముగిసిపోతుందన్నట్లుగా భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలోని లొసుగులతో తప్పించుకోవడం సులభం అనే భావన పెరిగిపోతుండడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. ఈ వ్యాపారం బాగా లాభసాటిగా మారిపోతుండడంతో ప్రధానంగా యువత ఇందులోకి ప్రవేశిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. అందులోనూ మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని నిరోధించడంలో పాలకులు విఫలమవుతున్నారు. కొన్ని క్లబ్బుల యాజమాన్యాలు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువగా కిక్ ఇచ్చేందుకు సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల్లో రష్యా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల నుంచి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్థనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువతీయువకులు వారుఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. అత్యాచార సంఘటనలకు అంతేలేకుండాపోతున్నది. కొందరు మధ్య తరగతికి చెందిన యువతీ యువకులు ఈపబ్‌లకు, మత్తుకు అలవాటుపడి డబ్బులు లేక, దొంగతనాలవైపు మొగ్గు చూపుతున్నారు. ఇంజినీ రింగ్, మెడిసిన్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదువు తున్న కొందరు విద్యార్థులు కూడా ఈ వ్యాపారం, వినియోగం, రవాణాలో పాలుపంచుకోవడం అత్యంత దురదృష్టకరం. పబ్‌లకు వెళ్లడం, నక్షత్రాల హోటళ్లల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండుగలకు, పబ్బాలకు ప్రత్యేక కార్యక్రమాల పేరుతో క్లబ్బుల్లోనూ, పబ్బుల్లోనూ కొన్ని యాజమాన్యాలు నృత్యాల పేరుతో చేయిస్తున్న వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఈ ఆనందకేళిలో విహరిస్తూ వాహనాలు నడుపుతూ పాదచారుల ప్రాణాలు తీసిన సంఘటనలు కోకొల్లలు. కొన్ని సందర్భాల్లో తమ ప్రాణాలను కూడా పోగొట్టుకుంటున్నారు. నగరాల్లోనే కాదు, పట్టణాలు దాటి క్రమేపీ మండలాలు, చివరకు పెద్ద పెద్ద గ్రామాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం పాకింది. గ్రామీణ జన జీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ పాశ్చాత్యనాగరికత విలువల్లో కొట్టుకుపోతున్నాయి. ఒకనాడు మనం చేసుకునే ప్రతి పండుగలోనూ అడుగులోనూ మన సంస్కృతి,నాగరికత, విశిష్ట పరిణామాలు గుబాళిస్తుండేవి. మన ప్రతి కదలికల్లోనూ, మాటల్లోనూ సభ్యతా సంస్కారం, వినయం, గౌరవభావాలు తొణికిసలాడుతుండేవి. వాటిస్థానంలో 'హలో' 'హాయి' 'బై' లాంటి మాటలు డిస్కో క్యాబిరే,క్లబ్ డాన్సులు ప్రత్యక్షమయ్యాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకోవడంతో యువత బలైపోతున్నది. పెరుగుతున్న ఈ పాశ్చాత్య సంస్కృతిలో బలైపోతున్న యువత గురించి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చర్చకు వచ్చింది. న్యాయస్థానాలు కూడా ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలను మందలించాయి. అయినా ఇది పెరిగిపోతూనే ఉన్నది. సమాజంపై విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.



కార్లైల్

శాస్త్ర పండితుడైనప్పటికీ, లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### పెత్తందార్ల ఆగడాలకు అంతం లేదా?

అణగారిన వర్గాలపై కొంతమంది ఉన్నత వర్గాలవారు చేస్తున్న దౌర్జన్యపూరిత ఆగడాలకు అంతం ఎప్పుడు? గత అనేక సంవత్సరాలుగా అణగారిన వర్గాలపై, నిరుపేదలపై కొంత మంది ఉన్నత వర్గాల వారి పెత్తనమే రాజ్యం ఏలుతున్నది. వారు చెప్పేదే వేదం, చేసేదే న్యాయం, మరొక ప్రశ్నకు తావులేదు. చట్టం, న్యాయం అంటే వారికి లెక్కలేదు. ఎందుకంటే వారు ఎరవేసేకరెన్సీ నోట్లకు కొంతమంది పోలీసువారుగాని, న్యాయ వ్యవస్థకు సంబంధించిన వారు కాని లొంగిపోవాల్సిందే. ఇక పేదవారికి, అణగారిన వర్గాలకు న్యాయం ఎలా లభిస్తుంది. వారికిన్యాయం అనేదిఎప్పటికి అందని ద్రాక్షయేనా? ఈ మధ్య కాలంలో మనం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఇప్పటికీ అనేక గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అంటే ఇంకా పెత్తందారీ, జమిందారీ పోకడలు, ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తుండటమే. అంటే లేనివారు ఇంకా బీదవారిగా మారిపోతున్నారు. ఉన్నవారు తమకున్న వనరులతో రాజకీయంగా అత్యున్నత పదువులు పొందుతూ, ఆస్తిపాస్తులను పెంచుకోవడమే పనిగాపెట్టుకున్నారు.

-బుగ్గన మధుసూదన్ రెడ్డి, నంద్యాలజిల్లా

### పాత పెన్షన్ విధానమే మేలు!

రెండువేల నాలుగు సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తర్వాతపెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈవిధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించే అంశం. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కు కాదు. ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి.

-వై. చంద్రకాంత్, సిద్ధిపేట

### ప్రజలే అవన్నీ చేస్తారు

తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ పార్టీల్లో హడావిడి మొదలైంది. ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవటం ఖాయమనే అభిప్రాయంతో అన్ని పార్టీల వారు ఉత్సాహంగా ముందుకు వెళుతున్నారు. అయితే అధికారం అందుకోవటంతోనే అంతా అయిపోదు. ప్రజలకుమంచిపాలనను అందించాలి.లేకుంటే తిరగబడతారు.

-దివ్యశ్రీ, హైదరాబాద్

### గ్రామాలలో కోతుల బెడద తగ్గేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని గ్రామాలలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చుతుంది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోతుల బాధ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు ఉన్నాయి. కోతులు విపరీతంగా తమ సంతతని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతియేటా ఈ వానరముల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలస పోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. గ్రామాలలో ఉదయం లేచింది మొదలు రాత్రి పూట పడుకునే దాకా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తు ఆట పట్టిస్తున్నాయి. గుంపులు, గుంపులుగా రోడ్ల వెంబడి తిరుగుతూ దారిన నడిచివెళ్లే వారిని కూడా వదలడం లేదు. అనేక గ్రామాలలో వ్యవసాయదారులు తమ జీవనోపాధి కోసం వ్యవసాయ పనులకు వెళ్లినా, కూరగాయలు,ఆకుకూరలు సాగు చేయడానికి సిద్ధంగా ఉన్న విత్తనాలు వేసినా, అవి మొలచి కాయలుపడే సందర్భంలో కోతులు అక్కడికి చేరి వాటిని తింటున్నాయి. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులుకేటాయించి కోతులను పట్టేవారికి ఈపని అప్పగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆదిలోనే హంసపాదు

యుపిఎ పేరుకలిసి రావడం లేదనో భాగస్వామ్యపక్షాలలోని కొందరికి ఆ పేరు నచ్చకపోవడం వల్లనో లేక మరో కారణం చేతనో మొత్తానికి యుపిఎ కాస్తా ఇండియాగా మారింది. అయితే పేరు పెట్టిన వెంటనే ఇండియాపై వివాదాలు మొదలయ్యాయి. ఎన్నికలలో పోటీ చేసే పార్టీల కూటమికి దేశం పేరు పెట్టడం ఏమిటని చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. వివిధ కార్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ పిటిషన్లు కోర్టులు అంటేతలనొప్పి వ్యవహారమే. ఎన్నికల సమయానికి ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి ఇండియాకి సమస్యలు వచ్చిపడతాయేమో. ప్రతిపక్షాలు తమ కూటమికి ఇండియా అని కాకుండా వేరే ఏదైనా పేరు పెడితే బావుండేది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి తగిన వసతులు కల్పించడం జరిగింది. చారిత్రాత్మకమైన ప్రదేశాలను గురించి వాటి పూర్వ వివరాలను పరిశీలిస్తే ఎన్నెన్నో ముఖ్య విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది. పర్యాటక ప్రాంతాలను చూడడానికి వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేకమైన బస్సు సౌకర్యం కల్పించాలి.

-ఈ. వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇసితో తపాలా శాఖ అనుసంధానమే మేలు!

**ప్రస్తుతం 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు, లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు ఓటర్ లిస్ట్ సవరించడం ప్రహసనంగా మారిన నేపథ్యంలో పోస్టాఫీసులకు నిరంతరం అప్‌డేట్ కార్యక్రమంగా ఈ పని అప్పగిస్తే ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. జనాభా గణాంక వివరాలు, ఓటర్ లిస్టుల తయారీకి ప్రభుత్వం ఎంతో ధనం కేటాయిస్తుంది. ఆ ధనంలో కొంతభాగం పోస్టల్ శాఖకు కేటాయిస్తే పోస్ట్‌మ్యాన్లకు సముచితరీతిలో జీతాలు ఇచ్చి పక్కాగా పనిచేయించుకోవచ్చును. అవ సరమైన చోట కొత్తవారిని నియమించి కొద్దిపాటి నిరుద్యోగ సమస్యను కూడా తొలగించవచ్చును. వీరి ద్వారా అయితే దొంగ ఓట్లు తేలిగ్గా గుర్తించవచ్చును.**



డాక్టర్ టి.సేవకుమార్

ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ పేరుతో ఓటరు లిస్టులను అప్ డేట్ చేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేసిన తర్వాత, ఒక్కొక్క జిల్లాకు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ప్రతి వెయ్యి మంది నుంచి 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ బూత్‌ల స్థాయిలో ఓటర్ల లిస్టు అప్‌డేట్ చేసేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్‌ఓ) లను నియమించడం జరిగింది. వీరిలో అత్యధికులు వార్డు, గ్రామ సచివాలయ సిబ్బందే ఉన్నారు. వీరు, వారి బూత్‌ల పరిధిలో ఇంటింటికి తిరిగి చనిపోయిన ఓటర్లను తొలగించడం,18సంవత్స రాలు నిండిన, కొద్ది నెలల్లో 18 సంవత్సరాలు నిండుతాయన్న వారికి ఓటు హక్కును కల్పించడం, ఓటర్ లిస్టులో పేర్లు, ఇంటి అడ్రస్‌లలో తప్పులుంటే సరి చేయడం, ఒక నియోజకవర్గంలోని ఓటర్లు అదే నియోజకవర్గంలో మరో నివాసానికి మారడం, ఒక పోలింగ్ బూత్ నుంచి మరొక పోలింగ్ బూత్‌కి మారడం, ఒక తదితర మార్పులతో కొత్త ఓటర్ల లిస్ట్ రూపొందించడం శరవేగంగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని సచివాలయంలో ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించడం జరిగిందన్న విషయం అందరికి తెలిసిందే. ఈ వలంటీర్లను ఓటర్ జాబితా రూపకల్పనలో భాగస్వామ్యం చేయలేదు. అంతేకాక బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగే ఓటర్ల లిస్ట్ అప్‌డేట్ కార్యక్రమంలో వలంటీర్లను పాల్గొనవద్దని కూడా ఆదేశాలు ఉన్నాయి. అయినా కొన్ని జిల్లాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వీరు వివాదాస్పదంగా మారుతున్నారు. నిజమెంతో తెలియదుకానీ వీరు ప్రతిపక్ష పార్టీ, ఇతర పార్టీల ఓటర్లను తొలగించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఈసారి ఓటర్ల జాబితా రూపకల్పనలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను, భాగస్వాములను చేయడం జరిగింది. పోలింగ్ బూత్ స్థాయిలో ఎన్నికల సమయంలోనే కాకుండా, ఓటర్ల జాబితా రూపకల్పనలో కూడా బిఎల్‌ఓలతోపాటు, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లను భాగస్వాములను చేసింది. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా ఓటర్ జాబితాను అత్యంత పారదర్శకంగా తీసుకురావాలని ప్రయత్నించడం జరుగుతోంది. నిజానికి మంచి ఫలితాలే వస్తున్నాయికూడా. అంతేకాక నియోజకవర్గ స్థాయిలో ఆయా నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, లోక్‌సభ అంటే జిల్లాస్థాయిలో కలెక్టర్స్ ప్రతి మంగళ, బుధ వారాలలో మీటింగ్‌లను ఏర్పాటుచేసి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు అదే విధంగా అధికారుల పనితీరును సమీక్షించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఒక ప్రహసనంగా మారి అధికార పార్టీ, ప్రతిపక్షల మధ్య వాగ్వివాదాలకు తావిస్తోంది.నేడు అత్యాధునిక కంప్యూటర్లు, ట్యాబ్‌లు, యాప్‌ల వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో కేవలం ఎన్నికల సమయంలోనే ఓటర్ లిస్టులను అప్‌డేట్ చేయడం కాకుండా, నిరంతరం ఓటర్ లిస్ట్ అప్‌డేట్ చేసే విధానాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. లోక్‌సభ ఎన్నికలు జరిగినా, రాష్ట్రాల స్థాయిలో అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా ప్రతిసారి ఓటర్ల లిస్టులను అప్‌డేట్ చేయడం,అలానే ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను సవరించడం అంటే జనన, మరణాలను లెక్కించడం, ఆర్థిక స్థితిగతులు, చదువు, కులగణాంకాలు, మతాల వివరాలను సేకరించడం జరుగుతుంది. గతంలో ఈ పనులు స్కూల్ టీచర్స్ ఎక్కువగా చేతివ్రాతతో చేసేవారు. తర్వాత ఇప్పుడు ట్యాప్‌లతో, యాప్‌లతో వివరాలు సేకరించడం జరుగుతోంది.జనాభా లెక్కలు, ఓట్ల జాబితా తయారు చేయడం కోసం టీచర్లు లేదా ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి తిరగడం వల్ల వారి అసలు విధులకు అంతరాయం కలుగుతుంది. ఇప్పుడు ఏ ఉద్యోగిని నియమించినా వారి అసలు విధులకు అంతరాయం ఏర్పడుతోంది. అయితే నేడు అత్యాధునిక కంప్యూటర్స్, ఆన్‌లైన్ సిస్టం అందరికి అందుబాటులోకి వచ్చేసాయి. ఈ శాస్త్ర సాంకేతిక యుగంలో జనాభా లెక్కలు, ఓట్ల జాబితా రూపొందించడంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనాఉంది. దేశవ్యాప్తంగా నగర స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు పోస్టల్ వ్యవస్థ విస్తరించి ఉందన్న విషయం మన అందరికి తెలిసిందే. నేడు సోషల్‌మీడియా, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వచ్చాక ప్రత్యేక ఉత్తరాలు రాసే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. కోర్టు నోటీసులు, ప్రభుత్వ కార్యక్రమాల కవర్లు, లేఖలు తప్ప, ఇతర ప్రైవేట్ సంస్థల,వ్యక్తుల నుండి లేఖలు ఉండటం లేదు. ఈ నేపథ్యంలోనే పోస్టాఫీసులు ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకులుగా రూపాంతరం చెందడం, బంగారం అమ్మకాలు, వాణిజ్యకరపత్రాలు పంచడం, గ్రీటింగ్ కార్డులు, పత్రికలను అమ్మడం, గంగాజలం, దేవుడి ప్రసాదాల పంపిణీ, ఆధార్ కార్డుల అప్‌డేట్‌లు, లింక్‌యాప్‌లు వంటి పనులు చేసినా పోస్టాఫీసులు లాభాలలో నడవడం లేదు. జిల్లాస్థాయి, మండలస్థాయి దాదాపు అన్ని గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ డాక్ సేవక్‌లలో కంప్యూటర్స్ లేకపోయినా ఇప్పుడు ఏర్పాటు చేయడం పెద్ద కష్టమేమి కాదు. టెక్నాలజీలో భాగంగా అయినా పోస్టల్ విభాగం ఏర్పాటు చేసుకోక తప్పదు. పోస్ట్‌మ్యాన్ పోస్టులు కొన్ని ఖాళీగా ఉన్నా సమీప ప్రాంత పోస్టుమ్యాన్‌లు వారికి కేటాయించిన పరిధితోపాటు పోస్టుమ్యాన్ లేక ఖాళీగా ఉన్నా పరిధిని కూడా భర్తీ చేస్తున్నారు. వీరికి తమ పరిధిలో ఎవరు పుట్టినా, చనిపోయినా కంప్యూటర్‌లలో అప్‌డేట్ చేసే విధంగా ట్రేనింగ్ ఇవ్వవొచ్చు. అలానే కంప్యూటర్లో 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు వచ్చేలా ఆప్షన్ సెట్ చేయడం వలన రోజుకు కొంత మందికి ఓటు హక్కు వస్తుంది. అది కంప్యూటర్ చూపిస్తుంది. వారికి పోస్ట్‌మ్యాన్ ఓటర్ కార్డును ప్రింట్ తీసి ఇంటికి వెళ్లి అప్పచెప్పవచ్చును. అందుకు సర్వీసు ఛార్జీ వసూలుచేసుకునే సదుపాయం కూడా కల్పించవచ్చును. అలాగే తగిన ఆధారాలతో చనిపోయిన వారి ఓట్లను తొలగించే విధంగా ఏర్పాటు చేయాలి. పోస్ట్‌మ్యాన్‌లు ప్రతిరోజూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో తిరుగుతూనే ఉంటారు. కనుక సమాచారం తెలుసుకోవడం చాలా సులభం అవుతుంది. సంబంధిత పత్రాలు తీసుకుని కంప్యూటర్‌లో అప్‌డేట్ చేయవచ్చును. ఇందుకు గల సాధ్యాసాధ్యాలను కేంద్ర ప్రభుత్వం తప్పక పరిశీలించాలి. తపాల శాఖ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే పనిచేస్తుంది. కనుక కేంద్ర ఎన్నికల సంఘంతో తపాలా శాఖను అనుసంధానం చేయడం కష్టతరం కాబోదు. ఆధార్ కార్డుతో, మొబైల్ నెంబర్లు, పాన్‌కార్డులు, ఓటర్ కార్డుల అనుసంధానం కూడా చాలా సులభం అవుతుంది. ప్రస్తుతం 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు, లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు ఓటర్ లిస్ట్ సవరించడం ప్రహసనంగా మారిన నేపథ్యంలో పోస్టాఫీసులకు నిరంతరం అప్‌డేట్ కార్యక్రమంగా ఈ పని అప్పగిస్తే ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. జనాభా గణాంక వివరాలు, ఓటర్ లిస్టుల తయారీకి ప్రభుత్వం ఎంతో ధనం కేటాయిస్తుంది. ఆ ధనంలో కొంత భాగం పోస్టల్ శాఖకు కేటాయిస్తే పోస్ట్‌మ్యాన్లకు సముచితరీతిలో జీతాలు ఇచ్చి పక్కాగా పనిచేయించుకోవచ్చును. అవసరమైన చోట కొత్తవారిని నియమించి కొద్దిపాటి నిరుద్యోగ సమస్యను కూడా తొలగించవచ్చును. వీరి ద్వారా అయితే దొంగ ఓట్లు తేలిగ్గా గుర్తించవచ్చును. ఒకే ఇంట్లో వందల సంఖ్యలో ఓటర్లు ఉండటం వంటివి నిరోధించవచ్చును. రాజకీయ పార్టీల పరస్పర రాజకీయ ఆరోపణలకు అవకాశాలు తగ్గిపోతాయి. ఓటర్ లిస్టు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయి ఉంటుంది కనుక వెబ్‌సైట్ నుంచి ఏ నియోజకవర్గం ఓటర్ లిస్టులు అయినా డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చును. నేడు ప్రపంచమంతా ఆన్‌లైన్‌లో నడుస్తున్నవేళ తక్కువ సిబ్బందితో ఎక్కువ పని చేయించే అవకాశంవచ్చిన ఈ కాలంలో నూతన విధానాలకు ఎంత త్వరగా శ్రీకారం చుడితే అంత మంచిది. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి శాశ్వతంగా లేక ఉద్యోగరీత్యా మారిన వారి ఓటులను వారి ప్రాంతాల్లోనే ఉండేలా చేయాలి. దీనివల్ల ఆఫీసుల చుట్టూ తిరగవలసిన అవసరం తప్పుతుంది. ఎంతో సమయం వృధాని అరికట్టవచ్చును. పోస్టాఫీసుల్లో తప్పు చేస్తే బాధ్యుడిపై డిపార్ట్‌మెంట్ పరమైన చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది. ఏదిఏమైనా జనాభా లెక్కలు, ఓటర్ జాబితాల అప్‌డేట్‌ల నిరంతర ప్రక్రియపోస్టాఫీసులకు అప్పచెప్పడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చును. ●



# ప్రకృతి విపత్తులకు కారకులెవరు?


ఐ.ప్రసాదరావు

ఇటీవల కాలంలో హిమాలయ పర్వత శ్రేణులు కలిగిన రాష్ట్రాలు ప్రకృతి విపత్తులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తరచూ భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరుచుకుపడడం దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, భవనాలు కూలిపోతూ ఆ ప్రాంత ప్రజలతోపాటు మొత్తం దేశం అంతా ఏమిటి ఈ బీభత్సం అంటూ ఆశ్చర్యంగా, ఆందోళనలో ఉంది. గత సంవత్సరం జోషిమఠం సంఘటనలతో హడలిపోయి కొంచెం ఊరట కలుగుతున్న సమయంలో నేడు ఈ భారీ వర్షాలు వరదలతో ఆ ప్రాంతాలు, ప్రజలు అంతా తల్లడిల్లిపోతోంది. ఏమిటీ ఈ విపత్తులకు కారణం అని విశ్లేషిస్తే మానవ తప్పిదాలే అని తెలుస్తోంది. ముఖ్యంగా ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని ఇష్టం వచ్చినట్లు ధ్వంసం చేయడమే. పర్యాటకం పేరుతో పలు నిర్మాణాలు చేపట్టారు. కొండలు, గుట్టలు ఇష్టారాజ్యంగా తవ్వి రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. కొండ కోనల్లో మితిమీరిన భవనాలు,రిసార్ట్‌లు నిర్మించడం జరిగింది, జరుగుతుంది. అసలే అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితులు, నేల స్వరూపాలు మైదాన, పీఠభూములకు విభిన్నంగా ఉంటుంది. దీనిని పరిగణనలోకి తీసుకోకుండా, వ్యాపార దృక్పథంతో డబ్బులు సంపాదించాలనే తపనతో పర్యావరణానికి విరుద్ధంగా, నిబంధనలకు విరుద్ధంగా అనేక తవ్వకాలు జరిపి, కొండలను తొలిచి, మైదానాలుగా మార్చి కట్టడాలు నిర్మించారు. దీంతో అసమతౌల్యం తరచూ ఏర్పడుతూ పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులు భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టారు. మైనింగ్ కార్యకలాపాలు విస్తృతంగా చేపట్టారు. అదే సందర్భంలో ఇటీవల కాలంలో చాలా మంది విహార యాత్రలకు ప్రాధాన్యత ఇవ్వడం వలన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తుంది. దీన్ని ఆసరాగా తీసుకుని మరెందరో అనేక రకమైన నిబంధనలకు విరుద్ధంగా కొండలను తొలిచి నిర్మాణాలు చేపట్టారు. కార్పొరేట్ వ్యక్తులు ఏరంగంలో ప్రవేశిస్తే, ఆ రంగం దాదాపు అధ్వాన్నంగా తయారవుతుంది అని చరిత్ర చెబుతోంది. కారణం లాభాలే ధ్యేయంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రకృతి వనరులు, మైనింగ్‌లో పెద్దఎత్తున కార్పొరేట్ ప్రవేశించారు. నిబంధనలు పాటిస్తూ ప్రజా ఉపయోగకరమైన పనులు చేస్తే అందరూ ప్రశంసలు అందుకుంటారు. కానీ అలా జరగక పోవడమే నేటి విపత్తులకు కారణం. అధికంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ప్రజాజీవనం స్తంభిస్తోంది. దీంతో ప్రజలను, పర్యాటకులను ఈ విపత్తుల నుంచి రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఎత్తున రక్షణ వ్యవస్థకు ఖర్చు చేయవలసి వస్తుంది. ప్రైవేటీకరణ, ఆధునీకరణ అభివృద్ధి పేరుతో రకరకాల అడవులను ధ్వంసం చేయడమే ఈ విపత్తులకు అసలు కారణం అని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమేలు.దేశంలో అనేక ప్రాంతాల్లో అక్రమమైనింగ్ జరుగుతుంది.దీనిపై నిఘాఏర్పాటుచేయాలి. నేరస్తులను కఠినంగా శిక్షించాలి. అయితే అక్రమ మైనింగ్ చేసే వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడం గమనార్హం. అటవీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. ఈ హిమాలయ పర్వత పరీవాహక ప్రాంత రక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలి. యన్‌జిటి వంటి సంస్థలు ఇచ్చే సూచనలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తూ.చ తప్పకుండా అమలు చేయాలి. పర్యావరణాన్ని రక్షించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చు అని అందరూ గ్రహించాలి. ●

# 'సమగ్రశిక్ష' ఉద్యోగుల వెతలు తీర్చేదెవరు?

డా॥ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు

ఏ దేశ ప్రగతికైనా విద్యే ముఖ్యసాధనం. విద్య అనగా బోధన, నిర్దిష్ట నైపుణ్యాల అభ్యాసనల సమీకరణం. ఇంకనూ విశాలమైన భావంలో పరిజ్ఞానాన్ని, ధనాత్మక తీర్పును, జ్ఞానాన్ని ఇవ్వడం విద్య ప్రాథమిక ఉద్దేశ్యం. మరి ఈ విద్యను అందించేది ఉపాధ్యాయులు మాత్రమే కాదు. వారిని నడిపించేందుకు వారి వెనుక ఉన్న యంత్రాంగం కూడా ఇందుకు ఎంతగానో కష్టపడుతుంది. ఇందుకోసం ప్రభుత్వాలు ఒక ప్రత్యేక శాఖనే ఏర్పాటు చేసుకున్నాయి. ఆశాఖ ద్వారా అనేక విద్యా కార్యక్రమాలను ప్రభుత్వాలు అనాది నుండి నిర్వహిస్తున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో సమగ్ర శిక్ష పథకాన్ని విద్యాభివృద్ధిని సాధించడం కోసం నిర్వహిస్తున్నారు.ఈ పథకంలో కేంద్రం పి.యం పోషణ అభియాన్, బాలికా సంరక్షణ వంటి కొన్ని పథకాలను రూపొందించి అమలు చేస్తుండగా రాష్ట్రాలు వారి అవసరాల మేరకు అభివృద్ధిని సాధించేందుకు కొన్ని పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. వీటన్నింటిని లబ్ధిదారులకు చేరవేసేందుకు ఉద్యోగస్వామ్యం అవసరమవుతుంది. క్షేత్రస్థాయిలో వీరే కీలకంగా వ్యవహరించి లబ్ధిదారులకు అందేలా కృషిచేస్తారు.పై అధికారుల సూచనల మేరకు అన్ని వ్యవహారాలనూ నడిపిస్తారు. ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన ఉన్న అధికారులు పైస్థాయిలో ఉంటే కిందిస్థాయి ఉద్యోగులందరూ రాష్ట్రాలు నియమించుకున్న కాంట్రాక్టు ఉద్యోగులే. నియామక విషయంలో రాష్ట్రాలకే సర్వాధికారాలు ఉంటాయి. పాఠశాల విద్యలో సత్వర పర్యవేక్షణ, అధికార వికేంద్రీకరణ కోసం పాఠశాల సముదాయ విధానాన్ని తీసుకువచ్చి పథకాల అమలు వంటి అంశాలను కచ్చితంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.కొన్ని పాఠశాలలు కలిపి కాంప్లెక్సుగా వ్యవహరించిప్రతి మండలంలో ఆరు నుండి ఎనిమిది కాంప్లెక్సులను ఏర్పాటు చేసింది. కాంప్లెక్సు స్థాయి నుండి మండల, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో ఎవరి విధులను వారు నిర్వహించేలా ఏర్పాట్లు జరిగాయి. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ల నుండి ఉన్నతస్థాయిలో రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల వరకు ఎందరినో కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తున్నారు. కాంప్లెక్సు స్థాయిలో క్లస్టర్ రిసోర్సుపర్సన్లు కీలకంగా వ్యవహరిస్తారు. మండలస్థాయిలోకంప్యూటర్ ఆపరేటర్లు, యం.ఐ.ఎస్ కో ఆర్డినేటర్లు, మెసెంజర్లు ప్రత్యేక విద్యకోసం ఐ.ఇ.ఆర్.పిలు జిల్లాస్థాయిలో సహాయ ప్రాజెక్టు అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు. అదే విధంగా రాష్ట్రస్థాయిలో సహాయ అధికారులు, సిస్టమ్, ఎనలిస్టులు, అటెండర్లు, వీరుగాక కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మొదలైనవారు ఈ పథకంలో



భాగంగా పనిచేస్తున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం విద్యాశాఖలో భాగంగా ఉన్న సమగ్ర శిక్షపథకంలో గత 15 సంవత్సరాలుగా 27,168 మంది కాంట్రాక్టు-ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 25,728 మంది కాంట్రాక్టు ఉద్యోగులు కాగా 1890 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరి నియామకం అంతా రాతపరీక్ష, మెరిట్‌కం-రోస్టర్‌విధానం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ జిల్లావిద్యాధికారులు సభ్యులుగా ఉన్న కమిటీ ద్వారా జరిగింది. వీరంతా పిజిలు, డిగ్రీలు, బి.ఇడి, టెట్ వంటి ఉన్నత అర్హతలు కలవారే. నియామకం నాటి నుండి నేటి వరకూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో ఈ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోమాత్రం వీరికి అతి తక్కువ వేతనాలే ప్రభుత్వం చెల్లిస్తుంది.పంజాబ్‌రాష్ట్రం జగ్జిత్‌సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం తీర్పు ప్రకారం బేసిక్ పే స్కేల్ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కనీస వేతనాలు చెల్లించడం లేదు. తెలంగాణలో 2014కు పూర్వం ఉన్న ప్రభుత్వం ప్రతి సంవత్సరం వీరికి వేతనాలు పెంచగా 2014 నుండి వేతనాలు పెరగలేదు. కాగా 2018 తరువాత ఇచ్చిన పి.ఆర్.సిలో వీరికి కూడా ఫిట్‌మెంట్ ఇచ్చారు. కాని అది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, వేతనాన్ని పెంపుదలచేయాలని ఉద్యోగుల వాదన. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో కూడా జగన్ సర్కార్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అధికంగా పెంచి టి.ఎ చెల్లింపు, ఇంటెన్సివ్ వంటి సౌకర్యాలను కల్పిస్తున్నారు. తెలంగాణలో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేతనాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసేందుకుఆగస్టు 15 వేడుకల సందర్భంగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలోని మిగతారాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేలును అమలు చేస్తూ వేతనాలు చెల్లిస్తున్నారు.2014 ఎన్నికల ముందు హామీలు గుప్పించిన ప్రస్తుతం తెలంగాణ సర్కార్ గెలిచిన తరువాత వీరికి మొండి చేయి చూపింది. ఉద్యోగ బాధ్యత రీత్యా క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రతిరోజూ వివిధ పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లవలసి వస్తుంది. వీరిలో అనేక మంది రోడ్డు ప్రమాదాల వలన మరణిస్తున్నారు. ఎంతోమంది వైద్యఖర్చుల కోసం అప్పులపాలయ్యారు. అందుకే వీరంతా కనీస ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా వంటి సౌకర్యాలను కోరుకుంటున్నారు. సెర్ప్, మెప్మా వంటి పథకాలు కూడా కేంద్ర,రాష్ట్ర వాటాలతో నిర్వహించే పథకాలే. ఈ పథకాలలో పనిచేసే వారిని తెలంగాణ ప్రభుత్వం రెగ్యులర్ చేసి ప్రభుత్వశాశ్వత ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పిస్తుండగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రం విస్మరించింది. అందుకే వీరు పోరుబాట పట్టారు. కాంట్రాక్టు ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలని, నగదురహిత వైద్య సదుపాయానికి అవకాశం కల్పించాలని, ఉద్యోగ బాధ్యతలలో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ఇన్నేళ్లయినా ఈ కష్టాలేమిటని ప్రశ్నిస్తున్నారు. ●

# జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకుంటున్న కుకీ సంఘాలు



ఇంఫాల్, ఆగస్టు 21: మణిపూర్‌లో కుకీ ఆదివాసులు మరోసారి జాతీయ రహదారిని నిర్బంధిస్తున్నట్లు ప్రకటించారు. దిమాపూర్-ఇంఫాల్‌ను వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను సోమవారం తెల్లవారుజాము నుంచి అడ్డుకొంటున్నారు. ఈ కారణంగా మైతేయిలు నివసించే ఇంఫాల్ లోయకు నిత్యావసర సరఫరాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. జిరిబామ్-ఇంఫాల్ మార్గమైన ఎన్‌హెచ్-37ను కూడా అడ్డుకొనేందుకు యత్నాలు జరుగుతున్నాయి. కుకీ-జో జాతుల రక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, పర్వత ప్రాంతాలకు నిత్యావసర సరఫరాలో వైఫల్యం కారణంగా జాతీయ రహదారులపై రాకపోకలను అడ్డుకొని ఆందోళనలు చేస్తామని ది కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (సిఓటియు) పేర్కొంది. గత వారం నాగా జాతి అధికంగా ఉండే ఉఖ్రుల్ జిల్లాలో ఓ కుకీ-జో విలేజ్ వాలంటీర్ హత్యకు గురయ్యాడు. మరోవైపు చురాచాంద్‌పూర్, తెంగ్నౌపాల్ వంటి పర్వత ప్రాంత జిల్లాలకు నిత్యావసరాలను సరఫరా చేసే మార్గాన్ని మైతేయిలు మూసివేశారు. ఆగస్టు 19న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్ ముఖ్యమైన ఔషధాలు, పిల్లల టీకాలను తీసుకొని ముందుకెళ్లలేకపోయింది. దీంతో హెలికాప్టర్లలో ఔషధాలను తరలించాల్సి వచ్చింది. వీటితో పాటు కాంగ్‌పోక్పి, సేనాపతి జిల్లాలకు కూడా ఔషధాల తరలింపును అడ్డుకొన్నారు. దీంతో అల్లరి మూకలను పోలీసులు నియంత్రించాల్సి వచ్చింది. మరోవైపు మణి పూర్ పోలీసులు మాత్రం నిత్యావసరాల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'నిత్యావసరాలతో వస్తున్న 163 ట్రక్కులకు రక్షణ ఇచ్చి పంపించాం. సున్నితమైన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు సాఫీగా ఉండేలా భద్రతా కాన్వాయ్‌లను కూడా ఇస్తున్నాం' అని వెల్లడించారు.

# దేశ ప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ, ఆగస్టు 21: జీవితంలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను అధిగమించి ముందుకు సాగుతున్న నారీమణులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కొనియాడారు. ఢిల్లీలోని మానెక్షా సెంటర్ సోమవారం నిర్వహించిన ఆర్మీవైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముర్ము నారీశక్తి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఒక సైనికుడి సతీమణి, ఝార్ఖండ్ నుంచి వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు తమజీవితంలో ఎదుర్కొన్న సమస్యలను గురించి పంచుకున్నారు. అంతేకాకుండా ఆత్మస్థైర్యంతో వాటిని ఎదుర్కొన్న తీరును గురించి వివరించారు. అనంతరం ముర్ము మాట్లాడుతూ ముందుగా ఎదుర్కొల్పులకు సహకరించిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇద్దరు వీర నారీమణుల జీవిత కథలను విన్నాను. క్లిష్ట సమస్యలు ఎదురైనా వారు దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అందుకే మహిళలను నారీశక్తి అని పిలుస్తున్నారు. సంగీతం నుంచి క్షిపణుల తయారీ వరకు మహిళల పాత్ర ప్రత్యేకమైనది. సమాజంలోని అసమానతలను సైతం ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధిస్తున్నారు. దేశప్రగతిలో వారి కృషి అనిర్వచనీయం. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనేది పాత సామెత. కానీ నేడు పురుషుడి పక్కనే ఆమె ఉంటోంది అని అన్నారు. ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సతీమణి అర్చనాపాండే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముర్ము సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సతీమణి సుదేశ్ ధన్‌ఖడ్‌తో పాటు కేంద్రమంత్రి మీనాక్షి లేఃి కూడా పాల్గొన్నారు.

# వణికిస్తున్న తుఫాను, కంపించిన భూమి

## కాలిఫోర్నియాలో ప్రకృతి విపత్తులు



వాషింగ్టన్, ఆగస్టు21: అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకృతి భయపెడుతోంది. ఇప్పటికే హిల్లరీ తుఫాను విరుచుకు పడుతుండగా నేడు భూకంపం కూడా సంభవించింది. 5.1 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే సంస్థ పేర్కొంది. ఈ భూకంప కేంద్రం వెంచూరా, శాంటా బార్బరా మధ్య ఓజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచూరా, శాంటా బార్బరా మధ్య ఓజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచూరా కౌంటీ షరీఫ్ సోషల్ మీడియాలో వెల్లడించారు. ఈ భూప్రకంపనలను లాస్ ఏంజెలెస్ సమీప ప్రాంతాల్లోను గమనించారు. ఆ తర్వాత కూడా 3.1, 3.6 తీవ్రతతో మరో రెండు ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు హిల్లరీ తుఫాను కారణంగా దక్షిణ కాలిఫోర్నియాలోని చాలా చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 2.6 కోట్ల మంది ఈ తుఫాను దెబ్బకు ప్రభావితమయ్యారు. గత 84 ఏళ్లలో రాష్ట్రాన్ని ఈ స్థాయి తుఫాను తాకలేదు. లాస్‌ఏంజెలెస్, ఎడారి ప్రాంతాలైన డెత్‌వ్యాలీ, పామ్‌స్ప్రింగ్‌లో వరదలు వచ్చేలా చేసింది. దీంతో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇప్పటికే ఫెడరల్ ప్రభుత్వ సాయం అందించాలని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. సోమవారం ఈ తుఫాను ఉత్తర దిశగా కదిలి నెవాడాకు చేరుకుంటుందని అంచనావేస్తున్నారు. అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అంచనావేస్తున్నారు. దీంతో మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరికలు జారీ చేసింది. ఓరిగాన్, ఇడాహోల్లో 5 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. మెక్సికోలో కొండచరియలు విరిగిపడి ఒక వ్యక్తి మృతిచెందాడు. లాస్ ఏంజెలెస్ యూనిఫైడ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌ను తెరవరని ప్రకటించారు. అమెరికాలోని రెండో అతిపెద్ద స్కూల్ డిస్ట్రిక్ట్ ఇదే. ఇక్కడ ప్రధానమైన మూడు రహదారులను మూసివేశారు. పామ్‌స్ప్రింగ్స్‌లో దాదాపు ఆరెనెలల్లో కురిసే వర్షం కేవలం ఆరు గంటల్లో కురిసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

# అత్యాచారం వల్ల తల్లికావడం కోలుకోలేని గాయమే

## 27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం అనుమతి



న్యూఢిల్లీ, 21: వైవాహిక బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా బలవంతంగా గర్భం దాల్చాల్సి రావడం కోలుకోలేని గాయం లాంటిదేనని, ఆ పరిస్థితి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సామూహిక అత్యాచారానికి గురై, గర్భం దాల్చిన మహిళ తన 27 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా బాధిత మహిళ కేసులో గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. మన వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లవడం అనేది ఆ దంపతులకే కాదు, వారి కుటుంబసభ్యులకు అత్యంత సంతోషకరమైన విషయం. కానీ వివాహ బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా గర్భం దాల్చడం అనేది ఆ మహిళ జీవితానికి హానికరం. ముఖ్యంగా అత్యాచారం కారణంగా గర్భం రావడం బాధిత మహిళను తీవ్ర వేదనకు గురిచేస్తుంది. ఇది ఆమె శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఓ మహిళ లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చడం కోలుకోలేని గాయమే అవుతుంది అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో బాధిత మహిళ గర్భవిచ్ఛిత్తికి గుజరాత్ హైకోర్టు అనుమతించకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళ వ్యథ, వైద్య రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని ఆమె తన 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. రేపే ఆమె ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. ఒకవేళ, విచ్ఛిత్తి ప్రక్రియ సమయంలో పిండం సజీవంగా ఉంటే ఇంక్యుబేటర్‌లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని వెల్లడించింది.

# అధికారంలోకి వస్తే.. భారత్‌పై ప్రతీకార పన్ను

## ట్రంప్ నోట మళ్లీ అదే మాట



వాషింగ్టన్, ఆగస్టు 21: అమెరికా పాలనా పగ్గాల కోసం పోటీపడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌తో సుంకాల' తెరపైకి తీసుకొచ్చారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక పన్నులు విధిస్తోందని ఆరోపించిన ఆయన 2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే ఢిల్లీపై ప్రతీకార పన్నులు విధిస్తానని బెదిరింపులకు దిగారు. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన 'టారిఫ్ కింగ్' అని పేర్కొన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారత్‌కు జీఎస్‌పిని రద్దు చేశారు. ఈ హోదా వల్ల భారత్ మార్కెట్లలోకి సమాన, హేతుబద్ధ సంధానత లభించలేదని ఆయన ఆరోపించారు. జీఎస్‌పి (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్) కింద అమెరికాకు అర్హత గల అభివృద్ధి చెందుతున్న దేశాలు సుంకం రహిత ఎగుమతులు చేయడానికి వీలుంటుంది. తాజాగా ఈ సుంకాల అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ట్రంప్, భారత పన్ను రేట్లపై మళ్లీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'హార్లే-డేవిడ్‌సన్ లాంటి అమెరికా ఉత్పత్తులపై భారత్ పెద్దమొత్తంలో టారిఫ్‌లు విధిస్తోంది. అక్కడ 100శాతం, 150శాతం, 200 శాతం పన్నులు ఉన్నాయి. ఇలా అయితే మన కంపెనీలు భారత్‌లో ఎలా వ్యాపారం చేయగలవు? మనం వారి దేశానికి వెళ్లి అక్కడే ప్లాంట్‌ను నిర్మిస్తే, మనకు టారిఫ్‌లు ఉండవు. అలా చేయాలనే భారత్ కోరుకుంటోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మన ఉత్పత్తులకు భారత్ 200 శాతం పన్నులు వసూలు చేస్తుంటే మనం మాత్రం వారి ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలు విధించకూడదా? అది సరికాదు. మనం పన్నులు కడితే వారి నుంచి కూడా వసూలు చేయాల్సిందే. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నన్ను గెలిపించి అధికారంలోకి తీసుకొస్తే, భారత్‌పై పరస్పర సమానమైన ప్రతీకార పన్నును విధిస్తాను' అని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ హయాంలో భారత్‌కు రద్దయిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్ (జీఎస్‌పి) హోదాను పునరుద్ధరించేందుకు ఇరు దేశాల మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. 2024 అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ట్రంప్, ప్రైమరీ డిబేట్లకు తాను హాజరుకాబోనని వెల్లడించారు. ఈ బుధవారం జరిగే రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ ప్రైమరీ డిబేట్‌లో తాను పాల్గొనట్లేదని తెలిపారు. భవిష్యత్తులో జరిగే డిబేట్లకు కూడా రాబోనని చెప్పారు. 'నేనెవరో ఎంత విజయవంతంగా అధ్యక్ష పదవిని నిర్వర్తించానో ప్రజలందరికీ తెలుసు. అందువల్ల నేను చర్చలు చేపట్టాల్సిన అవసరం లేదు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. సాధారణంగా రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసే నేతల మధ్య దశల వారీగా బహిరంగ డిబేట్‌లు జరుగుతుంటాయి.

# విమానంలో మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు - ప్రయాణికుడి అరెస్ట్

బెంగళూరు, ఆగస్టు 21: విమానాల్లో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో తరచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా మాలే నుంచి బెంగళూరు బయల్దేరిన విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనపై విమానయానసంస్థ ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, విమానయాన సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇండిగోఫ్లైట్ 6ఈ 1128 విమానం మాలే నుంచి బెంగళూరుకు బయల్దేరింది. విమానంలో మాల్దీవులకు చెందిన అక్రమ్ అహ్మద్ అనే ప్రయాణికుడు మద్యం కావాలని మహిళా సిబ్బందిని కోరాడు. అతనికి మద్యం గ్లాసు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో ఆమెను అసభ్యకరరీతిలో తాకుతూ వేధింపులకు గురిచేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ్ ప్రవర్తనను గమనించి ప్రశ్నించేందుకు వచ్చిన మిగతా మహిళా సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిని కూడా లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. విమానం బెంగళూరు చేరుకున్న అనంతరం మహిళా సిబ్బంది సిఐఎస్ఎఫ్ అధికారులకు సమాచారం అందించడంతో అక్రమ్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఇండిగో సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ నుంచి ముంబయి వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా క్యాబిన్ సిబ్బందితో పాటు తోటి మహిళా ప్రయాణికులను లైంగిక వేధింపులకు గురిచేశాడు. వారిని అనుచిత రీతిలో ఫొటోలు, వీడియోలు తీస్తూ వేధించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఢిల్లీ పోలీస్, పౌరవిమానయాన సంస్థలకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.



# తీరానికి కొట్టుకొచ్చిన 250 కేజీల డ్రగ్స్!

ముంబయి, ఆగస్టు21: మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో గత వారం రోజులుగా తీర ప్రాంతాలకు పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు కొట్టుకొచ్చాయి. ఆరు రోజుల్లో 250 కేజీలకు పైగా హాశీష్‌ను కస్టమ్స్ విభాగం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఆగస్టు 14 నుంచి 19వ తేదీ మధ్య కర్దే, లద్ఘర్, కెల్షి, కొల్తారే, మురుద్, బురోంది, బోరియా బీచ్‌లు, దభోల్ క్రీక్ నుంచి ఈ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. తొలుత కర్దే బీచ్‌లో ఆగస్టు 14వ తేదీన 12 కేజీల బరువున్న పది ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలించగా హాశీష్ డ్రగ్స్ అని తేలినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వరుసగా మిగతా బీచ్‌ల్లోనూ ఈ ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. అఫ్ఘానిస్థాన్ నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమానిస్తున్నారు. విదేశీ నౌకల నుంచి ఇది సముద్రంలో పడిపోయి ఉంటుందని, లేదా ఉద్దేశపూర్వకంగా స్మగ్లింగ్ కోసం దీన్ని పడేసి వెళ్లిపోయి ఉంటారని భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఈ మాదకద్రవ్యాలను గుర్తించిన అధికారులు ఈ ప్రాంతాల్లో మరిన్ని సోదాలు చేపడుతున్నారు. తీర ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద ప్యాకేజీలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచిస్తున్నారు.

# ఇండియా కూటమి ముంబయి భేటీకి వెళతాం

## ఆప్ కన్వీనర్ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ, ఆగస్టు 21: మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈనెలాఖరులోజరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతామని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తెలిపారు. ముంబయి సదస్సుకు వెళతామని, సమావేశం వివరాలు కూడా మీకే చెపుతామంటూ మీడియా



ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ సిఎం వెల్లడించారు. ఈనెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో ముంబయిలో ఇండియా కూటమి సమావేశాలు జరగనున్నాయి. ఇప్పటికి రెండు విడతలు పూర్తయిన ఈ సమావేశం మూడోసారి ముంబయిలో జరగనున్నట్లు తేలింది. ఈ కూటమి సదస్సుకు ఈసారి ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఆతిథ్యం ఇస్తోంది. బెంగళూరు సమావేశం తరహాలోనే ముంబయి సమావేశం కూడా జరుగుతోంది. ఈ సమా వేశంలోనే పార్టీలు తమతమ మధ్య ఉన్న అభిప్రాయభేదాలపై చర్చించుకుంటారని తెలిసింది. ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ, థాకరే శివసేనవర్గాలు సంయుక్తంగా ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇండియా బ్లాక్ మొదటి సమావేశం జూన్‌నెలలో పాట్నాలో జరిగింది. రెండో విడత భేటీ బెంగళూరులోజరిగిన సంగతి తెలిసిందే. బెంగళూరు సమావేశంలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అపోజిషన్ బ్లాక్‌పేరును ప్రకటించారు. భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా)గా పేరును ప్రకటించారు. 26 పార్టీలు నాలుగు గంటల పాటు చర్చించిన అనంతరం ఈ పేరును ప్రకటిం చారు. మొత్తం 11 మంది సభ్యుల కమిటీ సమ న్వయంకోసం ఏర్పాటవుతుందని, కన్వీనం 'పేరును వచ్చే సమావేశంలోనే ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడి, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేన థాకరే, ఎస్‌పి, ఎన్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ ఆరెల్డీ, ఎండిఎంకె, కొంగునాడు మక్కదీఏశీయ కడ్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్ లిబరేషన్, ఫార్వార్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస '(జోసెఫ్)'కేరళ కాంగ్రెస్(మణి), అప్నాదళ్ (కామెరవాడి), ఎంఎంకె పార్టీలు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

# నా భర్త రాజకీయ జీవితం కిరాతకంగా ముగిసింది:సోనియా

న్యూఢిల్లీ, ఆగస్టు 21: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో తన భర్త రాజకీయ జీవితం అత్యంత క్రూరంగా ముగిసిందని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. భారత మాజీ ప్రధాని రాజీవ్



గాంధీ 79వ జయంతి సందర్భంగా వీర్ భూమిలో ఆయనకు నివాళులర్పించి ఢిల్లీలోని జవహర్ భవన్‌లో జరిగిన జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. సోనియా గాంధీ. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, మరికొంత మంది కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. 25వ జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా గాంధీ గురించి మాట్లాడుతూ, నా భర్త రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం చాలా తొందరగా అత్యంత కిరాతకంగా ముగిసినప్పటికీ ఆయన ఈ కొంత కాలంలోనే ఎవ్వరికి సాధ్యం కాయాన్ని ఎన్నో ఘనతలు సాధించారన్నారు. ఆయనకు దొరికిన కొద్దిపాటి సమయంలోనే దేశం కోసం, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఎంతో చేశారని జ్ఞాపకముచేశారు. రాజీవ్ గాంధీ ముందుచూపుతో వ్యవహరించడం వల్లనే ఈ రోజు దేశవ్యాప్తంగా పంచాయతీల్లోనూ, మున్సిపల్ కార్యవర్గాల్లోనూ మహిళలు సుమారు 15 లక్షల మందిద ఉన్నారన్నారు. ఇదంతా ఆనాడు రాజీవ్ గాంధీ పంచాయతీల్లోనూ, మున్సిపాలిటీల్లో మహిళలకు మూడో వంతు స్థానం కల్పించడానికి చేసిన కృషి ఫలితమేనన్నారు. అలాగే ఓటు హక్కును 21యేళ్ల నుంచి 18 యేళ్లకు కుదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రస్తుత పరిస్థితుల గురించి వివరిస్తూ మత సామరస్యాన్ని చెడగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ విద్వేషాలను రెచ్చగొట్టడమే ప్రధాన ఎజెండాగా చేసుకుంటున్నారు. వీరికి మరికొంత మంది మద్దతు తెలపడం చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుందన్నారు. రాజీవ్ గాంధీ మత, జాతి, భాష, సంస్కృతులను సున్నితమైన అంశాలుగా చెబుతూ వీటిని అందరం కలిసి పండగలా నిర్వహించుకుంటేనే జాతి ఐక్యత సాధ్యమని నమ్మేవారన్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ సద్భావనా అవార్డు 2021-22 సంవత్సరానికి గాను రాజస్థాన్‌లోని గురుకుల పాఠశాల బానస్థలి విద్యాపీఠ్ మహిళల గురుకుల సంస్థకు అందచేశారు. ఆ సంస్థ తరపున సిద్ధార్థ శాస్త్రి మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.

# చిన్నారులను చిదిమేసిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్ష

లండన్, ఆగస్టు 21: లండన్ ఆసుపత్రిలో చిన్నారులకు విషపు ఇంజక్షన్లు ఇచ్చి హతమార్చిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్షను విధించారు. కొత్తగా జన్మించిన ఏడుగురు పసికందులపై విషప్రయోగంచేసి హత్యచేసినందుకుగాను మాంచెస్టర్‌న్యాయమూర్తి ఈఆదేశాలు జారీచేసారు. లక్కీ లెటబీ అనే నర్సు ఈ ఘాతుకానికి



పాల్పడిన సంగతి తెలిసిందే. ఇలాంటి హేయకరమైన నేరాలకు సంబంధించి నిందితులను ఉపేక్షించడం న్యాయబద్ధం కాదని జడ్జి అభిప్రాయపడ్డారు. ఇక జీవితకాలంలో ఆమెను ఎప్పటికీ విడుదలచేయకూడదని కూడా జడ్జి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క నేరానికి గాను నిందితురాలు తన మిగిలిన జీవితం మొత్తం జైలులోనే గడపాలనిజడ్జి జేమ్స్ గాస్‌తీర్పు చెప్పారు. 33 ఏళ్ల లెట్బీ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘోరానికి పాల్పడిందని, పైశాచిక ప్రవృత్తి ఆమెలోపేరుకుని ఉన్నదని, ఆమె చేసిననేరాలకు బాధ్యత వహించడం కూడా లేదని జడ్జి పేర్కొన్నారు. ఆమెచేతిలో చిన్నారులు తీరనిబాధ అనుభవించి ఉంటారని అన్నారు. ఈ చిన్నారులకు సంబంధించిన లెటబీ మెడికల్‌రికార్డులను కూడా తస్కరించి తన వద్దనేభద్రపరుచుకుంది. పోలీసులు ఆమె ఇంట్లో తనిఖీచేసినసందర్భంగా ఇవన్నీ బయటపడ్డాయి. ఆమె క్షమాపణకు అర్హురాలు కాదని, ఎలాంటి రాజీ ప్రశ్నేలేదని జడ్జి స్పష్టంచేసారు. ఈ శిక్షతోపాటే మరో 70 మంది నేరస్తులు ఇదేవిధమైన జీవితకాల శిక్షను బ్రిటన్‌లో అనుభవిస్తున్నారు. అంతకుముందు మైరా హిండ్లే అనే మహిళ కూడా ఇదేవిధమైన శిక్షపడింది. 1960లో తన బాయ్‌ఫ్రెండ్‌తోకలిసి ఐదుగురు చిన్నారులను హతమార్చింది. సీరియల్ కిల్లర్స్ రోజ్‌వెస్ట్, జోన్నా డెన్ని, హిండ్లీ వంటివారు జైలులోనే 2002లో చనిపోయారు. ఒక వైద్యుడు హరాల్డ్ షిప్‌మాన్ 15 మంది రోగులను హత్యచేసారన్న అనుమానంపై ఆతడికి సైతం జీవితకాలపు శిక్ష విధించారు.

అధికారికంగా 15 అని చెపుతున్నా సుమారు 250మందికిపైగా హత్యచేసినట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.

# గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది? సుప్రీంకోర్టు ఫైర్

గాంధీనగర్, ఆగస్టు 21: మన దేశంలో కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సవరించి పైకోర్టులు తీర్పులు ఇవ్వడం చూస్తూనే ఉన్నారు. అలాగే కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సమర్థిస్తూ పైకోర్టులు ఉత్తర్వులు ఇవ్వడం కూడా చూశాం. కానీ గుజరాత్ హైకోర్టు మాత్రం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మరో తీర్పు ఇచ్చి వివాదంలో చిక్కుకుంది. ఈ వ్యవహారం కాస్తా సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఓ అత్యాచార బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు దీన్ని తోసిపుచ్చింది. దీనిపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. ముఖ్యంగా గతంలో తాము చేసిన తీర్పుకు వ్యతిరేకంగా గుజరాత్ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోందని ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. భారతదేశంలోని ఏ కోర్టు కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వదు. ఇది రాజ్యాంగ తత్వశాస్త్రానికి కూడా విరుద్ధమని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రేప్ బాధితురాలు గర్భం తొలగించుకోవడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తంచేసింది. గుజరాత్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కేవలం క్లరికల్ ఎర్రర్ సరిదిద్దేందుకే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. హైకోర్టు గత ఆదేశాల్లో క్లరికల్ లోపం ఉందని, అది తాజాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం అపార్థం వల్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని హైకోర్టును కోరతా మన్నారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు, అత్యాచార బాధితురాలి పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో హైకోర్టు చేసిన జాప్యంతో ఆమె విలువైన సమయం వృథా అయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు అలసత్వాన్ని తప్పు బడుతూ సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వంతో పాటు ఇతరులకూ నోటీసులు జారీచేసింది.

# స్నేహితుడి కుమార్తెపై లైంగిక దాడి

## ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి, భార్య అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: స్నేహితుడి కుమార్తెను తానే సాకుతానని నమ్మబలికి తన ఇంటికి తెచ్చుకున్న ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశఖ అధికారిపై పోక్సో కేసునమోదయింది. ఢిల్లీ ప్రభుత్వశాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమోదయ్ ఖాఖా ఆతని భార్యను నిందితులుగా గుర్తించి అరెస్టుచేసారు.



పదేపదే ఆమెపైలైంగిక దాడి చేయడంతోపాటు గర్భస్రావానికి ప్రయత్నించారని నిందితుడిభార్యపైనా కేసులునమోదయ్యాయి. 51 ఏళ్ల ప్రేమోదయ్‌ఖఖాతోపాటు ఆతనిభార్య సీమా రాణిని అరెస్టుచేసామన్నారు. సీమారాణికి ఈ సంఘటనలు మొత్తం తెలుసునని, అంతేకాకుండా గర్భం దాల్చిన టీనేజి యువతికి గర్భనిరోధక మాత్రలిచ్చి గర్భస్రావానికి ప్రయత్నించిందని సీనియర్ ఢిల్లీపోలీస్ అధికారి సాగర్‌సింగ్ ఖల్సి చెప్పారు. నిందితుడు కూడా స్థానిక గార్డియన్‌గా ఉన్నాడు. అరెస్టుకు ముందే ఖాఖాను తన పోస్టునుంచి సస్పెండ్‌చేసారు. అరవింద్‌కేజ్రీవాల్ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ తాత్సారంచేస్తోందన్న విమర్శలపై పోలీస్ స్పందించి అరెస్టుచేసారు. ఖాకాను ఈ చట్టం పరిధిలో గరిష్ట శిక్ష వేయాలన్నారు. ఢిల్లీ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ ముఖ్యమంత్రి డిడిని సస్పెండ్‌చేసారని, ఇపుడు పోలీసులు వంతు అని పేర్కొన్నారు. పలుదఫాలుగా నిందితుడు 14 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారంచేసాడని, దీనితో ఆమె గర్భవతిగా మారిందని, ఇది తెలిసిన ఖాఖా భార్య అబార్షన్ పిల్స్ ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020 నవంబరు నుంచి 2021 జనవరి మధ్యకాలంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ ఆసుపత్రి వైద్యులకు ఈ బాలిక తనపై జరిగిన తీరును వివరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.

# పాస్‌పోర్టును నమిలేసిన శునకం..చిక్కుల్లో పడ్డ వరుడు!

వాషింగ్టన్, ఆగస్టు 21: ఒక శునకం చేసిన పనికి ఏకంగా పెళ్లి ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని రోజుల్లో పెళ్లి చేసుకునేందుకు వేరే దేశానికి వెళ్లాలనుకున్న వరుడి పాస్‌పోర్ట్‌ను పెంపుడు శునకం నమిలేసింది. దీంతో ఆ వ్యక్తి చిక్కుల్లో పడ్డాడు. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. డొనాటో ఫ్రాట్టరోలిస్ అనే వ్యక్తికి మాగ్దా మద్రీస్ అనే యువతితో వివాహం నిశ్చయమైంది. ఈ మేరకు వారు ఇటలీలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వేడుక ఏర్పాట్లలో భాగంగా బయటకు వెళ్లారు. ఈ సమయంలో డొనాటో పెంపుడు శునకం అతడి పాస్‌పోర్టును నమిలేసింది. ఇంటికి చేరుకున్న అనంతరం కుక్క చేసిన పనిని చూసి అందరూ కంగుతిన్నారు. దీంతో వరుడు స్థానిక అధికారుల దగ్గరికి పరుగులు పెట్టాడు. ప్రత్యామ్నాయం కోసం సహాయం కోరాడు. 'ఆగస్టు 31న ఇటలీలో నా వివాహం జరగనుంది.

# సిఎం ప్రసంగం పరనింద, ఆత్మస్తుతి సమ్మేళనం

## టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ధ్వజం

**అమరావతి, ఆగస్టు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఎన్జీఓస్ 21 రాష్ట్ర మహాసభలకు హాజరైన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆయన ప్రసంగంలో ఉద్యోగులకు సంబంధించిన అంశాలకంటే రాజకీయ అంశాలను ఎక్కువగా ప్రస్తావించటం హాస్యాస్పందంగా ఉందని ఎమ్మెల్సీ అశోక్‌బాబు విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన హయాంలో చేసుకున్న పనులు ఏమైనా ఉంటే చెప్పు కోవటంలో తప్పులేదు కానీ, గత ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏదో అన్యాయం జరిగిపోయిందని చెప్పటం మాత్రం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇవాళ ఆయన చెప్పిన అబద్ధాలు, దుష్ప్రచారాలు బహుశా ఆయన ఏ ఇతర రాజకీయ వేదికపై చెప్పలేదనేది మా అనుమానం అన్నారు. ఆయన ప్రభుత్వం ఏంచేస్తోంది, ఏం చేయబోతోంది అనేది ఎక్కడ ప్రస్తావించలేదన్నారు. ఉద్యోగ సంఘ నాయకులు కూడ సిఎంకు భజనపరులుగా మాట్లాడటం నా సర్వీసులో ఎపుడూ చూడలేదన్నారు. వైకాపా కార్యకర్తలు కూడ ఇలాంటి ఘోరమైన భజన చేయరని అన్నారు. మహాసభలకు 20వేల మంది ఉద్యోగులు వచ్చారని అధ్యక్షుడు బండిశ్రీనివాస్ చెప్పారని, వచ్చినవారంతా ఎన్జీఓలా? అంటూ సవాల్ చేస్తున్నానని అన్నారు. బస్సులు ఏర్పాటుచేసిన ఖర్చు సంఘం పెట్టిందా అని ప్రశ్నించారు. జిపిఎస్‌ను స్వాగతిస్తున్నామని బండి శ్రీను చెబుతున్నారని, ఇంతకంటే దౌర్భాగ్యం లేదన్నారు. పోరాటం చేయ కుండా జిపిఎస్‌ను



ఆహ్వానిస్తున్నామని చెప్పటం అనేది దారుణమైన పరిస్థితి అన్నారు. వైకాపా కార్యకర్తలంటే దిగజారి సంఘాన్ని తాకట్టుపెట్టి విజయవాడలో సమావేశం ఏర్పాటుచేశారని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఏరకమైన చర్యలు జరగలేదనేది సభావేదికగా అందరూ గమనించటం జరిగిందన్నారు. వచ్చిన ఉద్యోగుల్లో ఏ ఒక్కరూ కూడ సంతృప్తిగా లేరనేది వాస్తవం అన్నారు. సిఎం తన ప్రసంగంలో చంద్రబాబుపై అబద్ధపు విమర్శలుచేయటంతోనే సరిపోయిం దన్నారు. జగన్‌రెడ్డి ఉద్యోగుల డబ్బు రూ.840 కోట్లు దొంగిలించారని కేంద్రమంత్రే చెప్పా రన్నారు. ఉద్యోగుల అనుమతి తీసుకోకండడా సిఎం వారిని ఉద్ధరించారని చెప్పటం పచ్చిమోసం కాదా అనిప్రశ్నించారు. విశాఖలో ప్రభుత్వ భూములు, కార్యాలయాలు తాకట్టుపెట్టి రూ.25వేల కోట్లు అప్పులు చేశారని, విద్యుత్ ఉద్యోగుల ఫండ్స్ రూ.12 వేల కోట్లను ఎపి బేవరేజెస్ కార్పొరేషన్‌కు మళ్లించారని అన్నారు. ఉద్యోగులతో చెప్పకుండా సెబీ అనుమతి లేకుండానే జగన్‌రెడ్డి ఈపనిచేశారన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సొమ్ముకాజేశారని, రెక్కాడితేగానీ డొక్కాడని భవన నిర్మాణ కార్మికుల సొమ్ము రూ.1200 కోట్లు స్వాహా చేశారని ధ్వజమెత్తారు.. ఈ విధంగా నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి చేయని ఆర్థిక అరాచకం లేదన్నారు. సిఎం స్థానంలో ఉండి నిస్సిగ్గుగా నిర్భయంగా అబద్ధాలు చెప్పటం జగన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు.

తన ప్రభుత్వం ప్రతినెలా ఠంచనుగా ఒకటోతేదీన రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ జీతాలు ఇచ్చినట్టు జగన్‌రెడ్డి నిరూపించగలరా? అని ప్రశ్నించారు. 2019 ఫిబ్రవరి, 2023 ఫిబ్రవరిలో జీతాలు, పెన్షన్ల చెల్లింపుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయగలరా అని సవాల్ విసిరారు. సిఎం ఎన్ని అబద్ధాలు చెప్పినా,

ఎంత దుష్ప్రచారం చేసినా ఉద్యోగులు తెదేపాని ఆదరిస్తున్నారని అనటానికి మూడు ఎమ్మెల్సీల గెలుపే నిదర్శనమన్నారు.

ఫిబ్రవరి 2019లో ఉద్యోగుల శాలరీ బిల్లు ఎంతో, 2023 ఫిబ్రవరికి ఎంత ఉందో తక్షణమే సిఎం శ్వేతపత్రం విడుదల చేయాలని అశోక్‌బాబు డిమాండ్ చేశారు.

# రైల్వే డీజిల్ షెడ్డు ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడి బకాయిల చెల్లింపు

## - కుటుంబ సభ్యుల సూచన మేరకు ఉద్యోగ అవకాశం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్ ఆదేశాల మేరకు స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులో ఆదివారం జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన డి.శాంతారాం భార్య యం.కల్పనాబాయికు రైల్వే యాజమాన్యం రూ.37.37 లక్షల రూపాయలు బకాయిలను చెల్లించింది. స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులోని యాంత్రిక విభాగంలో టెక్నీషియన్-1గా పనిచేస్తున్న శాంతారాం, ఆదివారం ఉదయం ఆకస్మికంగా జరిగిన దుర్ఘటనలో అకాల మరణం గావించిన విషయం విధితమే. దీంతో బాధిత కార్మికుడి కుటుంబానికి రైల్వే శాఖ మ ంత్రి అందాల్సిన పరిహారాలను తక్షణం అందజేయాలని డీఆర్ఎం మనీష్ అగర్వాల్ సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించడంతో సీనియర్ డీఎంఇ మంగాచార్యులు, సీనియర్ డీపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డీఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబులు సవాలుగా తీసుకుని తమ తమ మెకానికల్ (డీజిల్) పర్సనల్; అకౌంట్స్, విభాగాల సంబంధిత అధికారులు, సీనియర్‌సబార్డినేట్లు సిబ్బంది సమన్వయంతో నిబద్ధతతో పని చేసి సోమవారం సాయంత్రం మృతుడి భార్య కల్పనా బాయికు రూ.37లక్షల, 37వేల, 200లు బకాయిలను, పిపిఓ పెన్షన్, తదితర పత్రాలను డిపిఓ సెల్వకుమార్ పర్సనల్ బ్రాంచి సిబ ంది బాధిత కుటుంబం నివాసానికి వెళ్లి అందజేశారు. కుటుంబ సభ్యులతో ఒకరి పేరును సూచిస్తే, వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా రైల్వే యాజమాన్యం బాధిత కుటుబానికి తెలియజేసింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం డీజిల్ షెడ్‌లో శాంతారాం మృతికి సంతాప సూచికగా సీనియర్ డీఎంఇ మంగాచార్యులు, ఎడిఎంఇ నవీన్‌కుమార్, పలువురు అధికారులు,సీనియర్ సబార్డినెట్లు, వందలాది మంది రైల్వే కార్మికులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ధర్మాల్లోకంతా సనాతన హైందవ ధర్మం గొప్పదని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. సనాతన హైందవ ధర్మప్రచారానికి టిటిడి పెద్దపీట వేస్తున్నదన్నారు. టిటిడి సౌజన్యంతో హానుమాన్‌దీక్షపీఠం ఆధ్వర్యంలో కోటిహనుమాన్ చాలీసా

# హనుమాన్‌చాలీసా పారాయణ మహాయజ్ఞం రథయాత్ర

పారాయణ మహాయజ్ఞం ప్రచార రథాలు ఆంధ్ర, తెలంగాణా,తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో 2024 జనవరి 20వ తేదీ వరకు విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

తిరుమలలో 2024 జనవరి 21న కోటిహనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు జెఇఒ తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం స్టేడియంలో కోటిహనుమాన్‌చాలీసా మహాయజ్ఞం రథయాత్ర ప్రారంభమైంది.

# సిద్దిపేటలో హరీష్‌రావును ఓడిస్తా !

## మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** మెదక్‌లో మంత్రి హరీష్‌రావు పెత్తనం ఏంటని,అక్కడ అభివృద్ధిని అడ్డుకున్నది ఆయనేనని,రానున్న ఎన్నికల్లో సిద్దిపేటలో హరీష్‌రావును ఓడిస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. జరగనున్న తెలంగాణా ఎన్నికల్లో అధికంగా కెసిఆర్ తన కుటుంబంలోని వారికే అధిక టిక్కెట్లు కేటాయించారని, హరీష్‌రావును ఓడించడమే తన ధ్యేయంఅని, ఆయన అడ్రస్ గల్లంతుచేస్తానని విరుచుకుపడ్డారు. మళ్ళీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి తాను, మెదక్ నుండి తన కుమారుడు రోహిత్ పోటీచేస్తామని వెల్లడించారు. హరీష్‌రావు గతం గుర్తుకు తెచ్చుకోవాలని, ఆయన తన నియోజకవర్గాన్ని వదిలేసి మా జిల్లాలో పెత్తనం చేయడంపై ఆగ్రహంవ్యక్తం చేశారు. సిద్దిపేటలో హరీష్‌ను ఓడిస్తానని శపథం పూనారు. హరీష్‌రావు లక్షలకోట్లు ఎలా సంపాదించాడని మైనంపల్లి విమర్శించారు. నేను బిఆర్ఎస్‌లోనే ఉన్నానని తిరుమలలో హాట్‌టాఫిక్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయన హరీష్‌రావు, సిఎం కెసిఆర్‌పై హాట్‌టాఫిక్‌గా వ్యాఖ్యలు చేశారు.

# గరుడునిపై మలయప్ప కటాక్షం - భక్తులకు మహద్భాగ్యం

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసం సోమవారం ఉదయం గరుడపంచమివేళ ఏడుకొండల దేవుడు తనకెంతో ఇష్టమైన గరుడుని అధిరోహించి భక్తులను కటాక్షించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న అనంతరం మలయప్పస్వామిని విశేష ఆభరణాల అలంకృతుడ్నిచేసిన అర్చకులు వాహనమండపం వద్ద గరుడవాహనంపై కొలువుదీర్చారు. అక్కడ వేదమంత్రోచ్చరణలతో కర్పూర హారతులిచ్చి వాహనం మెల్లగా కదిలించారు. భక్తులు గోవింద నామ్మసరణల మధ్య గరుడవాహనం కదలడంతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# మొదటిఘాట్‌లో రెయిలింగ్‌ను ఢీకొన్న టెంపోట్రావలర్

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుమల నుండి తిరుపతికి దిగివెళుతున్న టెంపోట్రావలర్ వాహనం 13వ మలుపువద్ద అదుపుతప్పింది. రెయిలింగ్‌ను ఢీ కొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు తమిళనాడు వాసులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు స్తంభించాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్‌సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని వాహనాన్ని తరలించడంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు.






# రుణమాఫీ, రెన్యువల్స్‌పై టాస్క్ ఫోర్స్‌కమిటీ ఏర్పాటు

## రైతులకు లభం కలిగేలా సహకరించాలి

### బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త :** రుణమాఫీ, రెన్యువల్స్ తీరును పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు అన్నారు. ఇందులో బ్యాంకింగ్, వ్యవసాయ, ఆర్థిక రంగాలకు చెందిన వారు ఉంటారని చెప్పారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రుణ మాఫీ సొమ్ము వెళ్లాల్సింది బ్యాంకు ఖాతాల్లోకి కాదని, రైతుల చేతుల్లోకి అని. రెండు సార్లు రైతు రుణ మాఫీ చేసిన ఘనత దేశంలోనే ఒక్క తెలంగాణ రాష్ట్రానిదేనని స్పషం చేశారు. రైతు సంక్షేమం, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ రుణ మాఫీ చేస్తున్నారన్నారు. రుణ మాఫీ ప్రక్రియ వేగంగా జరిగేలా రైతులకు లాభం చేకూరేలా బ్యాంకులు సహకరించాలని సూచించారు. దేశంలో ఇతర రాష్ట్రాలు రుణ మాఫీ చేసినా అనేక పరిమితులు విధించాయని చెప్పారు. కానీ తెలంగాణలో ఎలాంటి నిబంధనలు లేకుండా రుణ మాఫీ అలు చేసిన ఏకైక సీఎం అని వ్యాఖ్యానించారు. మొదటి దఫాలో 35 లక్షల మందికి 16,144 కోట్ల రూపాయలు, ఈ సారి ఇప్పటి వరకూ 99,999 రూపాయల రుణాలు కలిగిన 16.66 లక్షల మంది రైతులకు 8,098 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. కొందరు రైతులకు బ్యాంకుల్లో ఇతర రుణాలు ఉన్నాయని, వాటికి రుణ మాఫీ సొమ్మును జమ చేయకుండా రైతులకు నేరుగా అందించాలని బ్యాంకులకు స్పష్టం చేశారు.వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు వాటిలో జమ అయ్యేలా చూడాలన్నారు. రుణ మాఫీని విడతల వారీగా కాకుండా నెల రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయమంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ దేబాశిష్‌మిత్రా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ రుణాల కింద రూ.17,315 కోట్ల పంపిణీ**

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు గాను లక్ష్యాల్లో 35 శాతం చొప్పున 17,315 కోట్ల రూపాయల మేర రుణాలు పంపిణీ చేసినట్లు ఎస్ఎల్‌బిసి నివేదికలో తెలిపింది. మైక్రో, చిన్న, మధ్యతరగతి వర్గాల వారికి 81 శాతం మేర 44,068 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణాలకు 880 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 70 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం కింద 16.48 శాతం మేర 1,662 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కింద 10,140 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, 9,266 కోట్ల రూపాయలను విడుదల చేశారు.

# ఓరుగల్లులో హీటెక్కిన రాజకీయం

ఉద్యమకారులు తమకు ఈ సారి సీఎం కేసిఆర్ అవకాశం ఇస్తారని భావించిన ఆశావాహులకు మూడోసారి సైతం బంగపాటు తప్పలేదు.

**ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం**

## సిట్టింగులకు మళ్లీ ఛాన్స్

## స్టేషన్‌ఘన్‌పూర్ రాజయ్యకు మొండిచేయి.. కడియంకు ఛాన్స్

## జనగామ అభ్యర్థిత్వంపై వీడని పీటముడి

## ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంఖారావం

**ప్రభాతవార్త- హన్మకొండ:** ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొంతకాలంగా ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. ఎప్పుడెప్పుడా అభ్యర్థులను ప్రకటిస్తారు అని టెన్షన్ పడ్డ ఎమ్మెల్యేలకు గులాభి అధినేత సీఎం కేసిఆర్ సోమవారం ప్రగతి భవన్‌లో ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో తమ పేర్లు రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఊపిరిపీల్చుకున్నారు. కాగా బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం హీటెక్కింది. స్వల్ప మార్పు మినహా సిట్టింగులకే అధినేత సీఎం కేసిఆర్ మళ్లీ ఛాన్స్ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు బదులుగా ప్రస్తుత ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కడియం శ్రీహరికి ఛాన్స్ ఇచ్చారు. జనగామ అభ్యర్థిత్వాన్ని సీఎం కేసిఆర్ పెండింగ్‌లో పెట్టారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో 11మంది అభ్యర్థులను సీఎం కేసిఆర్ ఖరారు చేయగా జనగామ, జనగామ అభ్యర్థిత్వంపై మరో నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని సీఎం కేసిఆర్ తెలుపడంతో జనగామ అభ్యర్థిత్వంపై ఉత్కంఠత నెలకొంది. ములుగు నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు చెక్‌పెట్టడానికి అదే ఆదివాసి సామాజికి వర్గానికి చెందిన బడె నాగజ్యోతిని ములుగు అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించారు. కాగా ఓరుగల్లులో మళ్లీ ఛాన్స్ దక్కించుకున్న ఎమ్మెల్యే అనుచరులు, గులాభిపార్టీ శ్రేణులు వారి నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయాల్లో బాణాసంచా కల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. కాగా పార్టీ మొదటి నుంచి పనిచేసిన

ఛారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన హైదరాబాద్ రాజదాని తర్వాత రెండో రాజదానిగా పిలువబడే ఓరుగల్లు నుండే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం మూరించనున్నట్లు అక్టోబర్ 16న ఓరుగల్లులో భారీర్యాలీ, భారీబహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ భారీ బహిరంగ సభలోనే గులాభి అధినేత సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని

సోమవారం అభ్యర్థుల ప్రకటణ తర్వాత చెప్పడంతో రాజకీయంగా ఓరుగల్లుకు సీఎం కేసిఆర్ ప్రధాన్యాత ఇచ్చారని ఓరుగల్లు గులాభిశ్రేణులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

# బిగ్ సి మూడో దశాబ్దంలోనూ అగ్రస్థానమే

● సంస్థ ఫౌండర్ సిఎండి బాలుచౌదరి

**హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త :** బిగ్ సి మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానమేనని ఆ సంస్థ పౌండర్ సిఎండి యం బాలుచౌదరి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ 2002లో విజయవాడలో తన తొలి స్టోర్‌కు శ్రీకారం చుట్టామన్నారు. అప్పటి మొబైల్ మార్కెట్ స్థాయి కేవలం 2 శాతం మాత్రమేనని, అయినా బిగ్ సి వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలను అందించేందుకే అంకితమైందని చెప్పారు. మొబైల్ ఫోన్‌ను కొనుగోలు చేయకముందే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, ఉపయోగించే విధానాన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంచడం ద్వారా మొబైల్ ఫోన్ల అమ్మకాల్లో బిగ్ సి ఉన్నతమైన ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. రెండు దశాబ్దాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు.ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 2,500 నుండి రెండేళ్లలో 4 వేలకు చేరుతుందని చెప్పారు. 20 సంవత్సరాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 250కు పై చిలుకు స్టోర్‌లను నెలకొల్పి అద్భుతమైన అమ్మకాలతో 5 కోట్ల మంది వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలతో నేడు బిగ్ సి చరిత్ర సృష్టిస్తోందని, రాబోయే రెండేళ్లలో 4 టైయర్, 5 టైయర్‌కు చెందిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో మరో 150 స్టోర్లను ప్రారంభించేందుకు సన్నద్ధమైందని వివరించారు. 2022-23లో బిగ్ సి టర్నోవర్ 1,000 కోట్ల రూపాయలుగా ఉందని, దీన్ని ప్రస్తుత ఆర్థి సంవత్సరంలో 1,500 కోట్ల రూపాయలకు పెంచే విధంగా పనిచేస్తున్నామని తెలిపారు. 2006 నుండి బ్రాండ్ అంబాసిడర్ల కాన్సెప్ట్‌ను నియమించుకుంటున్నామని, ఒక రిటైల్ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ ను నియమించుకోవడం భారత్‌లో అదే తొలిసారి అని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బిగ్ సి తన విస్తారమైన నెట్ వర్క్ ద్వారా కేవలం వారు కోరిన మొబైల్‌ను 90 నిముషాల్లో అందచేస్తున్నామని చెప్పారు. టెలికం రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మొబైల్స్ తయారీ సంస్థలతో కలిసి కష్టమర్లకు అధునిక మోడళ్లను అందిస్తున్నామని ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వై స్వప్నకుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో 5 జీ కొత్త రికార్డులు నమోదు చేయనుందని, అఫ్‌లైన్ వాటా ఏకంగా 65 శాతానికి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఎసి, స్మార్ట్ వాచీలు వంటి వాటికి సంబంధించిన విక్రయాలు పుంజుకున్నాయని తెలిపారు. బిగ్ సి బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు మహేశ్‌బాబుతో కలిసి ప్రముఖ మొబైల్ కంపెనీ సామ్‌సంగ్ నూతంగా తయారు చేసిన శాంసంగ్ గెలాక్సి జెడ్ ఫోల్డ్5, శాంసంగ్ గెలాక్సి జెడ్ ఫ్లిప్5ను నేడు అవిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. వీటిని బిగ్ సి అన్ని షో రూంలలో అందుబాటులో ఉంచామని, ఈ సంచలన మొబైల్స్ కొనుగోలుపై 23 వేల రూపాయల ప్రయోజనాలు కలవని వెల్లడించారు.






## తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం

### విదేశాంగమంత్రి జైశంకర్‌చేత ప్రమాణం చేయించిన జగ్‌దీప్‌ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రాజ్యసభసభ్యులుగా ఎన్నికైన తొమ్మిదిమంది ప్రతినిధుల చేత సోమవారం రాజ్యసభలో ఛైర్మన్ జగ్‌దీప్‌థంకర్ ప్రమాణం చేయించారు. విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్‌కూడా వీరిలో ఉన్నారు. రాజ్యసబ సభ్యులుగా జైశంకర్‌తోపాటు బిజెపి సభ్యులు బాబుభాయ్ జేసంగ్‌భాయ్ దేశాయి గుజరాత్‌ఋంచి, ఇక్కడినుంచే మరో ఇద్దరు కూడా రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. కేసరిదేవ్‌సింగ్ దిగ్విజయ్ సింగ్‌ఝాలాల కూడా గుజరాత్ నుంచే ఎన్నికయ్యారు. పశ్చిమబెంగాల్‌నుంచి నాగేంద్రరాయ్, టిఎంసి ఎంపిలు డెరెక్‌ఓబ్రెయిన్, డోలసేన్, సుఖేందుశేఖర్‌రాయ్, ప్రకాష్‌చిక్, బరైక్, సమీరుల్ ఇస్లామ్ తదితరులు ప్రమాణస్వీకారంచేసారు. ఈసారి రాజ్యసభ సభ్యుల్లో ఏకంగా బెంగాల్‌నుంచే ఎక్కువ మంది వచ్చారు. మొత్తం ఐదుగురు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేసారు.

# నిత్యాసవరాల కోసం కుకీలు రెండు హైవేల దిగ్బంధం

**ఇంపాల్, ఆగస్టు 21:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఒక గిరిజన సంఘం రరెండు జాతీయ రహదారులను స్తంభింపచేసింది. ఇంపాల్‌లోయలో కుకీ తెగను టార్గెట్‌చేస్తూమెయిటీలు చేస్తున్న దారుణ మారణకాండకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరుతూ ఈ నిరవధిక స్తంభన కొనసాగించారు. కేబినెట్ ఆమోదం ఉన్నప్పటిక ఈమణిపూర్‌లో నేడు జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు జరగలేదు. కమిటీ ఆన్ ట్రైబల్ యునిటి సిఒటియు రెండునేషనల్ హైవేలను స్తంభింపచేసాయి.

అలాగే రాష్ట్రంలో ఉన్న కీలక మైన 37 మార్గాల్లోకూడా రోకోనిర్వహించారు. మణిపూర్‌నుంచి నాగాలాండ్‌కు వెళ్లే స్వల్ప వ్యవధిరూటు, ఎన్‌హెచ్37 అస్సాంనుంచి రాష్ట్రంలోకి వచ్చే సుదూరరూట్‌నుకూడా బంద్‌చేసారు. కుకీ మెజార్టీ ఉన్న కాంగ్‌పోక్పి జిల్లామీదుగానే ఇంపాల్‌లోయలోకి వెళతాయి.అయితే వాహనాల రాకపోకలకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 163 వాహనాలు ఎన్‌హెచ్2పై నిత్యావసర ఉత్పత్తులతో నిలిచిపోయాయి. వీటన్నింటినీ అక్కడినుంచి వదిలారు. వాహనాలకు దారిపొడవునా సెక్యూరిటీకాన్వాయ్‌కూడా ఏర్పాటుచేసామన్నారు.

కుకీ మెజార్టీ ఉన్న గిరిజన ప్రాంతాలకు నిత్యాసవర వస్తువుల సరఫరా నిరాఘాటంగా జరిపించాలనంటూ సిఒటియు మూడురోజుల డెడ్‌లైన్‌విధించింది. లేనిపక్షంలో రెండు హైవేలను స్తంభింపచేస్తామని ఈనెల 17వ తేదీ ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చింది. ఇంపాల్‌నుంచి గిరిజన ప్రాంతాలకు సరఫరాను నిలిపివేసారని, కాంగ్‌పోక్పి, చురచందాపూర్, తేంగ్‌ణౌపాల్ జిల్లాలకు నిలిపివేసారని మైయిటీ అల్లరిమూకలు వీటినినిలిపివేసినట్లు తెలిపారు. అందువల్లనే హైవేలను స్తంభింపచేయాల్సి వచ్చిందని ప్రభుత్వం మెయిటీల బ్లాకేడ్‌ను విడిపించడంలో విఫలం అయిందని అందువల్లనే రెండు హైవేలు స్తంభింపచేసామని కుకీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఏది ఎలా ఉన్నా ఈ ఉద్రిక్తతలతో మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు కూడా జరగలేదు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

**శంషాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో 20లక్షల రూపాయల విలువైన బంగారాన్ని అక్రమంగా తరలిస్తుండగా కస్ట మ్స్ అధికారులు స్వాధీనం చేసు కున్నారు. షార్జా నుండి ఇండిగో విమానంలో వస్తున్న ప్రయాణికుడిని అధికా రు లు ఎయిర్‌పోర్టులో తనిఖీ చేయగా అతని వద్ద 397 గ్రాముల బంగారాన్ని అక్రమం గా తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 20లక్షల 59వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

# బిఆర్ఎస్ టిక్కెట్ల కేటాయింపులో బిసిలకు అన్యాయం : జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో బిసిలకు అన్యాయం జరిగిందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈమేరకు సోమవారం బిసిభవన్‌లో ఆయన మాట్లాడుతూ 60శాతం ఉన్న బిసిలకు కేవలం 20శాతం కేటాయించి ఐదుశాతం ఉన్న రెడ్లకు 33శాతం, అరశాతం ఉన్న వెలమలకు 16శాతం టికెట్లు కేటాయించి మరోసారి బిఆర్ఎస్ బిసి ద్రోహులపార్టీగా నిలిచిందన్నారు. సిట్టింగ్‌లకు సీట్లు ఇచ్చి అగ్రకులాల పాలనను కెసిఆర్ శాశ్వతం చేయలని చూస్తున్నారని మండిపడ్డారు.



రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ డా.ఎన్.సుధాకర్‌రావు

# సిద్దిపేటలో హరీశ్ అడ్రస్ గల్లంతుచేస్తా

## మా ఇద్దరికీ టిక్కెట్లు ఇస్తేనే పోటీ

## లేకుంటే స్వతంత్రంగా బరిలోకి

### మంత్రి హరీశ్‌రావుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఝలక్

**హైదరాబాద్(అల్వాల్), ఆగస్టు 21, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావుపై మండిపడ్డారు. కుమారుడికి మెదక్ అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరికి టిక్కెట్లు ఇస్తేనే పోటీ చేస్తామని లేకుంటే స్వతంత్రులుగా బరిలో ఉంటామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సోమవారం అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మైనంపల్లి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తిరుమల శ్రీవారి సందర్శన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హరీశ్‌రావు వలనే ఇప్పటివరకు మెదక్ అభివృద్ధి చెందలేదని ఆ ప్రాంతం తన జాగీరుగా ఆయన వ్యవహరిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట నుంచి తాను స్వయంగా బరిలోకి దిగుతానని, మంత్రి హరీశ్ అడ్రస్ గల్లంతు చేస్తానన్నారు. ఉద్యమానికి ముందు నీ పరిస్థితి ఏమిటో గుర్తించాలని నేడు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తన కుమారుడు మైనంపల్లి రోహిత్ సొంత డబ్బు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నియోజకవర్గంలో సేవ చేశాడని వివరించారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా మైనంపల్లిని అధిష్ఠానం ప్రకటించింది. రెండోసారి టిక్కెట్ లభించడంపై స్థానిక పార్టీ నేతలు సంబురాలులో ఉండగా తమ నాయకుడు వ్యాఖ్యలు వారిని కలవరానికి గురి చేశాయి. మల్కాజిగిరి బిఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

# నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లకు తుదిగడువు

## 26న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. వీరికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దరఖాస్తు చేసుకున్న వారికి గత శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. ఇప్పటికే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. నేటితో ఆప్షన్ల ప్రక్రియ ముగియనుంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .. ఈ నెల 27 నుంచి 29 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం 45 కోర్సుల్లో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు.

# అకౌంట్స్ ఆఫీసర్స్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల

## 23 - 25 వరకు అభ్యంతరాలు స్వీకరణ: టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం ఈ నెల 8న పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 32-20222 ను డిసెంబర్ 31, 2022లో జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను ఇప్పటికే కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రెస్పాన్స్ షీట్స్‌ను సెప్టెంబర్ 20 వరకు అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని తెలిపిన టీఎస్‌పీఎస్సీ ఆ తరువాత అందుబాటులో ఉండవని ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రాథమిక కీని విడుదల చేసిన నేపథ్యంలో.. ప్రాథమ కీపై అభ్యర్థుల నుంచి ఈ నెల 23 నుంచి 25 సాయంత్రం 5 గంటలవరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

# నేడు సిపిజిఇటి-2023 ఫలితాలు

## ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్‌పీజీఎంట్రన్స్ ఎగ్జామ్(సీపీజీఈటీ)-2023 ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొంటారు. రాష్ట్ర యూనివర్సిటీలైన ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. పరీక్షలకు 69,377 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 60,443 మంది హాజరయ్యారు. కామన పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి జులై 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

# రెండో ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

## సిఎం కెసిఆర్‌కు సిపిఐ కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు కూనంనేని సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 6 రోజుల నుంచి 5,500 మంది సెకండ్ ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలుల వంటి వివిధ పేర్లతో పిలవబడుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని, వీరందరూ గగత 16 సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. వీరు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని దేశంలోని అనేక రాష్ట్రాల్లో వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడం, ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామ్ ద్వారా కొత్తగా పోస్టులను సృష్టించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని లేఖలో గుర్తుచేశారు. తెలంగాణలో కూడా తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయని ఆశతో సెకండ్ ఏఎన్ఎంలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎంతోమంది ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసిన తమరు సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## యాదాద్రీశుడి బంగారు విమాన నిర్మాణానికి

# ఐదు కిలోల పసిడి విరాళం

### ● విరాళం సమర్పించిన త్రిదండి చినజీయర్‌స్వామి



బాలాలయం ప్రదేశంలో భూమిపూజ చేస్తున్న చినజీయర్‌స్వామి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన నిర్మాణానికై శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి తరుపున 5 కేజీల బంగారాన్ని విరాళంగా సమర్పించారు. ముందుగా చిన జీయర్‌స్వామి, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, మైహోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావులు శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో చినజీయర్ స్వామి మాట్లాడుతూ .. యాదాద్రి దేవస్థాన నిర్మాణ సమయంలో బంగారు విమాన నిర్మాణార్థం 1 కేజీ బంగారు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, కానీ స్వామి వారికి బంగారాన్ని సమర్పించడం ఆలస్యం అయ్యింది కావున స్వామి వారికి వడ్డీతో సహా ఒక కేజీకు మరో 4 కేజీలు జోడించి 5 కేజీల బంగారాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ 5 కేజీల బంగారం మై హోం ఇండస్ట్రీస్ తరుపున 2 కేజీల బంగారం సహకరించగా, మై హోమ్ కన్స్ట్రక్షన్ తరుపున మూడు కేజీలు సహకరించారని, మొత్తం 5 కేజీల బంగారాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారికు సమర్పించడం జరిగిందని అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన పునఃనిర్మాణాన్ని ఇంత చక్కగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు మంగళ శాసనములు తెలుపుతున్నామని అన్నారు. ప్రతి గ్రామాలలో దేవస్థానాలు నిర్మించడం వలన అసలు శ్రీస్వామి వారి జన్మప్రదేశం యొక్క దేవస్థాన ప్రాశస్త్యం తగ్గుతున్న వేళ .. ప్రాచీన శిల్ప ప్రచాణాన్ని కళ్ళకు కట్టే విధంగా నిర్మింపచేయడానికి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మరొక్కసారి మంగళశాసనములు తెలుపుతున్నామని, అదేవిధంగా ఇతర భక్తులు కూడా బంగారు విమాన నిర్మాణానికి వారు ప్రకటించిన బంగారాన్ని సమర్పించాల్సిందిగా కోరారు. అదేవిధంగా శ్రీ స్వామి వారి బాలాలయం యొక్క ప్రదేశంలో కళ్యాణమండపం, సంగీత్ భవనం నిర్మాణం తలపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాలయం ఉన్న ప్రదేశంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం నమ్మొద్దు

## కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లపై మంత్రి హరీశ్‌రావు నాతో మాట్లాడలేదు

### పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు మరోసారి వార్తల్లోకి వచ్చారు. కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లు చేయవద్దని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తనకు సూచించలేదని డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంత్రి తనకు ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నట్టుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం కొత్తగూడెంలోనే ఉన్నానని.. అక్కడి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు గడప గడపకు గడల కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి పేరు రావడంతో గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ప్రజలు, మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా కొత్తగూడెంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని స్పష్టం చేసిన శ్రీనివాసరావు సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తామని చెప్పారు.

# మద్యం అమ్మకాల్లో తెలంగాణది మొదటి స్థానం

### ● మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో రాష్ట్రం కలకల
### ● బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశంలో తెలంగాణ రాష్ట్రం మద్యం అమ్మకాలలో మొదటి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో కలకలలాడు తుందని హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటెల రాజేందర్ ఎద్దేవాచేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజే శ్వరరావు తలపెట్టిన ఇంటింటికి బిజెపి పాదయాత్రలో భాగంగా 50రోజులకు చేరడంతో సోమవారం ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన డబుల్‌బెడ్ ఇండ్లు, ఫించన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫల మైందని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నరేంద్రమోడీ సహకారంతో డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం చేయించి, ఫించన్లను అందజేస్తామని తెలిపారు.
అదేవిధంగా వైద్యంలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా అందించేదిశగా బిజెపికృషి చేస్తుందని, విద్యలో సైతం నాణ్యతకు ప్రాముఖ్యతను ఇస్తామన్నారు. ఎల్లమ్మబండలోని సర్వే నెంబర్ 57లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ అయ్యేలాచేసి అందులో శ్మశానవాటికను సైతం తమ స్వలాభాలకు వాడు కుంటున్న ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
కూకట్‌పల్లి ప్రాంతంలో సీనియర్ నాయకుడైన దివంగతనేత వద్దేపల్లి నర్సింగరావు కుమారుడు వద్దేపల్లి రాజేశ్వరరావు 50 రోజులుగా బిజెపి భరోసాయాత్ర చేపట్టడం అభి నందనీయమన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటువేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాయినేని సూర్య ప్రకాశ్‌రావు, అద్వానీ సూర్యారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

# మైనార్టీల జీవనోపాధులు పెంపొందిస్తాం

### ● డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ షబ్బీర్‌అలి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అయితే బిఆర్ఎస్ 12శాతం రిజర్వేషన్ చేస్తామని ఆచరించలేదని మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చైర్మన్ షబ్బీర్ అలి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మైనార్టీ డిక్లరేషన్ అంశంలో చైర్మన్ షబీబర్ అలి నేతృత్వంలో సమావేశం జరిగింది. ఏఐసిసి పరిశీలకులు రాష్ట్ర ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ మైనార్టీ చైర్మన్ సోహైల్ పాల్గొన్నారు. ముస్లిం డెవలప్మెంట్ వక్ఫ్‌బోర్డు భూములు పరిరక్షణ వంటి అంశాలపై విధానలు రూపకల్పన చేస్తామని షబ్బీర్ తెలిపారు. మైనార్టీల కోసం కెసిఆర్ ఏవమీ చేయలేదని ఆయన ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనకు ఈ బాధ్యతలు ఇచ్చారని ధన్యవాదాలు షబ్బీర్ తెలిపారు.

**కెసిఆర్ చరిత్రలో పొరపాటు చేస్తున్నారు**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చరిత్రలో ఓ పొరపాటు చేస్తున్నారని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితం అక్కడే కామారెడ్డి గడ్డపై ముగించుకోవాలని కెసిఆర్ అనుకుంటున్నారని షబ్బీర్ అలి అన్నారు. పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మొదలై సిఎంగా అభివృద్ధి చెందిన కెసిఆర్ మళ్ళీ పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మారే తీర్పు కామారెడ్డి ప్రజలు ఇస్తారు మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ నిధులు ఇవ్వలేదు ఒక్కరి ఉపాధి కల్పించబడలేదు. మైనార్టీసబ్‌ప్లాన్ నిధులు కేటాయించలేదు. కామారెడ్డికి లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తా అని గత ఎన్నికల్లో కెసిఆర్ హామి ఇచ్చారు ఎక్కడ ఇచ్చారో చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణహిత చేవెళ్ళ నుంచి కామారెడ్డికి నీరు తీసుకొచ్చేందుకు వైఎస్ ప్రయత్నం చేశారని ఆప్రాజెక్టును నిలిపివేసిన ఘనుడు కెసిఆర్ అని ఆయన అన్నారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డి లో కూడా సిఎం పోటీచేయడం వ్యక్తులను టార్గెట్ చేయడమేనని అన్నారు. కామారెడ్డి ప్రజలపై తనకు విశ్వాసం ఉందని కెసిఆర్‌ను అక్కడ ప్రజలు ఓడిస్తారని చెప్పారు. కామారెడ్డి అభివృద్ధికి కెసిఆర్ చేసిందేమిలేదని ఉద్ఘాటించారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

### ● రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతులు, నేతల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోసని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ సభ్యులు రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్, దొంతు నర్సింహ్మంరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ షుగర్‌పార్టీ మూపించిన పార్టీకి ఓటు వేయొద్దన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ 2014లో అధికారంలోకి రాగానే 100రోజుల్లో స్వాధీనం చేసుకుని ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. 10 సంవత్సరాల్లో రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. లక్షల టన్నుల చెరుకు క్రసింగ్ సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీని పునరుద్దరించకపోగా కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టనప్పుడే తీవ్రమైన నిరసన వ్యక్తం చేశామన్నారు.

# బాలలతో భిక్షాటన..తాగుబోతు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో బిక్షాటన చేస్తున్న వారిపై వారి వెనకాల వున్న వారిని పట్టుకు నేందుకు పోలీసుల దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. గడచిన నాలుగు రోజులుగా 60 మంది వరకు యాచకులతో పాటు వీరిచే బిక్షాటన చేయిస్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం నాడు ఫిలింనగర్‌లో పసిబాలల చేత వారి తల్లిదండ్రులకు తెలియకుండా యాచక వృత్తిలో దించిన తాగుబోతును కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల అదనపు డిసిపి హనుమంత రావు మీడియాకు వెల్లడించారు. ఫిలింనగర్‌లోని బసవతారక నగర్‌కు చెందిన సూర్యప్రకాష్ (36) ఓ మాజీ ఫోటోగ్రాఫర్. ఇతను ఓ తాగుబోతు. తన వ్యసనాల కోసం అతను ఫిలింనగర్‌కు చెందిన ఐదుగురు బాలురచేత బిక్షాటన చేయించ సాగాడు. ఇందుకోసం వారిని వీలువున్న సమయంలో బస్ స్టాప్‌లలో ముఖాలకు ముసుగులు ధరింపచేసి, చేతిలో తాళం వేసిన ఓ చిన్నపాటి స్టీల్ బాక్స్‌ను ఇచ్చాడు. ఈ బాక్స్‌కు క్యూ ఆర్ కోడ్ కూడా ఇచ్చాడు. ఎవరైనా డబ్బులు వస్తే బాక్స్‌లో వేసే విధంగా జాగ్రత్త పడ్డాడు. ఇదే సమయంలో ఎవరైనా ఫోన్ పే చేసినా తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశాడు. ఐదుగురు బాలలను వారి తల్లి దండ్రులకు తెలియకుండా బిక్షాటన చేయించడం ఇతగాడి ప్రత్యేకత. పార్ట్ టైంగా ఈ బాలురు బిక్షాటన చేస్తుండగా ఇందుకుగానూ సూర్యప్రకాష్ వీరికి నిత్యం 50 రూపాయలు ఇచ్చేవాడు. నిత్యం కనీసం వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వచ్చేలా చూసుకునేవాడు. సాయంత్రం నిర్ణీత గడువు ముగియగానే సూర్యప్రకాష్ వచ్చి బాలల వద్ద నుంచి బాక్స్ తీసుకుని అందులోని డబ్బులను తీసుకునేవాడు. ఇలా కొన్ని నెలలుగా ఇతగాడి గోల్‌మాల్ వ్యవహారం సాగుతోంది. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, ఫిలింనగర్ పోలీసులు సోమవారం ఉదయం దాడిచేసి మొదట ఐదుగురు బాలలను, ఆ తరువాత వీరిని ఈ వృత్తిలో దించిన సూ ర్యప్రకాష్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మూడు స్టీల్ బాక్స్‌లతో పాటు అందులోని 640 రూపాయలను, ఒక స్మార్ట్ ఫోన్‌ను కాగా బిక్షాటన చేస్తున్న ఐదుగురు బాలురను సికింద్రాబాద్‌లోని అమన్‌వేదిక స్నేహ ఘర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చగా సూర్యప్రకాష్‌ను తదుపరి విచారణ నిమిత్తం ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.



బాలలచే బిక్షాటన చేయిస్తూ పోలీసులకు పట్టుబడిన తాగుబోతు

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయండి

### ఇసికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ అధికార పార్టీ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ సుధీర్ఘ లేఖను భారత చీఫ్ ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు రాసినారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలు పెరుగుతాయని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంకు అవకాశం కల్పించకుండా ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేవలం బందోబస్తుకు మాత్రమే అవకాశం కల్పించి, అధికార కార్యక్రమాలకు మంత్రులను ఎమ్మెల్యేలను దూరంగా వుంచాలని ఆయన సూచించారు. 119 నియోజకవర్గాలకు గాను 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేసి లిస్టు విడుదల చేసినారని అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రారంభోత్సవాలకు కొత్తపథకాల ప్రకటన చేయకుండా చేయాలని కోరారు.

# పోలీసుల వల్ల గాయపడిన గిరిజన మహిళ లక్ష్మికి డబుల్‌బెడ్ ఇల్లు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసు దాడిలో గాయపడిన లక్ష్మీబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడంతో మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందించి బాధితురాలికి మూడులక్షల రూపాయల నగదు, ఒక డబుల్‌బెడ్ ఇల్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా బాధిత మహిళను ఆదుకోవడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. స్థానిక నాయకుడు చల్లా లక్ష్మారెడ్డి లక్షరూపాయల నగదు ఇచ్చారని ఆయనతోపాటు మరికొంత మంది సుమారు ఐదు లక్షల నగదు జమచేసి బాధితురాలు అందజేశామని ఆయన తెలిపారు. మరొక ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదింటి పెళ్లిని ఘనంగా జరిపేలా చేయాలని మంత్రికి విహెచ్ లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సబితా ఇంద్రారెడ్డి పూనుకోవాలని ఆయన కోరారు. ఈనెల 30న ఆమె కూతురు వివాహం అన్ని పార్టీలు బాధ్యతగా తీసుకొని చేయాలని హన్మంతరావు కోరారు.

# డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్థవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్

### ఫింగర్ ప్రింట్స్, మిస్సింగ్ కేసులు, జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలపై దృష్టి సారించాలి : డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన క్రైం రికార్డు బ్యూరో విభాగాల అర్థ వార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్ సోమవా రం జరిగింది. డిజిపి కార్యాలయం నుంచి ఈ ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. ఆయా జిల్లాలు,



డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్థవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు

కమిషనరేట్లకు చెందిన డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విభాగాల్లో డిసిఆర్‌బి, సిసిఆర్‌బిలు ఎంతో కీలకంగా వు న్నాయని అన్నారు. పోలీసు శాఖలో యూనీఫాం సర్వీస్ విషయంలో అధికారులు, సిబ్బంది రాజీలేకుండా పనిచేయాలని ఆయన కోరారు. పోలీసు శాఖలో కేసుల విషయంలో నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి డిజిపి వివరించారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో మరింత తీవ్రంగా వ్యవహరించాలని ముఖ్యంగా చిన్నతనంలో కనిపించకుండా పోయిన బాలల విషయంలో దర్పన్ సహాయాన్ని తీసుకోవాలని, ఫింగర్ ప్రింట్స్‌కు సంబంధించి మరింత నాణ్యత వచ్చేలా చూడాలని ఆయ న ఆదేశించారు. జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలు, బెయిల్‌పై వచ్చే నేరగాళ్లపై నిరంతరం నిఘా వుంచాలని డిజిపి ఆదేశించారు. ఫింగర్ ప్రింట్స్ విషయంలో మరింత దృష్టి సారించాలని, నేరాలు జరిగిన ప్రాంతంలో లభించే వేలిముద్రలను పాత నేరగాళ్ల వేలిముద్రలతో పోల్చి చూడడాన్ని తీవ్రం చేయాలని ఆయన కోరారు. వేలిముద్రల విభాగం అధికారుల పనితీరు వల్ల అనేక మంది కరుడుగట్టిన నేరగాళ్లు పట్టుబడిన విషయాన్ని డిజిపి ఈ సందర్భంగా ఉదహరించారు. ఇక డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బం ది తమ విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వుండాలని ఆయన కోరారు. కోర్టు కేసులను పర్యవేక్షించే సిబ్బంది మరింత అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ స మావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డి, డిఐజి గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# ఉస్తాద్ భగత్‌సింగ్ సంగతులు

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ తొలిసారి కలిసి ఇండస్ట్రీలో ఆల్‌టైమ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటైన గబ్బర్‌సింగ్‌ను అందించారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మరో స్పెషల్‌మూవీ



ఉస్తాద్ భగత్‌సింగ్‌తో అలరించబోతోంది.. ఈసినిమా మాసీవ్ షెడ్యూల్ సెప్టెంబర్ 5నుంచి ప్రారంభం కానుంది.. ఈ లెంగ్తీ షెడ్యూల్‌లో పవన్‌తోపాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్సులు



కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ లేటెస్ట్ యాక్షన్ మూవీ జవాన్... ఫ్యాన్స్, ప్రేఓకులు ఎంతో అతృతగా సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. స్పైరో రజటోస్, యాన్నిక్ బెన్, క్రెయిన్ మ్యాక్రే, కెనా ఖంఫ్యాడె, సునీల్ రోడ్రిగ్స్, అనల్ అరసు వంటి యాక్షన్ కొరియోగ్రాఫర్స్ జవాన్ సినిమాకు ఫైట్స్ డిజైన్ చేయటం టాక్‌ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారింది. జవాన్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఇవన్నీ కథలో భాగంగా ఉంటూనే ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించనున్నాయి.. ఏకంగా 6గురు అత్యుత్తమ యాక్షన్ మాస్టర్స్ ఈసినిమాకు వర్క్‌చేయటం విశేషం. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు.. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.


**జాతీయ పురస్కారం అందుకున్న కలర్‌ఫోటో, తెల్లవారితే గురువారం చిత్రాల తర్వాత లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించిన చిత్రం బెదరులంక 2012.. కార్తీకేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించారు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి యువరాజ్ సమర్పకులు.. ఈ శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా బెన్నీ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

## 2012లో 21 రోజులు ఏం జరిగింది



నేను పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే..సినిమా లంటే ఆసక్తి, ప్రేమ, ఆరేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశా.. తర్వాత నిర్మాతగా ఎంట్రీ అయ్యా.. ఈచిత్రం కథలో ఫియర్ (భయం) కూడ ఓ పాత్ర పోషిస్తుంది.. అందు కుని బెదురులంక 2012 అని పెట్టాం.. ఓ ఊహాజనిత గ్రామంలో 2012లో 21 రోజులు ఏం జరిగింది. అనేది కథ.. మేం చెప్పాలనుకున్న కథకు 2012 నేపథ్యం అవసరం. కథ వేరుగా ఉం టుంది.. 100 పర్సెంట్ ఫోకస్ అంతా 2012 మీద ఉండదు. కలర్‌ఫోటో సమయం లోనే ఈ కథను ఒకే చేశా.. కార్తికేయతో ఒక్కశాతం కూడ ఇబ్బంది లేదు. ఆయనతో మళ్లీ పనిచేయాలని అనుకుంటున్నా. కార్తీకేయ చాలా ప్రొఫెషనల్. అతనితో మరో సినిమా చేద్దామని అనుకుంటున్నాం.. తనకు నచ్చినట్టు జీవించే పాత్రలో కార్తికేయ కన్పిస్తారు. అతడ్ని సమాజం ప్రశ్నిస్తూ ఉంటుంది. హీరో ప్రేయసి పాత్రలో నేహాశెట్టి కన్పిస్తారు. క్లాక్స్ విజన్ స్క్రీన్ మీదకు రావటానికి ఎక్స్‌పీరియన్స్, టెక్నీషియన్ల అవసరం అన్పించింది. సంగీత దర్శకుడిగా మణిశర్మగారు కాంప్రమైజ్ కాలేదు..తదుపరి ప్రాజెక్టుల విషయానికొస్తే.. మూడు పాజెక్టులు, ఒకే చేశాం.. ఈచిత్రం విడుదల తర్వాత అనౌన్స్ చేస్తాం.

# 'రామన్న యూత్' రిలీజ్ డేట్




అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం రామన్న యూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెర కెక్కుతున్న ఈచిత్రాన్ని ఫైర్ ఫ్లైఆర్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రం సెప్టెం బర్ 15న విడుదల కానుం ది.. తాజాగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను లోక్‌సత్తా వ్యవ స్థాపకుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ విడుదల చేశారు. కార్య క్రమంలో హీరో, దర్శకుడు అజయ్ నవీన్ మాట్లా డుతూ, సెప్టెంబర్ 15న రామన్న యూత్ చిత్రాన్ని ప్రేక్ష కులముందుకు తీసుకు రాబోతున్నట్టు తెలిపారు.

**మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజాగా హీరోగా నటించిన యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.సాక్షివైద్య హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు ఈమూవీని తెరకెక్కించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ నిర్మించిన ఈసినిమా ఆగస్టు 25న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ సాక్షివైద్యతో ఇంటర్వ్యూ విశేషాలు ఆమె మాటల్లోనే..**



## అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను....

ఏజెంట్ సినిమా రిలీజ్ కాకముందే కొన్ని షాట్స్‌ను ప్రవీణ్‌సార్ చూశారు.. ఈసినిమాకు కొత్త హీరోయిన్ అనుకున్నారు. ఐరా పాత్రకు నేను సెట్ అవుతానని అనుకునానరు. అందుకే తీసుకున్నారు. మంత్రిగా నాజర్‌గారి పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆయన పక్కనే కన్పించే నా పాత్ర చాలా బాగుంటుంది. ప్రవీణ్‌గారు సన్నివేశాలను తెరకెక్కించే విధానం, ఎంతో క్రియేటివ్‌గా ఉంటాయి. భిన్న రకాలుగా తీస్తూ ఉంటారు.. ఆయన డైరెక్షన్ అద్భుతంగా ఉంటుంది. వరుణ్‌తేజ్ పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చారు. ఎలా ఉంటారో అని నేను భయపడుతూ ఉండేదాన్ని. కానీ ఆయనే పిలిచేవారు. మాట్లాడేవారు. ఆయనెంతో ఒదిగి ఉండేవారు.. నాకు ఈ ప్రయాణంలో ఆయన ఎంతో సాయం చేశారు. ఇపుడు తెలుగు కొంచెం కొంచెం అర్థం అవుతుంది.. ఏజెంట్ బాగా ఆడకపోయినపుడు కాస్త బాధగా అన్పించింది. నాకు పర్సనల్‌గా ఎలాంటి ఫీలింగ్ అన్పించలేదు. కానీ టీం ఎంతో కష్టపడి పనిచేసింది.. అంత కష్టపడి పనిచేసినా ఫెయిల్ అవ్వటం బాధగా అన్పించింది.. ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ అవుతుంది.. నెక్స్ట్ సాయి ధరమ్‌తేజ్ గారి సినిమాను చేస్తున్నాను. జూలైలో ఖాళీగా ఉండటంతో ప్రైవేట్ ఆల్బమ్ చేశాను.తెలుగులోనూ అలాంటి అవకాశం వస్తే ప్రైవేట్ ఆల్బమ్‌లో నటిస్తాను. సమంత చేసి యశోద లాంటి సినిమాలు వస్తే చేయాలని ఉంది.. ప్రేమకథా చిత్రాలు కూడ చేయాలని ఉంది. ఈసినిమాకు నేను డబ్బింగ్ చెప్పుకున్నాను. నిర్మాతలు బాపినీడు, బివిఎస్‌ఎన్‌ప్రసాద్‌గార్లు చాలా మంచి వారు.. బాపిగారు ఎపుడూ సెట్స్‌మీదకు వచ్చేవారు. అందరినీ పలకరించేవారు. అందరి బాగోగులు చూసుకునేవారు.. అలాంటి నిర్మాతలు ఉండటం చాలా అరుదు. తెలుగు ప్రేక్షకులు నన్ను చాలా ప్రేమిస్తున్నారు. తెలుగుభాషను నేర్చుకుని అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను. నాకు తెలుగులో అల్లు అర్జున్ అంటే ఇష్టం. రామ్‌చరణ్‌గారు నటించిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుచూశా.. మా ట్రైలర్‌ను ఆయన రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది..

# 'ఉపేంద్ర గాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. అమీర్‌పేటలోని సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై తొలిసన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు



క్లాప్ ఇచ్చారు.. మరో అతిథి నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత మాట్లా డుతూ,మా స్వస్థలం విశాఖలో మేం నెలకొల్పిన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ఇక హీరోగా నటిస్తున్న మా అబ్బాయితోనే వరుసగా తొమ్మిది సినిమాలు తీయాలని సంకల్పించినట్టు తెలిపారు. ఇప్పటికే నాలుగు నిర్మాణంలో ఉన్నాయన్నారు. కార్యక్రమం లో దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె, హీరో కంచర్ల ఉపేంద్ర,హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# 'పరాక్రమం' ప్రీటీజర్ రిలీజ్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్‌కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించ బోతున్న చిత్రం పరాక్రమం.. ప్రస్తుతానికి ఈచిత్రం ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉంది. .సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో తెలుగు షెడ్యూల్స్‌లో 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేసి వచ్చేఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాగా తాజాగా ఈచిత్రం ప్రీటీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఒక నటుడిగా, దర్శకుడిగా అందరికీ సుపరిచితమే అన్నారు. ఇపుడు బిఎస్‌కె మెయిన్‌స్ట్రీమ్ అనే నా సొంత నిర్మాణ సంస్థ ద్వారా వెండితెరకు రాబోతున్నానని అన్నారు. ఫ్యామిలీ మొత్తం సినిమా హాలుకు తరలివచ్చే కథాంశంతో పరాక్రమం అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రెండు షెడ్యూల్స్‌తో 30రోజుల షూటింగ్ పూర్తవుతుందన్నారు. గొప్ప సంకల్పంతో నేను నిర్మించబోయే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.

# యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ 'వెపన్' టీజర్

ప్రముఖ నటుడు సత్యరాజ్, వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ వెపన్.. మిలియన్ స్టూడియో బ్యానర్‌పై గుహన్ సన్నియప్పన్ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమా టీజర్‌ను మేకర్స్ రీసెంట్‌గా విడుదల చేశారు. టీజర్‌ను చూస్తుంటే



చాలా ఆసక్తికరంగా ఉంది. యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌లో సత్యరాజ్, వసంత్ రవి పాత్రలను నెక్స్ట్ రేంజ్‌లో రూపొందించినట్టు తెలుస్తోంది. నటన పరంగా వీరిద్దరూ తమదైన విలక్షణతను చాటుకునేలా పెర్ఫామెన్స్ అందించారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# హీరో ఆశిష్ కొత్త చిత్రం స్టార్ట్

రౌడీ బాయ్స్ చిత్రంతో హీరోగా తెరంగేట్రం చేసి తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్ హీరో ఆశిష్.. ఇపుడు సెల్ఫిష్ చిత్రంలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈసినిమా 50 శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసినిమాసెట్స్‌పై ఉండగానే, ఆశిష్ మూడో చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది.. రొమాంటిక్ హారర్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కనుంది. ఈ ఏడాది



దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో బలగం మూవీని అందించిన యంగ్ ప్రొడ్యూసర్లు హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డిలతోపాటు నాగార్జున మల్లిడి నిర్మిస్తున్నారు. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రారంభోత్సవానికి ప్రముఖ దర్శకడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చినబాబు, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఇతర నటీనటులు, టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# సుడిగాలి సుధీర్ 'గోట్' గ్లింప్స్

సుడిగాలి సుధీర్ ప్రస్తుతం హీరోగా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూడు చిత్రాల్లో హీరోగా నటించి తనదైన నటనతో వెండితెర ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆయన చేస్తున్న నాలుగో చిత్రం 'గోట్'.. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తు



న్నారు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు. సోమవారం ఈచిత్రం గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయింది.. రెండు పాటలు చిత్రీకరణ పూర్తయింది.



# జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకుంటున్న కుకీ సంఘాలు



**ఇంఫాల్, ఆగస్టు 21:** మణిపూర్‌లో కుకీ ఆదివాసులు మరోసారి జాతీయ రహదారిని నిర్బంధిస్తున్నట్లు ప్రకటించారు. దిమాపూర్-ఇంఫాల్‌కు వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను సోమవారం తెల్లవారుజాము నుంచి అడ్డుకొంటున్నారు. ఈ కారణంగా మైతేయిలు నివసించే ఇంఫాల్ లోయకు నిత్యావసర సరఫరాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. జిరిబామ్-ఇంఫాల్ మార్గమైన ఎన్‌హెచ్-37ను కూడా అడ్డుకొనేందుకు యత్నాలు జరుగుతున్నాయి. కుకీ-జో జాతుల రక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనందున, పర్వత ప్రాంతాలకు నిత్యావసర సరఫరాలో వైఫల్యం కారణంగా జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకొని ఆందోళనలు చేస్తామని ది కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (సిఓటియూ) పేర్కొంది. గత వారం నాగా జాతి అధికంగా ఉండే ఉఖ్రుల్ జిల్లాలో ఓ కుకీ-జో విలేజ్ వాలంటీరు హత్యకు గురయ్యాడు. మరోవైపు చురాచాంద్‌పుర్, తెంగ్నౌపాల్ వంటి పర్వత ప్రాంత జిల్లాలకు నిత్యావసరాలను సరఫరా చేసే మార్గాన్ని మైతేయిలు మూసివేశారు. ఆగస్టు 19న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్ ముఖ్యమైన ఔషధాలు, పిల్లల టీకాలను తీసుకొని ముందుకెళ్లలేకపోయింది. దీంతో హెలికాప్టర్లలో ఔషధాలను తరలించాల్సి వచ్చింది. వీటితో పాటు కాంగ్పోక్పి, సేనాపతి జిల్లాలకు కూడా ఔషధాల తరలింపును అడ్డుకొన్నారు. దీంతో అల్లరి మూకలను పోలీసులు నియంత్రించాల్సి వచ్చింది. మరోవైపు మణి పూర్ పోలీసులు మాత్రం నిత్యావసరాల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'నిత్యావసరాలతో వస్తున్న 163 ట్రక్కులకు రక్షణ ఇచ్చి పంపించాం. సున్నితమైన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు సాఫీగా ఉండేలా భద్రతా కాన్వాయ్‌ను కూడా ఇస్తున్నాం' అని వెల్లడించారు.

# దేశ ప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** జీవితంలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను అధిగమించి ముందుకు సాగుతున్న నారీమణులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కొనియాడారు. ఢిల్లీలోని మానేక్షా సెంటర్ సోమవారం నిర్వహించిన ఆర్మీవైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముర్ము నారీశక్తి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఒక సైనికుడి సతీమణి, ఝార్ఖండ్ నుంచి వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు తమజీవితంలో ఎదుర్కొన్న సమస్యలను గురించి పంచుకున్నారు. అంతేకాకుండా ఆత్మస్థైర్యంతో వాటిని ఎదుర్కొన్న తీరును గురించి వివరించారు. అనంతరం ముర్ము మాట్లాడుతూ ముందుగా ఎడబ్ల్యుడబ్ల్యుఎకు సహకరించిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇద్దరు వీర నారీమణుల జీవిత కథలను విన్నాము. క్లిష్ట సమస్యలు ఎదురైనా వారు దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అందుకే మహిళలను నారీశక్తిగా పిలుస్తున్నారు. సంగీతం నుంచి క్షిపణుల తయారీ వరకు మహిళల పాత్ర ప్రత్యేకమైనది. సమాజంలోని అసమానతలను సైతం ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధిస్తున్నారు. దేశప్రగతిలో వారి కృషి అనిర్వచనీయం. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనేది పాత సామెత. కానీ నేరు పురుషుడి పక్కనే ఆమె ఉంటోంది అని అన్నారు. ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సతీమణి అర్చనపాండే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముర్ము సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ సతీమణి సుదేశ్ ధన్‌ఖడ్‌తో పాటు కేంద్రమంత్రి మీనాక్షి లేఖి కూడా పాల్గొన్నారు.

# వణికిస్తున్న తుఫాను, కంపించిన భూమి కాలిఫోర్నియాలో ప్రకృతి విపత్తులు



**వాషింగ్టన్, ఆగస్టు21:** అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలోలో ప్రకృతి భయపెడుతోంది. ఇప్పటికే హిల్లరీ తుఫాను విరుచుకు పడుతుండగా నేడు భూకంపం కూడా సంభవించింది. 5.1 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే సంస్థ పేర్కొంది. ఈ భూకంప కేంద్రం వెంచూరా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా కౌంటీ షరీఫ్ సోషల్ మీడియాలో వెల్లడించారు. ఈ భూప్రకంపనలను లాస్ ఏంజెలెస్ సమీప ప్రాంతాల్లోను గమనించారు. ఆ తర్వాత కూడా 3.1, 3.6 తీవ్రతతో మరో రెండు ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు హిల్లరీ తుఫాను కారణంగా దక్షిణ కాలిఫోర్నియాలోని చాలా చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 2.6 కోట్ల మంది ఈ తుఫాను దెబ్బకు ప్రభావితమయ్యారు. గత 84 ఏళ్లలో రాష్ట్రాన్ని ఈ స్థాయి తుఫాను తాకలేదు. లాస్‌ఏంజెలెస్, ఎడారి ప్రాంతాలైన డెత్‌వ్యాలీ, పామ్‌స్ప్రింగ్‌లో వరదలు వచ్చేలా చేసింది. దీంతో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇప్పటికే ఫెడరల్ ప్రభుత్వ సాయం అందించాలని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. సోమవారం ఈ తుఫాను ఉత్తర దిశగా కదిలి నెవాడాకు చేరుతుందని అంచనావేశారు. అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అంచనావేస్తున్నారు. దీంతో మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరికలు జారీ చేసింది. ఒరెగాన్, ఇదాహుల్లో 5 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. మెక్సికోలో కొండచరియలు విరిగిపడి ఒక వ్యక్తి మృతిచెందాడు. లాస్ ఏంజెలెస్ యూనిఫైడ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌ను తెరవరని ప్రకటించారు. అమెరికాలోని రెండో అతిపెద్ద స్కూల్ డిస్ట్రిక్ట్ ఇదే. ఇక్కడ ప్రధానమైన మూడు రహదారులను మూసివేశారు. పామ్‌స్ప్రింగ్స్‌లో దాదాపు ఆరెనెలల్లో కురిసే వర్షం కేవలం ఆరు గంటల్లో కురిసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

# అత్యాచారం వల్ల తల్లికావడం కోలుకోలేని గాయమే

## 27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం అనుమతి

**న్యూఢిల్లీ, 21:** వైవాహిక బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా బలవంతంగా గర్భం దాల్చాల్సి రావడం కోలుకోలేని గాయం లాంటిదేనని, ఆ పరిస్థితి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సామూహిక అత్యాచారానికి గురై, గర్భం దాల్చిన మహిళ తన 27 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా బాధిత మహిళ కేసులో గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. మన వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లవడం అనేది ఆ దంపతులకే కాదు, వారి కుటుంబసభ్యులకు అత్యంత సంతోషకరమైన విషయం. కానీ వివాహ బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా గర్భం దాల్చడం అనేది ఆ మహిళ జీవితానికి హానికరం. ముఖ్యంగా అత్యాచారం కారణంగా గర్భం రావడం బాధిత మహిళను తీవ్ర వేదనకు గురిచేస్తుంది. ఇది ఆమె శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఓ మహిళ లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చడం కోలుకోలేని గాయమే అవుతుంది అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో బాధిత మహిళ గర్భవిచ్ఛిత్తికి గుజరాత్ హైకోర్టు అనుమతించకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళ వ్యథ, వైద్య రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని ఆమె తన 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. రేపే ఆమె ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. ఒకవేళ, విచ్ఛిత్తి ప్రక్రియ సమయంలో పిండం సజీవంగా ఉంటే ఇంక్యుబేషన్‌లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని వెల్లడించింది.



# అధికారంలోకి వస్తే.. భారత్‌పై ప్రతీకార పన్ను

## ట్రంప్ నోట మళ్లీ అదే మాట

**వాషింగ్టన్, ఆగస్టు 21:** అమెరికా పాలనా పగ్గాల కోసం పోటీపడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌తో సుంకాల' తెరపైకి తీసుకొచ్చారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక పన్నులు విధిస్తోందని ఆరోపించిన ఆయన 2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే ఢిల్లీపై ప్రతీకార పన్నులు విధిస్తానని బెదిరింపులకు దిగారు. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన 'టారిఫ్ కింగ్' అని పేర్కొన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారత్‌కు జిఎస్‌పిని రద్దు చేశారు. ఈ హోదా వల్ల భారత్ మార్కెట్లలోకి సమాన, హేతుబద్ధ సంధానత లభించలేదని ఆయన ఆరోపించారు. జిఎస్‌పి (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్) కింద అమెరికాకు అర్హత గల అభివృద్ధి చెందుతున్న దేశాలు సుంకం రహిత ఎగుమతులు చేయడానికి వీలుంటుంది. తాజాగా ఈ సుంకాల అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ట్రంప్, భారత పన్ను రేట్లపై మళ్లీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'హార్లే-డేవిడ్‌సన్ లాంటి అమెరికా ఉత్పత్తులపై భారత్ పెద్దమొత్తంలో టారిఫ్‌లు విధిస్తోంది. అక్కడ 100శాతం, 150శాతం, 200 శాతం పన్నులు ఉన్నాయి. ఇలా అయితే మన కంపెనీలు భారత్‌లో ఎలా వ్యాపారం చేయగలవు? మనం వారి దేశానికి వెళ్లి అక్కడే ప్లాంట్‌ను నిర్మిస్తే, మనకు టారిఫ్‌లు ఉండవు. అలా చేయాలనే భారత్ కోరుకుంటోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మన ఉత్పత్తులకు భారత్ 200 శాతం పన్నులు వసూలు చేస్తుంటే మనం మాత్రం వారి ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలు విధించకూడదా? అది సరికాదు. మనం పన్నులు కడితే వారి నుంచి కూడా వసూలు చేయాల్సిందే. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నన్ను గెలిపించి అధికారంలోకి తీసుకొస్తే, భారత్‌పై పరస్పర సమానమైన ప్రతీకార పన్నును విధిస్తాను' అని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ హయాంలో భారత్‌కు రద్దయిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్‌స్ (జిఎస్‌పి) హోదాను పునరుద్ధరించేందుకు ఇరు దేశాల మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. 2024 అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ట్రంప్, ప్రైమరీ డిబేట్లకు తాను హాజరుకాబోనని వెల్లడించారు. ఈ బుధవారం జరిగే రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ ప్రైమరీ డిబేట్‌లో తాను పాల్గొనట్లేదని తెలిపారు. భవిష్యత్తులో జరిగే డిబేట్లకు కూడా రాబోనని చెప్పారు. 'నేనెవరో ఎంత విజయవంతంగా అధ్యక్ష పదవిని నిర్వర్తించానో ప్రజలందరికీ తెలుసు. అందువల్ల నేను చర్చలు చేపట్టాల్సిన అవసరం లేదు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. సాధారణంగా రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసే నేతల మధ్య దశల వారీగా బహిరంగ డిబేట్‌లు జరుగుతుంటాయి.



# విమానంలో మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు - ప్రయాణికుడి అరెస్ట్

**బెంగళూరు, ఆగస్టు 21:** విమానాల్లో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో తరచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా మాలే నుంచి బెంగళూరు బయల్దేరిన విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనపై విమానయానసంస్థ ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, విమానయాన సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇండిగోఫ్లైట్ 6ఈ 1128 విమానం మాలే నుంచి బెంగళూరుకు బయల్దేరింది. విమానంలో మాల్దీవులకు చెందిన అక్రమ్ అహ్మద్ అనే ప్రయాణికుడు మద్యం కావాలని మహిళా సిబ్బందిని కోరాడు. అతనికి మద్యం గ్లాసు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో ఆమెను అసభ్యకరరీతిలో తాకుతూ వేధింపులకు గురిచేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ్ ప్రవర్తనను గమనించి ప్రశ్నించేందుకు వచ్చిన మిగతా మహిళా సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిని కూడా లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. విమానం బెంగళూరు చేరుకున్న అనంతరం మహిళా సిబ్బంది సిఐఎస్ఎఫ్ అధికారులకు సమాచారం అందించడంతో అక్రమ్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఇండిగో సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ నుంచి ముంబయి వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా క్యాబిన్ సిబ్బందితో పాటు తోటి మహిళా ప్రయాణికులను లైంగిక వేధింపులకు గురిచేశాడు. వారిని అనుచిత రీతిలో ఫొటోలు, వీడియోలు తీస్తూ వేధించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఢిల్లీ పోలీస్, పౌరవిమానయాన సంస్థలకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.



# తీరానికి కొట్టుకొచ్చిన 250 కేజీల డ్రగ్స్!

**ముంబయి, ఆగస్టు21:** మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో గత వారం రోజులుగా తీర ప్రాంతాలకు పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు కొట్టుకొచ్చాయి. ఆరు రోజుల్లో 250 కేజీలకు పైగా హాశీష్‌ను కస్టమ్స్ విభాగం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఆగస్టు 14 నుంచి 19వ తేదీ మధ్య కర్దే, లద్ఘర్, కెల్షి, కొల్తారే, మురుడ్, బురోంది, బోరియా బీచ్‌లు, దభోల్ క్రీక్ నుంచి ఈ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. తొలుత కర్దే బీచ్‌లో ఆగస్టు 14వ తేదీన 12 కేజీల బరువున్న పది ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలించగా హాశీష్ డ్రగ్స్ అని తేలినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వరుసగా మిగతా బీచ్‌ల్లోనూ ఈ ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. అఫ్ఘానిస్థాన్ నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమానిస్తున్నారు. విదేశీ నౌకల నుంచి ఇది సముద్రంలో పడిపోయి ఉంటుందని, లేదా ఉద్దేశపూర్వకంగా స్మగ్లింగ్ కోసం దీన్ని పడేసి వెళ్లిపోయి ఉంటారని భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఈ మాదకద్రవ్యాలను గుర్తించిన అధికారులు ఈ ప్రాంతాల్లో మరిన్ని సోదాలు చేపడుతున్నారు. తీర ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద ప్యాకేజీలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచిస్తున్నారు.

# గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది? సుప్రీంకోర్టు ఫైర్

**గాంధీనగర్, ఆగస్టు 21:** మన దేశంలో కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సవరించి హైకోర్టులు తీర్పులు ఇవ్వడం చూస్తూనే ఉన్నారు. అలాగే కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సమర్థిస్తూ హైకోర్టులు ఉత్తర్వులు ఇవ్వడం కూడా చూశాం. కానీ గుజరాత్ హైకోర్టు మాత్రం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మరో తీర్పు ఇచ్చి వివాదంలో చిక్కుకుంది. ఈ వ్యవహారం కాస్తా సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఓ అత్యాచార బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు దీన్ని తోసిపుచ్చింది. దీనిపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. ముఖ్యంగా గతంలో తాము చేసిన తీర్పుకు వ్యతిరేకంగా గుజరాత్ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోందని ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. భారతదేశంలోని ఏ కోర్టు కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వదు. ఇది రాజ్యాంగ తత్వశాస్త్రానికి కూడా విరుద్ధమని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రేప్ బాధితురాలు గర్భం తొలగించుకోవడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తంచేసింది. గుజరాత్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కేవలం క్లరికల్ ఎర్రర్ సరిదిద్దేందుకే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. హైకోర్టు గత ఆదేశాల్లో క్లరికల్ లోపం ఉందని, అది తాజాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం అపార్థం వల్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని హైకోర్టును కోరతామన్నారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు, అత్యాచార బాధితురాలి పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో హైకోర్టు చేసిన జాప్యంతో ఆమె విలువైన సమయం వృథా అయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు అలసత్వాన్ని తప్పు బడుతూ సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వంతో పాటు ఇతరులకూ నోటీసులు జారీచేసింది.

# ఇండియా కూటమి ముంబయి భేటీకి వెళతాం ఆప్ కన్వీనర్ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈనెలాఖరులోజరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతామని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తెలిపారు. ముంబయి సదస్సుకు వెళతామని, సమావేశం వివరాలు కూడా మీకే చెపుతామంటూ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ సిఎం వెల్లడించారు. ఈనెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో ముంబయిలో ఇండియా కూటమి సమావేశాలు జరగనున్నాయి. ఇప్పటికి రెండు విడతలు



పూర్తయిన ఈ సమావేశం మూడోసారి ముంబయిలో జరగనున్నట్లు తేలింది. ఈ కూటమి సదస్సుకు ఈసారి ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఆతిథ్యం ఇస్తోంది. బెంగళూరు సమావేశం తరహాలోనే ముంబయి సమావేశం కూడా జరుగుతోంది. ఈ సమా వేశంలోనే పార్టీలు తమతమ మధ్య ఉన్న అభిప్రాయభేదాలపై చర్చించుకుంటారని తెలిసింది. ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ, థాకరే శివసేనవర్గాలు సంయుక్తంగా ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇండియా బ్లాక్ మొదటి సమావేశం జూన్‌నెలలో పాట్నాలో జరిగింది. రెండో విడత భేటీ బెంగళూరులోజరిగిన సంగతి తెలిసిందే. బెంగళూరు సమావేశంలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అపోజిషన్ బ్లాక్‌పేరును ప్రకటించారు. భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా)గా పేరును ప్రకటించారు. 26 పార్టీలు నాలుగు గంటల పాటు చర్చించిన అనంతరం ఈ పేరును ప్రకటిం చారు. మొత్తం 11 మంది సభ్యుల కమిటీ సమ న్వయంకోసం ఏర్పాటవుతుందని, కన్వీనర్ పేరును వచ్చే సమావేశంలోనే ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడి, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేన థాకరే, ఎస్‌పి, ఎన్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ ఆరెల్డీ, ఎండిఎంకె, కొంగునాడు మక్కదేశీయ కట్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్ లిబరేషన్, ఫార్వార్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస (జోసెఫ్)'కేరళ కాంగ్రెస్(మణి), అప్నాదళ్ (కామెరవాడి), ఎంఎంకె పార్టీలు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

# నా భర్త రాజకీయ జీవితం కిరాతకంగా ముగిసింది:సోనియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో తన భర్త రాజకీయ జీవితం అత్యంత క్రూరంగా ముగిసిందని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా వీర్ భూమిలో ఆయనకు నివాళులర్పించి ఢిల్లీలోని జవహర్ భవన్‌లో జరిగిన జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. సోనియా గాంధీ. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, మరికొంత మంది కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. 25వ జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా గాంధీ గురించి మాట్లాడుతూ, నా భర్త రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం చాలా తొందరగా అత్యంత కిరాతకంగా ముగిసినప్పటికీ ఆయన ఈ కొంత కాలంలోనే ఎవ్వరికి సాధ్యం కాయాన్ని ఎన్నో ఘనతలు సాధించారన్నారు. ఆయనకు దొరికిన కొద్దిపాటి సమయంలోనే దేశం కోసం, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఎంతో చేశారని జ్ఞాపకముచేశారు. రాజీవ్ గాంధీ ముందుచూపుతో వ్యవహరించడం వల్లనే ఈ రోజు దేశవ్యాప్తంగా పంచాయతీల్లోనూ, మున్సిపల్ కార్యవర్గాల్లోనూ మహిళలు సుమారు 15 లక్షల మందిద ఉన్నారన్నారు. ఇదంతా ఆనాడు రాజీవ్ గాంధీ పంచాయతీల్లోనూ, మున్సిపాలిటీల్లో మహిళలకు మూడో వంతు స్థానం కల్పించడానికి చేసిన కృషి ఫలితమేనన్నారు. అలాగే ఓటు హక్కును 21యేళ్ల నుంచి 18 యేళ్లకు కుదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రస్తుత పరిస్థితుల గురించి వివరిస్తూ మత సామరస్యాన్ని చెడగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ విద్వేషాలను రెచ్చగొట్టడమే ప్రధాన ఎజెండాగా చేసుకుంటున్నారు. వీరికి మరికొంత మంది మద్దతు తెలపడం చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుందన్నారు. రాజీవ్ గాంధీ మత, జాతి, భాష, సంస్కృతులను సున్నితమైన అంశాలుగా చెబుతూ వీటిని అందరం కలిసి పండగలా నిర్వహించుకుంటేనే జాతి ఐక్యత సాధ్యమని నమ్మేవారన్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేల్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ సద్భావనా అవార్డు 2021-22 సంవత్సరానికి గాను రాజస్థాన్‌లోని గురుకుల పాఠశాల బానస్థలి విద్యాపీఠ్ మహిళల గురుకుల సంస్థకు అందచేశారు. ఆ సంస్థ తరపున సిద్ధార్థ శాస్త్రి మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.



# చిన్నారులను చిదిమేసిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్ష

**లండన్, ఆగస్టు 21:** లండన్ ఆసుపత్రిలో చిన్నారులకు విషపు ఇంజక్షన్లు ఇచ్చి హతమార్చిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్షను విధించారు. కొత్తగా జన్మించిన ఏడుగురు పసికందులపై విషప్రయోగంచేసి హత్యచేసినందుకుగాను మాంచెస్టర్‌న్యాయమూర్తి ఈఆదేశాలు జారీచేసారు. లక్కీ లెట్‌బీ అనే నర్సు ఈ ఘాతుకానికి



పాల్పడిన సంగతి తెలిసిందే. ఇలాంటి హేయకరమైన నేరాలకు సంబంధించి నిందితులను ఉపేక్షించడం న్యాయబద్ధం కాదని జడ్జి అభిప్రాయపడ్డారు. ఇక జీవితకాలంలో ఆమెను ఎప్పటికీ విడుదలచేయకూడదని కూడా జడ్జి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క నేరానికి గాను నిందితురాలు తన మిగిలిన జీవితం మొత్తం జైలులోనే గడపాలనిజడ్జి జేమ్స్ గాస్‌తీర్పు చెప్పారు. 33 ఏళ్ల లెట్బీ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘోరానికి పాల్పడిందని, పైశాచిక ప్రవృత్తి ఆమెలోపేరుకుని ఉన్నదని, ఆమె చేసిననేరాలకు బాధ్యత వహించడం కూడా లేదని జడ్జి పేర్కొన్నారు. ఆమెచేతిలో చిన్నారులు తీరనిబాధ అనునభవించి ఉంటారని అన్నారు. ఈ చిన్నారులకు సంబంధించిన లెట్‌బీ మెడికల్‌రికార్డులను కూడా తస్కరించి తన వద్దనేభద్రపరుచుకుంది. పోలీసులు ఆమె ఇంట్లో తనిఖీచేసినసందర్భంగా ఇవన్నీ బయటపడ్డాయి. ఆమె క్షమాపణకు అర్హురాలు కాదని, ఎలాంటి రాజీ ప్రశ్నేలేదని జడ్జి స్పష్టంచేసారు. ఈ శిక్షతోపాటే మరో 70 మంది నేరస్తులు ఇదేవిధమైన జీవితకాల శిక్షను బ్రిన్‌లో అనుభవిస్తున్నారు. అంతకుముందు మైరా హిండ్లే అనే మహిళ కూడా ఇదేవిధమైన శిక్షపడింది. 1960లో తన బాయ్‌ఫ్రెండ్‌తోకలిసి ఐదుగురు చిన్నారులను హతమార్చింది. సీరియల్ కిల్లర్స్ రోజ్‌వెస్ట్, జోన్నా డెన్ని, హిండ్లీ వంటివారు జైలులోనే 2002లో చనిపోయారు. ఒక వైద్యుడు హరాల్డ్ షిప్‌మాన్ 15 మంది రోగులను హత్చయేసారన్న అనుమానంపై ఆతడికి సైతం జీవితకాలపు శిక్ష విధించారు.

అధికారికంగా 15 అని చెపుతున్నా సుమారు 250మందికిపైగా హత్యచేసినట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.

# స్నేహితుడి కుమార్తెపై లైంగిక దాడి ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి, భార్య అరెస్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** స్నేహితుడి కుమార్తెను తానే సాకుతానని నమ్మబలికి తన ఇంటికి తెచ్చుకున్న ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశఖ అధికారిపై పోక్సో కేసునమోదయింది. ఢిల్లీ ప్రభుత్వశాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమోదయ్ ఖాఖా ఆతని భార్యను నిందితులుగా గుర్తించి అరెస్టుచేసారు. పదేపదే ఆమెపైలైంగిక దాడి చేయడంతోపాటు గర్భస్రావానికి ప్రయత్నించారని నిందితుడిభార్యపైనా కేసులునమోదయ్యాయి. 51 ఏళ్ల ప్రేమోదయ్‌ఖఖాతోపాటు ఆతనిభార్య సీమా రాణిని అరెస్టుచేసామన్నారు. సీమారాణికి ఈ సంఘటనలు మొత్తం తెలుసునని, అంతేకాకుండా గర్భం దాల్చిన టీనేజి యువతికి



గర్భనిరోధక మాత్రలిచ్చి గర్భస్రావానికి ప్రయత్నించిందని సీనియర్ ఢిల్లీపోలీస్ అధికారి సాగర్‌సింగ్ ఖల్సి చెప్పారు. నిందితుడు కూడా స్థానిక గార్డియన్‌గా ఉన్నాడు. అరెస్టుకు ముందే ఖాఖాను తన పోస్టునుంచి సస్పెండ్‌చేసారు. అరవింద్‌కేజ్రీవాల్ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ తాత్సారంచేస్తోందన్న విమర్శలపై పోలీస్ స్పందించి అరెస్టుచేసారు. ఖాకాను ఈ చట్టం పరిధిలో గరిష్ట శిక్ష వేయాలన్నారు. ఢిల్లీ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ ముఖ్యమంత్రి డిడిని సస్పెండ్‌చేసారని, ఇపుడు పోలీసులు వంతు అని పేర్కొన్నారు. పలుదఫాలుగా నిందితుడు 14 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారంచేసాడని, దీనితో ఆమె గర్భవతిగా మారిందని, ఇది తెలిసిన ఖాఖా భార్య అబార్షన్ పిల్స్ ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020 నవంబరు నుంచి 2021 జనవరి మధ్యకాలంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ ఆసుపత్రి వైద్యులకు ఈ బాలిక తనపై జరిగిన తీరును వివరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.

# పాస్‌పోర్టును నమిలేసిన శునకం..చిక్కుల్లో పడ్డ వరుడు!

**వాషింగ్టన్, ఆగస్టు 21:** ఒక శునకం చేసిన పనికి ఏకంగా పెళ్లి ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని రోజుల్లో పెళ్లి చేసుకునేందుకు వేరే దేశానికి వెళ్లాలనుకున్న వరుడి పాస్‌పోర్టును పెంపుడు శునకం నమిలేసింది. దీంతో ఆ వ్యక్తి చిక్కుల్లో పడ్డాడు. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. డొనాటో ఫ్రాట్రరోలిస్ అనే వ్యక్తికి మాగ్దా మగ్రీస్ అనే యువతితో వివాహం నిశ్చయమైంది. ఈ మేరకు వారు ఇటలీలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వేడుక ఏర్పాట్లలో భాగంగా బయటకు వెళ్లారు. ఈ సమయంలో డొనాటో పెంపుడు శునకం అతడి పాస్‌పోర్టును నమిలేసింది. ఇంటికి చేరుకున్న అనంతరం కుక్క చేసిన పనిని చూసి అందరూ కంగుతిన్నారు. దీంతో వరుడు స్థానిక అధికారుల దగ్గరికి పరుగులు పెట్టాడు. ప్రత్యామ్నాయం కోసం సహాయం కోరాడు. 'ఆగస్టు 31న ఇటలీలో నా వివాహం జరగనుంది.



# అల్కరాజ్‌పై జకోవిచ్ విక్టరీ

### చొక్కా చించుకుని మరీ జకో సంబరాలు

**సిన్సినాటి:** టెన్నిస్ దిగ్గజం వరల్డ్ నంబర్2గా ఉన్న టెన్నిస్ ప్లేయర్ సెర్బియా వీరుడు నొవాక్ జకోవిచ్ సంహాగర్జనచేసాడు. చొక్కా చింపేసుకుని మరీ విజయం సంబరాలుచేసుకున్నాడు. సిన్సినటి ఓపెన్ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించిన అనంతరం జకో ఈ తరహా వేడుకలు చేసుకున్నాడు. 35 రోజులకిందట వింబుల్డన్ 2023 ఫైనల్‌లో అల్కరాజ్‌చేతిలో ఎదురైన పరాభవాన్ని గుర్తుచేసుకుంటూ విజయానందంతో ఊగిపోయాడు. 3గంటల 49 నిమిషాలు సాగిన ఫైనల్‌లో జకోవిచ్ 5-7, 7-6, 78-6 తేడాతో అల్కరాజ్‌ను ఓడించి తన ఏటిపి మాస్టర్స్ 1000 టైటిల్స్ సంఖ్యను 39కి పెంచుకున్నాడు. ఈమ్యాచ్ ఐటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా రికార్డయింది. రోజర్ ఫెదరర్ మార్డీ ఫిష్ మధ్య 2010లో జరిగిన మ్యాచ్ 2.49 నిమిషాలుజరిగింది. మ్యాచ్‌కు ముందువరకూ ఎటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా ఉంది. జకోవిచ్, అల్కరాజ్ కొదమ సింహాల్లా పోరాడి అభిమానులకు అసలుసిసలు టెన్నిస్ మజాను అందించారు. జకో ఛాంపియన్‌షిప్ పాయింట్‌వరకూ వచ్చి వెనకబడిపోయాడు. అయితే ఎట్టకేలకు విజయం జకోనే వరించింది. ఓటమి అనంతరం వరల్డ్‌నంబర్ ప్లేయర్ అల్కరాజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. అదేసమయంలో జకోవిచ్ విజయగర్వంతో ఊగిపోయాడు.

## డిడిసిఎకు కెకెఆర్ కెప్టెన్‌నితీష్‌రాణా గుడ్‌బై

### యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టిన యువ బ్యాటర్



**కోల్‌కత్తా:** టీమిండియా క్రికెటర్ ఐపిఎల్ 2023లో కెకెఆర్‌ఫ్రాంచైజీ కెప్టెన్, 29 ఏళ్ల నితీష్‌రాణా సంచలన నిర్ణయం ప్రకటించాడు. తన సొంత రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఢిల్లీఅండ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్‌తో పదేళ్ల అనుబంధాన్ని తెంచేసుకున్నాడు. తదుపరి దేశవాళీ సీజన్‌నుంచి యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టాలని నిర్ణయించుకున్నాడు.ఆతడికి డిడిసిఎ నుంచి నిరభ్యంతర ధృవీకరణ కూడా లభించింది. రాణాకు ఢిల్లీ అసోసియేషన్‌తో అధికారికంగా అనుబంధం తెగిపోయినట్లయింది. త్వరలోప్రారంభం అయ్యే యుపిటి20 లీగ్‌తో రాణా యుపి క్రికెట్‌అసోసియేషన్‌తో జతకడుతున్నాడు. ఈ లీగ్ ప్రారంభసీజన్‌లో రాణా నోయిడబా సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. టీమిండియా తరపున ఒక వన్డే, రెండు టి20లు ఆడిన రాణా 2011లో ఢిల్లీ తరపున అరంగేట్రంచేసి 40కిపైగా ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు, 50కిపైగా లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 100కిపైగా టి20లు ఆడాడు. రాణా తన దేశవాళీ కెరీర్‌లో మొత్తం తొమ్మిదిసెంచరీలు, 46 అర్థసెంచరీలుసాధించాడు. ఢిల్లీ అసోసియేషన్‌తో తనకు సహకరించిన ప్లేయర్లు,సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# కుర్రాళ్లకోసం సన్‌రైజర్స్ టాలెంట్ హంట్!




**చెన్నై:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ రెడీ అవుతోంది. టీమ్‌నుప్రక్షాళన చేస్తున్న ఆరెంజ్ ఆర్మీ డిసెంబరులోజరిగే ఐపిఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. కొత్త హెడ్‌కోచ్,న్యూజిలాండ్ డేనియల్ వెటోరి పర్యవేక్షణలో మినీ వేలానికి సిద్ధం అవుతోంది. జట్టుకుభారం అయిన ఆటగాళ్లను వదిలేస్తున్న ఆరెంజ్ ఆర్మీ రిలీజ్‌చేసే వారి జాబితాను ఇప్పటికే రెడీచేసింది. హ్యారిబ్రూక్‌తోపాటు మయాంక్ అగర్వాల్‌ను వదులుకునేందుకు హైదరాబాద్ టీమ్ సిద్ధం అవుతోంది. ఇద్దరినీ వదులుకుంటే ఆరెంజ్ ఆర్మీకి 21.5 కోట్ల డబ్బు ఆదా అవుతోంది. టీమిండియా యువ స్టార్లపై ఆతను కన్నేసినట్లు జట్టు ప్రతినిధులు చెపుతున్నారు. హైదరాబాద్ స్టార్ తిలక్‌వర్మతోపాటు శుభ్‌మన్‌గిల్, పృథ్వీషాలను కొనుగోలుచేసేందుకు వెటోరి వ్యూహం అమలుచేస్తున్నాడు. ముగ్గురిలో ఒకరిని తీసుకున్నా జట్టుకు ఎంతో ఉపయోగమని చెపుతున్నాడు. శుభ్‌మన్‌గిల్,పృథ్వీషాలు తమ ఫ్రాంచైజీలు వీడతారని ప్రచారం వస్తోంది. వీరికి భారీ ఆఫర్‌ఇచ్చి జట్టులోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. శుబ్‌మన్‌గిల్‌కెప్టెన్సీ ఆఫర్‌కోసంచూస్తున్నాడు. దీనితో అలర్ట్ అయని సన్‌రైజర్స్ ఆతడిని రప్పించేందుకు ప్రయత్నాలుచేస్తోంది. అయితే సన్‌రైజర్స్‌కు పంజాబ్‌కింగ్స్‌నుంచి పోటీ వస్తోంది. గిల్ పంజాబ్ వ్యక్తికావడంతో లోకల్‌సెంటిమెంట్‌తో ఆతడిని జట్టులోకి తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ట్రేడింగ్ విండోద్వారా ఈ ఇద్దరి ఆటగాళ్లకోసం సన్‌రైజర్స్ ప్రయత్నాలు ముమ్మరంచేసింది. తిలక్‌వర్మ స్టార్‌క్రికెటర్‌గా రాణించడంతోముంబయి ఇండియన్స్ వదులుకోదు. వెటోరీ సత్తాకలిగిన కుర్రాళ్లకోసం టాలెంట్‌హంట్ చేస్తున్నాడు.

## ఐర్లాండ్ సిరీస్‌లో త్రీ ఇండియన్స్ వేస్ట్!

### ఆటతీరుపై నెటిజన్ల ఫైర్



**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరిగిన టి20 సిరీస్‌లో భారత్‌జట్టు అద్భుతంగా ఆడింది. ఇంకోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో మ్యాచ్‌లో కొందరుటీమిండియా ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. వాషింగ్టన్‌సుందర్ ఏమాత్రం రాణించలేకపోయాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వచ్చిన ఆతడు ఈ సిరీస్‌లో కీలకం అనుకుంటే నిరాశపరిచాడు. ఇక శివమ్‌దూబే పరిస్థితి కూడా అంతే. రెండో టి20లో దూబేకు టీమిండియా కొంత అన్యాయంచేసింది. స్పిన్ సమర్థంగా ఎదుర్కొనే దూబేను చివరివరకూ బ్యాటింగ్‌కు దింపలేదు. చివరిలోపేసర్లు వచ్చాక ఆతడు బరిలోకి దిగాడు. అప్పటికీ బ్యాట్‌తోరాణించాడు. కొంతముందు వస్తే క్రీజులో చెలరేగేవాడే. బౌలింగ్‌లో దూబే ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రెండు సిక్సర్లుఇచ్చిన తర్వాత తడబడ్డాడు. రెండు విభాగాల్లో మరింతగా రాణించాల్సి ఉంది. విండీస్‌టూర్‌లో అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ ఐర్లాండ్‌లో మాత్రం చతికిల బడ్డాడు. తొలిమ్యాచ్‌లో గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు రెండో మ్యాచ్‌లో కూడా పెద్దగా రాణించలేదు. ఒకే ఒక్కపరుగుచేసి ఔట్ అయ్యాడు. రెండుమ్యాచ్‌ల్లోనూ షార్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. ఆతడి ఆటతీరుచూసిన ఫ్యాన్స్ ఆతడికి జట్టులో చోటు దండగ అని పోస్టులుపెట్టారు. షార్ట్ బాల్స్ ఫేస్‌చేయడంలో తిలక్ కొంతకాలంగా తడబడుతున్నాడు. ఆసియా కప్‌కు ఎంపికైన ఆనందంలో అయినామూడో మ్యాచ్‌లో తిలక్‌సత్తా చాటతాడేమో చూడాలి.



# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

### జట్టును ప్రకటించిన బిసిసిఐ సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానేవచ్చింది. ఈమెగా ఈవెంట్‌కు 17 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్‌నేతృత్వంలోని సెలక్షన్ కమిటీప్రకటించింది. గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, అయ్యర్‌లకు ఆసియాకప్‌కోసం ఎంపికచేసిన జట్టులో చోటుకల్పించారు. అంతేకాకుండా ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తిలక్‌వర్మను కూడా తీసుకున్నారు. గాయం నుంచి కోలుకుని ఐర్లాండ్ సిరీస్‌లో ఉన్న ప్రసిద్‌కృష్ణకు కూడా జట్టులో స్థానం దక్కింది. వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూశాంసన్‌కు మాత్రం జట్టులో స్థానం లభించలేదు. ఆతడిని స్టాండ్‌బై ప్లేయర్‌గాఎంపికచేసారు. సోమవారం ఢిల్లీలోజరిగిన సెలక్షన్‌కమిటీ సమావేశంలో ఆసియాకప్ పాల్గొనే జట్టును ఖరారుచేసారు. ఈ ఏడాది ఆసియాకప్ శ్రీలంక, పాకిస్తాన్ వేదికలుగా ఆసియాకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఆగస్టు 30 పాకిస్థాన్‌నేపాల్‌మధ్య మ్యాచ్‌తో టోర్నీ షురూ అవుతుంది. టీమిండియా తన తొలిమ్యాచ్ శ్రీలంక వేదికగా సెప్టెంబరు రెండున పాక్‌తో తలపడుతుంది. ఇక టీమ్‌పరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్,సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, హార్ధిక్‌పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, కుల్‌దీప్‌యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణ, స్టాండ్‌బై ప్లేయర్‌గా సంజూశాంసన్‌లను ఎంపికచేసినట్లు సెలక్షన్‌కమిటీ ప్రకటించింది.

## ఎమోజీలతో స్పిన్నర్ చాహల్ ఉద్వేగం!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023లో చోటు దక్కకపోవడంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ భిన్నంగా స్పందించాడు. సోషల్‌మీడియా వేదికగా తన ఆవేదన వ్యక్తంచేసాడు. ఎమోజీలతోనే తనబాధను వ్యక్తంచేసిన చాహల్ సెలక్టర్లతోపాటు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు సవాల్ విసిరాడు. కారుమబ్బులను చీల్చుకుంటూ సూర్యుడు ఉదయిస్తాడని ఎమోజీలతో గుర్తుచేసాడు. తాను కూడా నేలకు కొట్టిన బంతిలా జట్టులోకి దూసుకొస్తానని సవాల్ విసిరాడు. ఆసియాకప్ 2023కోసం ఎ ంపికచేసిన జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత్‌సెలక్షన్‌కమిటీప్రకటించింది. తిలక్‌వరక్మతోపాటు గాయాలతో రికవరీ అయి రీఎంట్రీ ఇచ్చిన శ్రేయష్‌అయ్యర్, కేఎల్‌రాహుల్‌కు ప్లేస్ ఇచ్చిన సెలక్టర్లు చాహల్‌ను మాత్రం పక్కనపెట్టారు. చాహల్‌పై వేటువేసి అక్షర్‌పటేల్‌నెంపికచేసారు.స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటిచ్చారు. చీఫ్ సెలక్టర్ అగార్కర్‌మాట్లాడుతూ బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన అక్షర్‌పటేల్‌ను ఎంపికచేసేందుకు మణికట్టు స్పిన్నర్‌ను పక్కనపెట్టామన్నాడు. పటేల్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోకూడా సత్తాచూపించాడని అందుకే ఆతడిని ఎంపికచేసామని అగార్కర్ చెప్పాడు. రోహిత్‌శర్మ మాట్లాడుతూ చాహల్‌తోపాటు అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లకు టీమిండియా తలుపులు తెరిచే ఉన్నాయన్నాడు. చాహల్‌కోసం ఒక పేసర్‌ను పక్కనపెట్టలేని పరిస్థితి. ఆసియాకప్ 2023జట్టులో 17 మందికిమాత్రమే చోటుంది. అందుకే చాహల్‌ను తీసుకోలేకపోయామని చెప్పాడు. చాహల్ పోస్టును 2018లో రోహిత్‌కూడా ఇలాగే ట్వీట్‌చేసాడని ఫ్యాన్స్ రెండు పోస్టులతో మళ్లీ రీపోస్టులు పెట్టారు.

## చైనాలో 40 యేళ్ల వృద్ధి రివర్స్‌గేర్

**చైనా, ఆగస్టు 21:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న చైనా ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అనేక నివేదికలు పేర్కొంటున్న విషయం విదితమే. అమెరికా మీడియా సంస్థ వాల్‌స్ట్రీట్ జనరల్ కూడా తాజాగా ఇదే విధమైన అంచనా వేసింది. సిద్ధంగా ఉన్న టైమ్ బాంబు'లా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించిన తరుణంలోనే ఈ కథనం వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలోకి ప్రవేశిస్తోందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారని వాల్‌స్ట్రీట్ జనరల్ తన ప్రత్యేక కథనంలో పేర్కొంది. ప్రతికూల జనాభా సరళి, అమెరికాతోపాటు దాని మిత్ర దేశాలతో సంబంధాలు దెబ్బతినడం వంటి అంశాలు వాణిజ్యం, విదేశీ పెట్టుబడులను ప్రమా



దంలో పడేస్తున్నాయని డబ్ల్యూఎస్‌జె అభిప్రాయపడింది. ఆర్థిక వ్యవస్థ బలహీనత ప్రభావం దీర్ఘకాలం ఉండొ చ్చని, ప్రస్తుతం ఆ దేశ 'ఆర్థిక నమూనా' పేలిపోయిం దని తెలిపింది. చైనా ఆర్థిక చరిత్రలోనే అత్యంత భారీ మార్పును చూస్తున్నామని ఆర్థిక సంక్షోభాల వ్యవహారా ల్లో నిపుణులైన కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అడమ్ టూజ్ పేర్కొన్నట్లు డబ్ల్యూఎస్‌జె పేర్కొంది. బ్యాంకు ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ డేటా ప్రకారం, ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టాలను ఎదుర్కొంటోందని 40యేళ్లుగా కొనసాగిస్తోన్న వృద్ధి నమూనా విఫలమైపోయిందని పేర్కొంది. జనాభా, ఆర్థిక సమస్యలు, చైనాను పేలడానికి చైనా ప్రభుత్వం దాని ఆధీనంలోని సంస్థలు కలిపి తీసుకున్న రుణాలు ఆ దేశ జిడిపిలో 300 శాతానికి పెరిగాయని తెలిపింది. పవర్ కారిడార్ల విషయానికి వస్తే, గత దశాబ్ద వృద్ధి నమూనా దాని పరిమితులకు చేరుకుందని సీనియర్ అధికారులు గుర్తించినట్లు పేర్కొంది.

# రికార్డుస్థాయికి ఇపిఎఫ్ఒ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒలో మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య భారీగా పెరిగింది. జూన్ నెలలో అత్యధికంగా వీరి సంఖ్య ఉన్న సంస్థ ప్రకటించింది. ఆగస్టు 2022 తర్వాత అత్యధికంగా మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య జూన్ నెలలో 11 లక్షలు చేరినట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంఖ్య మే నెలలో 9.2 లక్షల మంది ఉద్యోగులు ఇపిఎఫ్‌లో చేరారు. ఇక్కడ విశేషం ఏమిటంటే, ఇపిఎఫ్ఒలో తొలిసారిగా 0.28 మిలియన్ల మంది మహిళా సభ్యులు చేరినట్లు డేటా వెల్లడించింది. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన కొత్త మహిళా సభ్యుల శాతం గత 11 నెలల్లో అత్యధికంగా ఉంది. ఇపిఎఫ్ఒ పేరోల్ డేటా ఆర్థిక వ్యవస్థలో అధికారిక రంగ ఉద్యోగ సృష్టికి అధిక ఫ్రీక్వెన్సీ కొలతగా పరిగణించబడుతుంది.




2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్థభాగంలో ఇపిఎఫ్ఒలో కొత్తగాప్రవేశించిన వారి సంఖ్య 10 లక్షల కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా చేరిన సభ్యుల్లో 18-25 సంవత్సరాల వయస్సు గల వారు ఈ నెలలో జోడించబడిన మొత్తం కొత్త సభ్యుల్లో 57.87శాతం ఉన్నారు. వీరు దేశంలోని సంఘటిత రంగ వర్క్‌ఫోర్స్‌లో చేరిన మొదటిసారి ఉద్యోగార్థులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇపిఎఫ్ఒ జూన్ 20123లో 17.8లక్షల మంది సభ్యులను నికరంగా జోడించింది. అలాగే డేటా ప్రకారం సుమారు 12.6 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. వీరు ఇపిఎఫ్ఒ సరికొత్త రికార్డులు తమ ఉద్యోగాలను మార్చుకున్నారని ఇపిఎఫ్ఒ వెల్లడించింది. 3,491 సంస్థలు ఈ నెలలో తమ మొదటి ఎలక్ట్రానిక్ చలాన్ కమ్ రసీదుని పంపడం ద్వారా తమ ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతను పొడిగించాయని డేటా వెల్లడించింది.

## 22 యాప్‌లపై గూగుల్ వేటు

**వాషింగ్టన్, ఆగస్టు 21:** మాల్‌వేర్ దాడుల నుంచి యూజర్లకు భద్రత కల్పించేందుకు డెవలప్ పాలసీని పాటించని యాప్‌లను ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే మరో 22 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. ఈ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు గూగుల్ ప్లేస్టోర్ నిబంధనలకు విరుద్ధంగా డేటా సేకరించడంతోపాటు, యూజర్ అనుమతి లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసి ప్రకటనలు స్క్రోల్ చేయడం వంటివి చేస్తున్నారని మెకాఫే సైబర్ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. దీనివల్ల యూజర్ ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ త్వరగా తగ్గిపోవడంతో పాటు, మొబైల్ డేటా కూడా ఖాళీ అవుతుందని వెల్లడించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి తొలగించిన వాటిలో లైవ్ టివి, మ్యూజిక్ డౌన్‌లోడ్, డిజిటల్ గిఫ్టింగ్, కొరియన్ లైవ్ టివి, ఆన్‌లైన్ లైవ్ టివి, ఉచిత మ్యూజిక్ రింగ్‌టోన్, సోషల్ మీడియా స్ట్రీమింగ్ కేటగిరి యాప్‌లు ఉన్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు ఈ యాప్‌లను సుమారు 2.5 మిలియన్ మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించింది. యూజర్లు వెంటనే తమ డివైజ్‌ల నుంచి వీటిని తొలగించాలని సూచించింది. ప్లేస్టోర్ నుంచి తొలగించిన యాప్‌ల వివరాలు కంపోజ్ మ్యూజిక్ విత్ ఇన్‌స్ట్రుమెంట్స్, ట్రాట్ మ్యూజిక్ బాక్స్, ఏటి ప్లేయర్, మ్యూజిక్ ప్లేయర్-ఆడియో ప్లేయర్, పబ్‌జీ మొబైల్, ఎమ్‌మ్యూజిక్, ఆన్‌ఎయిర్ ఎయిర్‌లైన్ మేనేజర్, లైవ్‌ప్లే, స్ట్రీమ్‌కర్ లైవ్ స్ట్రీమింగ్, వాచ్ రియల్‌టైమ్ టివి డిఎంబి, కామ్ ఆన్‌ఎయిర్, ఆల్ ప్లేయర్, రింగ్ టోన్ ఫ్రీ మ్యూజిక్, బారో, న్యూలైవ్, బారోటివి, బారో, మ్యూజిక్ డౌన్‌లోడర్, మ్యూజిక్ బడా, జిహో సాఫ్ట్ మొబైల్ రికవరీ యాప్, డిఎంబి యాప్‌లున్నాయి.

## 120% పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఈ యేడాది రెండో త్రైమాసికంలో దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి 120శాతం నమోదైంది. హైబ్రిడ్ వాహనాలు 400 శాతం పెరిగాయని సోమవారం ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ సిబర్ మీడియా రీసెర్చ్ (సిఎంఆర్) నివేదిక ప్రకారం వాహనాల్లో అత్యాధునిక టెక్నాలజీ అయిన అడ్వాన్స్‌డ్ డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఎడిఎఎస్) వినియోగం గతేడాది కంటే 350శాతం అధికంగా ఉండడం వల్ల ఈవీల వృద్ధిగణనీయంగా పెరుగుతోందని సిఎంఆర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల్లో కనెక్టెడ్ ఫీచర్ల వినియోగం భారీగా పెరగడం కూడా ఇందుకు దోహదపడింది. ఇదే సమయంలో కార్ల తయారీ కంపెనీలు కూడా వేగంగా కొత్త మోడళ్లను విడుదల చేస్తూ వినియోగదారులను ఈవీ వైపు మారేందుకు సహకారం అందిస్తున్నాయి. ఇటీవల కార్లతయారీ



కంపెనీ లు లెవెల్-2 ఏడిఏఎస్ ఈవీలను మార్కెట్లో విడుదల చేయడంపై దృష్టి సారించాయి. ఇందులో అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ సెంటరింగ్, ఆటోమేటెడ్ లేన్ ఛేంజ్ వంటి కొత్త ఫీచర్లు ఉన్నాయి. మరోవైపు టయోటా, మారుతి సుజుకి, హోండా మోటార్స్ సహా పలు కంపెనీలు హైబ్రిడ్ వాహనాలను విడుదల చేస్తూ మెరుగైనవృద్ధిని సాధిస్తున్నాయి. ఈ యేడాది చివరి నాటికి 5 శాతానికిపైగా ప్యాసింజర్ వాహనాలు పూర్తి ఎలక్ట్రిక్ విభాగంలో ఉండనున్నాయని నివేదిక పేర్కొంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, కొనుగోళ్ల మద్దతుతో సోమవారం రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల ప్రభావం మన మార్కెట్లపై పడింది. దేశీయంగా ఐటి సహా అన్ని రంగాల షేర్లూ రాణించాయి. దీంతో సెన్సెక్స్ 65వేల పాయింట్ల ఎగువన ముగియగా, నిఫ్టీ 19,400 స్థాయికి కాస్త దూరంలో ముగిసింది. చివరికి సెన్సెక్స్ 267.43 పాయింట్లు లాభపడి 65,216.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 83.45 పాయింట్లు లాభపడి 19,393.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.11గా ఉంది.





బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి వేరుపడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ స్టాక్ ఎక్ఛేంజీల్లో సోమవారం లిస్ట్ అయింది. ఉదయం బిఎస్ఇలో 1.20 శాతం పెరిగి రూ.265 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.262 వద్ద ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత ఇంట్రాడేలో 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌కు చేరింది. చివరికి బిఎస్ఇలో రూ.251.75 వద్ద, ఎన్ఎస్ఇలో 248 రూపాయల వద్ద షేర్లు ముగిసాయి.

# వాణిజ్యం

## ఢిల్లీ హైకోర్టులో గూగుల్‌కు ఊరట..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** గూగుల్ అందిస్తున్న సేవల్లో వినియోగదారులు ఎక్కువగా ఉపయోగించే ఓ విభాగం పేమెంట్‌సర్వీసెస్. 'గూగుల్ పే' ద్వారా ఇండియాలో యుపిఐ ఉపయోగించి చెల్లింపులు జరిపేందుకు యూజర్స్‌ను ఈ యాప్ అనుమతిస్తోంది. అయితే గూగుల్ పే ఢిల్లీ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. గోప్యతా నిబంధనలను గూగుల్ పే ఉల్లంఘిస్తోందంటూ ఢిల్లీ హైకోర్టులో రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలయ్యాయి. అయితే వీటిని న్యాయస్థానం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ నేతృ త్వంలోని ధర్మాసనం, ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో టెక్ దిగ్గజానికి ఉపశమన లభించినట్లయింది. పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్‌గా గూగుల్ పే అనధికార




కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అభిజిత్ మిశ్రా అనే వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించారు. పిఎస్ఎస్ సహా ఇతర చట్టపరమైన నిబంధనల ప్రకారం అధికారం పొందిన ఎంటిటిల జాబితాలో గూగుల్‌పే లేదని వాదించారు. తద్వారా ఈ సేవలు అందించేం దుకు అవసరమైన పూర్తి స్థాయి పర్మిషన్ కూడా లేదన్నారు. అయితే ఈ పిటిషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు. గూగుల్ పే అనేది కేవలం థర్డ్ పార్టీ యాప్ ప్రొవైడర్ మాత్రమేనని పేర్కొన్నారు. అందువల్ల దీనికి చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం ప్రకారం ఆర్‌బిఐ నుంచి ఎటువంటి అనుమతి అవసరం లేదన్నారు. కాబట్టి ఈ పిటిషన్ పరిగణనలోనికి తీసుకోలేమని తేల్చి చెప్పారు. భాగస్వామ్య బ్యాంకులకు పెద్ద మొత్తంలో కస్టమర్ బేస్‌ను అందించేందుకు గూగుల్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ రూపొందించబడినట్లు ధర్మాసనం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.



రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ డా.ఎన్.సుధాకరరావు

## సిద్దిపేటలో హరీశ్ అడ్రస్ గల్లంతుచేస్తా

### మా ఇద్దరికీ టిక్కెట్లు ఇస్తేనే పోటీ

### లేకుంటే స్వతంత్రంగా బరిలోకి

**మంత్రి హరీశ్‌రావుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఝలక్**

**హైదరాబాద్(అల్వాల్), ఆగస్టు 21, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావుపై మండిపడ్డారు. కుమారుడికి మెదక్ అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరికి టిక్కెట్లు ఇస్తేనే పోటీ చేస్తామని లేకుంటే స్వతంత్రులుగా బరిలో ఉంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సోమవారం అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మైనంపల్లి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తిరుమల శ్రీవారి సందర్శన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హరీశ్‌రావు వలనే ఇప్పటివరకు మెదక్ అభివృద్ధి చెందలేదని ఆ ప్రాంతం తన జాగీరుగా ఆయన వ్యవహరిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట నుంచి తాను స్వయంగా బరిలోకి దిగుతానని, మంత్రి హరీశ్ అడ్రస్ గల్లంతు చేస్తానన్నారు. ఉద్యమానికి ముందు ని పరిస్థితి ఏమిటో గుర్తించాలని నేడు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తన కుమారుడు మైనంపల్లి రోహిత్ సొంత డబ్బు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నియోజకవర్గంలో సేవ చేశాడని వివరించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా మైనంపల్లిని అధిష్ఠానం ప్రకటించింది. రెండోసారి టిక్కెట్ లభించడంపై స్థానిక పార్టీ నేతలు సంబరాలలో ఉండగా తమ నాయకుడు వ్యాఖ్యలు వారిని కలవరానికి గురి చేశాయి. మల్కాజిగిరి బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

## నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లకు తుదిగడువు

### 26న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. వీరికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దరఖాస్తు చేసుకున్న వారికి గత శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. ఇప్పటికే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. నేటితో ఆప్షన్ల ప్రక్రియ ముగియనుంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .. ఈ నెల 27 నుంచి 29 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం 45 కోర్సుల్లో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ప్రకటించారు.

## అకౌంట్స్ ఆఫీసర్స్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల

### 23 - 25 వరకు అభ్యంతరాలు స్వీకరణ: టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం ఈ నెల 8న పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 32-20222 ను డిసెంబర్ 31, 2022లో జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను ఇప్పటికే కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రెస్పాన్స్ షీట్స్‌ను సెప్టెంబర్ 20 వరకు అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని తెలిపిన టీఎస్‌పీఎస్సీ ఆ తరువాత అందుబాటులో ఉండవని ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రాథమిక కీని విడుదల చేసిన నేపథ్యంలో.. ప్రాథమ కీపై అభ్యర్థుల నుంచి ఈ నెల 23 నుంచి 25 సాయంత్రం 5 గంటలవరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

## నేడు సిపిజిఇటి-2023 ఫలితాలు

### ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్‌పీజీఎంట్రన్స్ ఎగ్జామ్(సీపీజీఈటీ)-2023 ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొంటారు. రాష్ట్ర యూనివర్సిటీలైన ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. పరీక్షలకు 69,377 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 60,443 మంది హాజరయ్యారు. కామన పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి జులై 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

## రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు కూనంనేని సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 6 రోజుల నుంచి 5,500 మంది సెకండ్ ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలుల వంటి వివిధ పేర్లతో పిలవబడుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని, వీరందరూ గగత 16 సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. వీరు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని దేశంలోని అనేక రాష్ట్రాల్లో వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడం, ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామ్ ద్వారా కొత్తగా పోస్టులను సృష్టించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని లేఖలో గుర్తు చేశారు. తెలంగాణలో కూడా తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయని ఆశతో సెకండ్ ఏఎన్ఎంలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎంతోమంది ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసిన తమరు సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## యాదాద్రీశుడి బంగారు విమాన నిర్మాణానికి ఐదు కిలోల పసిడి విరాళం

● విరాళం సమర్పించిన త్రిదండి చినజీయర్‌స్వామి



బాలాలయం ప్రదేశంలో భూమిపూజ చేస్తున్న చినజీయర్‌స్వామి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన నిర్మాణానికై శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి తరపున 5 కేజీల బంగారాన్ని విరాళంగా సమర్పించారు. ముందుగా చిన జీయర్‌స్వామి, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, మైహోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావులు శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో చినజీయర్ స్వామి మాట్లాడుతూ .. యాదాద్రి దేవస్థాన నిర్మాణ సమయంలో బంగారు విమాన నిర్మాణార్థం 1 కేజీ బంగారు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, కానీ స్వామి వారికి బంగారాన్ని సమర్పించడం ఆలస్యం అయ్యింది కావున స్వామి వారి వడ్డీతో సహా ఒక కేజీకు మరో 4 కేజీలు జోడించి 5 కేజీల బంగారాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ 5 కేజీల బంగారం మై హోం ఇండస్ట్రీస్ తరుపున 2 కేజీల బంగారం సహకరించగా, మై హోం కన్స్ట్రక్షన్ తరుపున మూడు కేజీలు సహకరించారని, మొత్తం 5 కేజీల బంగారాన్ని దేవస్థాన కార్యనిర్వహణా ధికారికి సమర్పించడం జరిగిందని అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన పునర్నిర్మాణాన్ని ఇంత చక్కగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు మంగళ శాసనములు తెలుపుతున్నామని అన్నారు. ప్రతి గ్రామలలో దేవస్థానాలు నిర్మించడం వలన అసలు శ్రీస్వామి వారి జన్మప్రదేశం యొక్క దేవస్థాన ప్రాశస్త్యం తగ్గుతున్న వేళ .. ప్రాచీన శిల్ప ప్రమాణాన్ని కళ్ళకు కట్టే విధంగా నిర్మించేవిధంగా ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మరొక్కసారి మంగళాశాసనములు తెలుపుతున్నామని, ఆదేవిధంగా ఇతర భక్తులు కూడా బంగారు విమాన నిర్మాణానికి వారు ప్రకటించిన బంగారాన్ని సమర్పించాల్సిందిగా కోరారు. ఆదేవిధంగా శ్రీ స్వామి వారి బాలాలయం యొక్క ప్రదేశంలో కళ్యాణమండపం, సంగీత భవనం నిర్మాణం తలపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాలయం ఉన్న ప్రదేశంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం నమ్మొద్దు

### కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లపై మంత్రి హరీశ్‌రావు నాతో మాట్లాడలేదు

**పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు మరోసారి వార్తల్లోకి వచ్చారు. కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లు చేయవద్దని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తనకు సూచించలేదని డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంత్రి తనకు ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నట్లుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం కొత్తగూడెంలోనే ఉన్నాను.. అక్కడి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు గడప గడపకు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి పేరు రావడంతో గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ప్రజలు, మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా కొత్తగూడెంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని స్పష్టం చేసిన శ్రీనివాసరావు సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తామని చెప్పారు.

## మద్యం అమ్మకాల్లో తెలంగాణది మొదటి స్థానం

● మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో రాష్ట్రం కలకల

● బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశంలో తెలంగాణ రాష్ట్రం మద్యం అమ్మకాలలో మొదటి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో కలకలలాడు తుందని హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటెల రాజేందర్ ఎద్దేవాచేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజే శ్వరరావు తలపెట్టిన ఇంటింటికి బిజెపి పాదయాత్రలో భాగంగా 50రోజులకు చేరడంతో సోమవారం ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన డబుల్‌బెడ్ ఇండ్లు, ఫింఛన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫల మైందని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నరేంద్రమోడీ సహకారంతో డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం చేయించి, ఫించన్లను అందజేస్తామని తెలిపారు.

అదేవిధంగా వైద్యంలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా అందించేదిశగా బిజెపికృషి చేస్తుందని, విద్యలో సైతం నాణ్యతకు ప్రాముఖ్యతను ఇస్తామన్నారు. ఎల్లమ్మబండలోని సర్వే నెంబర్ 57లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ అయ్యేలాచేసి అందులో శ్మశానవాటికను సైతం తమ స్వలాభాలకు వాడు కుంటున్న ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లి ప్రాంతంలో సీనియర్ నాయకుడైన దివంగతనేత వద్దేపల్లి నర్సింగరావు కుమారుడు వద్దేపల్లి రాజేశ్వరరావు 50 రోజులుగా బిజెపి భరోసాయాత్ర చేపట్టడం అభి నందనీయమన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటువేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు



యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

పన్నాల హరీశ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాయినేని సూర్య ప్రకాశ్‌రావు, అద్వానీ సూర్యారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల జీవనోపాధులు పెంపొందిస్తాం

● డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ షబ్బీర్‌అలి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మైనార్టీలకు 4శాతం రిజర్వేన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అయితే బిఆర్ఎస్ 12శాతం రిజర్వేషన్ చేస్తామని ఆచరించలేదని మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చైర్మన్ షబ్బీర్ అలి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మైనార్టీ డిక్లరేషన్ అంశంలో చైర్మన్ షబీబర్ అలి నేతృత్వంలో సమావేశం జరిగింది. ఏఐసిసి పరిశీలకులు రాష్ట్ర ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ మైనార్టీ చైర్మన్ సోహైల్ పాల్గొన్నారు. ముస్లిం డెవలప్మెంట్ వక్ఫ్‌బోర్డు భూములు పరిరక్షణ వంటి అంశాలపై విధానలు రూపకల్పన చేస్తామని షబ్బీర్ తెలిపారు. మైనార్టీల కోసం కెసిఆర్ ఏమీ చేయలేదని ఆయన ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనకు ఈ బాధ్యతలు ఇచ్చారని ధన్యవాదాలు షబ్బీర్ తెలిపారు.

**కెసిఆర్ చరిత్రలో పొరపాటు చేస్తున్నారు**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చరిత్రలో ఓ పొరపాటు చేస్తున్నారని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితం అక్కడే కామారెడ్డి గడ్డపై ముగించుకోవాలని కెసిఆర్ అనుకుంటున్నారని షబ్బీర్ అలి అన్నారు. పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మొదలై సిఎంగా అభివృద్ధి చెందిన కెసిఆర్ మళ్ళీ పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మారే తీర్పు కామారెడ్డి ప్రజలు ఇస్తారు మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ నిధులు ఇవ్వలేదు ఒక్కరి ఉపాధి కల్పించబడలేదు. మైనార్టీసబ్‌ప్లాన్ నిధులు కేటాయించలేదు. కామారెడ్డికి లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తా అని గత ఎన్నికల్లో కెసిఆర్ హామి ఇచ్చారు ఎక్కడ ఇచ్చారో చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణహిత చేవెళ్ళ నుంచి కామారెడ్డికి నీరు తీసుకొచ్చేందుకు వైఎస్ ప్రయత్నం చేశారని ఆప్రాజెక్టును నిలిపివేసిన ఘనుడు కెసిఆర్ అని ఆయన అన్నారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డి లో కూడా సిఎం పోటీచేయడం వ్యక్తులను టార్గెట్ చేయడమేనని అన్నారు. కామారెడ్డి ప్రజలపై తనకు విశ్వాసం ఉందని కెసిఆర్‌ను అక్కడ ప్రజలు ఓడిస్తారని చెప్పారు. కామారెడ్డి అభివృద్ధికి కెసిఆర్ చేసిందేమిలేదని ఉద్ఘాటించారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

● రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతులు, నేతల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ సభ్యులు రౌండ్‌టేబుల్ సమూవేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్, దొంతు నర్సింహ్మారెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ షుగర్‌పార్టీ మూపించిన పార్టీకి ఓటు వేయొద్దన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ 2014లో అధికారంలోకి రాగానే 100రోజుల్లో స్వాధీనం చేసుకుని ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. 10 సంవత్సరాల్లో రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. లక్షల టన్నుల చెరుకు క్రసింగ్ సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీని పునరుద్దరించకపోగా కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టనప్పుడే తీవ్రమైన నిరసన వ్యక్తం చేశామన్నారు.

## బాలలతో భిక్షాటన..తాగుబోతు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో భిక్షాటన చేస్తున్న వారిపై వారి వెనకాల వున్న వారిని పట్టుకు నేందుకు పోలీసుల దాడుల పరంపర కొ నసాగుతూనే వుంది. గడచిన నాలుగు రోజులుగా 60 మంది వరకు యాచకులతో పాటు వీరిచే భిక్షాటన చేయిస్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం నాడు ఫిలింనగర్‌లో పసిబాలల చేత వారి తల్లిదండ్రులకు తెలియకుండా యాచక వృత్తిలో దించిన తాగుబోతును కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల అదనపు డిసిపి హనుమంత రావు మీడియాకు వెల్లడించారు. ఫిలింనగర్‌లోని బసవతారక నగర్‌కు చెందదిన సూర్యప్రకాష్ (36) ఓ మాజీ ఫోటోగ్రాఫర్. ఇతను ఓ తాగుబోతు. తన వ్యసనాల కోసం అతను ఫిలింనగర్‌కు చెందిన ఐదుగురు బాలురచేత భిక్షాటన చేయించ సాగాడు. ఇందుకోసం వారిని వీలువున్న సమయంలో బస్ స్టాప్‌లలో ముఖాలకు ముసుగులు ధరింపచేసి, చేతిలో తాళం వేసిన ఓ చిన్నపాటి స్టీల్ బాక్స్‌ను ఇచ్చాడు. ఈ బాక్స్‌కు క్యూ ఆర్ కోడ్ కూడా ఇచ్చాడు. ఎవరైనా డబ్బులు వస్తే బాక్స్‌లో వేసే విధంగా జాగ్రత్త పడ్డాడు. ఇదే సమయంలో ఎవరైనా ఫోన్ పే చేసినా తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశాడు. ఐదుగురు బాలలను వారి తల్లి దండ్రులకు తెలియకుండా భిక్షాటన చేయించడం ఇతగాడి ప్రత్యేకత. పార్ట్ టైంగా ఈ బాలురు భిక్షాటన చేస్తుండగా ఇందుకుగానూ సూర్యప్రకాష్ వీరికి నిత్యం 50 రూపాయలు ఇచ్చేవాడు. నిత్యం కనీసం వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వచ్చేలా చూసుకునేవాడు. సాయంత్రం నిర్ణీత గడువు ముగియగానే సూర్యప్రకాష్ వచ్చి బాలల వద్ద నుంచి బాక్స్ తీసుకుని అందులోని డబ్బు లను తీసుకునేవాడు. ఇలా కొన్ని నెలలుగా ఇతగాడి గోల్‌మాల్ వ్యవహారం సాగుతోంది. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, ఫిలింనగర్ పోలీసులు సోమవారం ఉదయం దాడిచేసి మొదట ఐదుగురు బాలలను, ఆ తరువాత వీరిని ఈ వృత్తిలో దించిన సూ ర్యప్రకాష్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మూడు స్టీల్ బాక్స్‌లతో పాటు అందులోని 640 రూపాయలను, ఒక స్మార్ట్ ఫోన్‌ను కాగా భిక్షాటన చేస్తున్న ఐదుగురు బా లురను సికింద్రాబాద్‌లోని అమన్‌వేదిక స్నేహ ఘర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చగా సూర్యప్రకాష్‌ను తదుపరి విచారణ నిమిత్తం ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.



బాలలచే బిక్షాటన చేయిస్తూ పోలీసులకు పట్టుబడిన తాగుబోతు

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయండి

### ఇసికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ అధికార పార్టీ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ సుధీర్ఘ లేఖను భారత చీఫ్ ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు రాసినారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలు పెరుగుతాయని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంకు అవకాశం కల్పించకుండా ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేవలం బందోబస్తుకు మాత్రమే అవకాశం కల్పించి, అధికార కార్యక్రమాలకు మంత్రులను ఎమ్మెల్యేలను దూరంగా వుంచాలని ఆయన సూచించారు. 119 నియోజకవర్గాలకు గాను 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేసి లిస్టు విడుదల చేసినారని అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రారంభోత్సవాలకు కొత్తపథకాల ప్రకటన చేయకుండా చేయాలని కోరారు.

## పోలీసుల వల్ల గాయపడిన గిరిజన మహిళ లక్ష్మికి డబుల్‌బెడ్ ఇల్లు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసు దాడిలో గాయపడిన లక్ష్మీబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడంతో మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందించి బాధితురాలికి మూడులక్షల రూపాయల నగదు, ఒక డబుల్‌బెడ్ ఇల్ల ఇవ్వడానికి ఒప్పుకున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా బాధిత మహిళను ఆదుకోవడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. స్థానిక నాయకుడు చల్లా లక్ష్మారెడ్డి లక్షరూపాయల నగదు ఇచ్చారని ఆయనతోపాటు మరికొంత మంది సుమారు ఐదు లక్షల నగదు జమచేసి బాధితురాలు అందజేశామని ఆయన తెలిపారు. మరొక ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదింటి పెళ్లిని ఘనంగా జరిపేలా చేయాలని మంత్రికి విహెచ్ లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సబితా ఇంద్రారెడ్డి పూనుకోవాలని ఆయన కోరారు. ఈనెల 30న ఆమె కూతురు వివాహం అన్ని పార్టీలు బాధ్యతగా తీసుకొని చేయాలని హన్మంతరావు కోరారు.

## డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్థవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్

### ఫింగర్ ప్రింట్స్, మిస్సింగ్ కేసులు, జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలపై దృష్టి సారించాలి : డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన క్రైం రికార్డు బ్యూరో విభాగాల అర్థ వార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్ సోమవా రం జరిగింది. డిజిపి కార్యాలయం నుంచి ఈ ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. ఆయా జిల్లాలు,



డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్థవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు

కమిషనరేట్లకు చెందిన డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విభాగాల్లో డిసిఆర్‌బి, సిసిఆర్‌బిలు ఎంతో కీలకంగా వు న్నాయని అన్నారు. పోలీసు శాఖలో యూనీఫాం సర్వీస్ విషయంలో అధికారులు, సిబ్బంది రాజీలేకుండా పనిచేయాలని ఆయన కోరారు. పోలీసు శాఖలో కేసుల విషయంలో నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సి న చర్యల గురించి డిజిపి వివరించారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో మరింత తీవ్రంగా వ్యవహరించాలని ముఖ్యంగా చిన ్నతనంలో కనిపించకుండా పోయిన బాలల విషయంలో దర్పన్ సహాయాన్ని తీసుకోవాలని, ఫింగర్ ప్రింట్స్‌కు సంబంధించి మరింత నాణ్యత వచ్చేలా చూడాలని ఆయ న ఆదేశించారు. జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలు, బెయిల్‌పై వచ్చే నేరగాళ్లపై నిరంతరం నిఘా వుంచాలని డిజిపి ఆదేశించారు. ఫింగర్ ప్రింట్స్ విషయంలో మరింత దృష్టి సారించాలని, నేరాలు జరిగిన ప్రాంతంలో లభించే వేలిముద్రలను పాత నేరగాళ్ల వేలిముద్రలతో పోల్చి చూడడాన్ని తీవ్రం చేయాలని ఆయన కోరారు. వేలిముద్రల విభాగం అధికారుల పనితీరు వల్ల అనేక మంది కరుడుగట్టిన నేరగాళ్లు పట్టుబడిన విషయాన్ని డిజిపి ఈ సందర్భంగా ఉదహరించారు. ఇక డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బం ది తమ విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వుండాలని ఆయన కోరారు. కోర్టు కేసులను పర్యవేక్షించే సిబ్బంది మరింత అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ స మావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డి, డిఐజి గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.



# అల్కరాజ్‌పై జకోవిచ్ విక్టరీ

## చొక్కా చించుకుని మరీ జకో సంబరాలు

**సిన్సినాటి:** టెన్నిస్ దిగ్గజం వరల్డ్ నంబర్2గా ఉన్న టెన్నిస్ ప్లేయర్ సెర్బియా వీరుడు నొవాక్ జకోవిచ్ సంహగర్జనచేసాడు. చొక్కా చింపేసుకుని మరీ విజయం సంబరాలుచేసుకున్నాడు. సిన్సినటి ఓపెన్ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించిన అనంతరం జకో ఈ తరహా వేడుకలు చేసుకున్నాడు. 35 రోజులకిందట వింబుల్డన్ 2023 ఫైనల్‌లో అల్కరాజ్‌చేతిలో ఎదురైన పరాభవాన్ని గుర్తుచేసుకుంటూ విజయానందంతో ఊగిపోయాడు. 3గంటల 49 నిమిషాలు సాగిన ఫైనల్‌లో జకోవిచ్ 5-7, 7-6, 78-6 తేడాతో అల్కరాజ్‌ను ఓడించి తన ఏటిపి మాస్టర్స్ 1000 టైటిల్స్ సంఖ్యను 39కి పెంచుకున్నాడు. ఈమ్యాచ్ ఐటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా రికార్డయింది. రోజర్ ఫెదరర్ మార్డీ ఫిష్ మధ్య 2010లో జరిగిన మ్యాచ్ 2.49 నిమిషాలుజరిగింది. మ్యాచ్‌కు ముందువరకూ ఎటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా ఉంది. జకోవిచ్, అల్కరాజ్ కొదమ సింహాల్లా పోరాడి అభిమానులకు అసలుసిసలు టెన్నిస్ మజాను అందించారు. జకో ఛాంపియన్‌షిప్ పాయింట్‌వరకూ వచ్చి వెనకబడిపోయాడు. అయితే ఎట్టకేలకు విజయం జకోనే వరించింది. ఓటమి అనంతరం వరల్డ్‌నంబర్ ప్లేయర్ అల్కరాజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. అదేసమయంలో జకోవిచ్ విజయగర్వంతో ఊగిపోయాడు.

# డిడిసిఎకు కెకెఆర్ కెప్టెన్‌నితీష్‌రాణా గుడ్‌బై

## యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టిన యువ బ్యాటర్



**కోల్‌కత్తా:** టీమిండియా క్రికెటర్ ఐపిఎల్ 2023లో కెకెఆర్‌ఫ్రాంఛైజీ కెప్టెన్, 29 ఏళ్ల నితీష్‌రాణా సంచలన నిర్ణయం ప్రకటించాడు. తన సొంత రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఢిల్లీఅండ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్‌తో పదేళ్ల అనుబంధాన్ని తెంచేసుకున్నాడు. తదుపరి దేశవాళీ సీజన్‌నుంచి యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టాలని నిర్ణయించుకున్నాడు.ఆతడికి డిడిసిఎ నుంచి నిరభ్యంతర ధృవీకరణ కూడా లభించింది. రాణాకు ఢిల్లీ అసోసియేషన్‌తో అధికారికంగా అనుబంధం తెగిపోయినట్లయింది. త్వరలోప్రారంభం అయ్యే యుపిటి20 లీగ్‌తో రాణా యుపి క్రికెట్‌అసోసియేషన్‌తో జతకడుతున్నాడు. ఈ లీగ్ ప్రారంభసీజన్‌లో రాణా నోయిడబా సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. టీమిండియా తరపున ఒక వన్డే, రెండు టి20లు ఆడిన రాణా 2011లో ఢిల్లీ తరపున అరంగేట్రంచేసి 40కిపైగా ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు, 50కిపైగా లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 100కిపైగా టి20లు ఆడాడు. రాణా తన దేశవాళీ కెరీర్‌లో మొత్తం తొమ్మిదిసెంచరీలు, 46 అర్థసెంచరీలుసాధించాడు. ఢిల్లీ అసోసియేషన్‌తో తనకు సహకరించిన ప్లేయర్లు,సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# కుర్రాళ్లకోసం సన్‌రైజర్స్ టాలెంట్ హంట్!




**చెన్నై:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ రెడీ అవుతోంది. టీమ్‌నుప్రక్షాళన చేస్తున్న ఆరెంజ్ ఆర్మీ డిసెంబరులోజరిగే ఐపిఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. కొత్త హెడ్‌కోచ్,న్యూజిలాండ్ డేనియల్ వెటోరి పర్యవేక్షణలో మినీ వేలానికి సిద్ధం అవుతోంది. జట్టుకుభారం అయిన ఆటగాళ్లను వదిలేస్తున్న ఆరెంజ్ ఆర్మీ రిలీజ్‌చేసే వారి జాబితాను ఇప్పటికే రెడీచేసింది. హ్యారిబ్రూక్‌తోపాటు మయాంక్ అగర్వాల్‌ను వదులుకునేందుకు హైదరాబాద్ టీమ్ సిద్ధం అవుతోంది. ఇద్దరినీ వదులుకుంటే ఆరెంజ్ ఆర్మీకి 21.5 కోట్ల డబ్బు ఆదా అవుతోంది. టీమిండియా యువ స్టార్లపై ఆతను కన్నేసినట్లు జట్టు ప్రతినిధులు చెపుతున్నారు. హైదరాబాద్ స్టార్ తిలక్‌వర్మతోపాటు శుభ్‌మన్‌గిల్, పృథ్వీషాలను కొనుగోలుచేసేందుకు వెటోరి వ్యూహం అమలుచేస్తున్నాడు. ముగ్గురిలో ఒకరిని తీసుకున్నా జట్టుకు ఎంతో ఉపయోగమని చెపుతున్నాడు. శుభ్‌మన్‌గిల్,పృథ్వీషాలు తమ ఫ్రాంచైజీలు వీడతారని ప్రచారం వస్తోంది. వీరికి భారీ ఆఫర్‌ఇచ్చి జట్టులోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. శుబ్‌మన్‌గిల్‌కెప్టెన్సీ ఆఫర్‌కోసంచూస్తున్నాడు. దీనితో అలర్ట్ అయని సన్‌రైజర్స్ ఆతడిని రప్పించేందుకు ప్రయత్నాలుచేస్తోంది. అయితే సన్‌రైజర్స్‌కు పంజాబ్‌కింగ్స్‌నుంచి పోటీ వస్తోంది. గిల్ పంజాబ్ వ్యక్తికావడంతో లోకల్‌సెంటిమెంట్‌తో ఆతడిని జట్టులోకి తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ట్రేడింగ్ విండోద్వారా ఈ ఇద్దరి ఆటగాళ్లకోసం సన్‌రైజర్స్ ప్రయత్నాలు ముమ్మరంచేసింది. తిలక్‌వర్మ స్టార్‌క్రికెటర్‌గా రాణించడంతోముంబయి ఇండియన్స్ వదులుకోదు. వెటోరి సత్తాకలిగిన కుర్రాళ్లకోసం టాలెంట్‌హంట్ చేస్తున్నాడు.

# ఐర్లాండ్ సిరీస్‌లో త్రీ ఇండియన్స్ వేస్ట్!

## ఆటతీరుపై నెటిజన్ల ఫైర్



**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరిగిన టి20 సిరీస్‌లో భారత్‌జట్టు అద్భుతంగా ఆడింది. ఇంకోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో మ్యాచ్‌లో కొందరుటీమిండియా ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. వాషింగ్టన్‌సుందర్ ఏమాత్రం రాణించలేకపోయాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వచ్చిన ఆతడు ఈ సిరీస్‌లో కీలకం అనుకుంటే నిరాశపరిచాడు. ఇక శివమ్‌దూబే పరిస్థితి కూడా అంతే. రెండో టి20లో దూబేకు టీమిండియా కొంత అన్యాయంచేసింది. స్పిన్ సమర్ధంగా ఎదుర్కొనే దూబేను చివరివరకూ బ్యాటింగ్‌కు దింపలేదు. చివరిలోపేసర్లు వచ్చాక ఆతడు బరిలోకి దిగాడు. అప్పటికీ బ్యాట్‌తోరాణించాడు. కొంతముందు వస్తే క్రీజులో చెలరేగేవాడే. బౌలింగ్‌లో దూబే ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రెండు సిక్సర్లుఇచ్చిన తర్వాత తడబడ్డాడు. రెండు విభాగాల్లో మరింతగా రాణించాల్సి ఉంది. విండీస్‌టూర్‌లో అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ ఐర్లాండ్‌లో మాత్రం చతికిల బడ్డాడు. తొలిమ్యాచ్‌లో గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు రెండో మ్యాచ్‌లో కూడా పెద్దగా రాణించలేదు. ఒకే ఒక్కపరుగుచేసి ఔట్ అయ్యాడు. రెండుమ్యాచ్‌ల్లోనూ షార్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. ఆతడి ఆటతీరుచూసిన ఫ్యాన్స్ ఆతడికి జట్టులో చోటు దండగ అని పోస్టులుపెట్టారు. షార్ట్ బాల్స్ ఫేస్‌చేయడంలో తిలక్ కొంతకాలంగా తడబడుతున్నాడు. ఆసియా కప్‌కు ఎంపికైన ఆనందంలో అయినామూడో మ్యాచ్‌లో తిలక్‌సత్తా చాటతాడేమో చూడాలి.



# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

## జట్టును ప్రకటించిన బిసిసిఐ సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానేవచ్చింది. ఈమెగా ఈవెంట్‌కు 17 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్‌నేతృత్వంలోని సెలక్షన్ కమిటీప్రకటించింది. గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, అయ్యర్‌లకు ఆసియాకప్‌కోసం ఎంపికచేసిన జట్టులో చోటుకల్పించారు. అంతేకాకుండా ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తిలక్‌వర్మను కూడా తీసుకున్నారు. గాయం నుంచి కోలుకుని ఐర్లాండ్ సిరీస్‌లో ఉన్న ప్రసిద్‌కృష్ణకు కూడా జట్టులో స్థానం దక్కింది. వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూశాంసన్‌కు మాత్రం జట్టులో స్థానం లభించలేదు. ఆతడిని స్టాండ్‌బై ప్లేయర్‌గాఎంపికచేసారు. సోమవారం ఢిల్లీలోజరిగిన సెలక్షన్‌కమిటీ సమావేశంలో ఆసియాకప్ పాల్గొనే జట్టును ఖరారుచేసారు. ఈ ఏడాది ఆసియాకప్ శ్రీంక, పాకిస్తాన్ వేదికలుగా ఆసియాకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఆగస్టు 30 పాకిస్థాన్‌నేపాల్‌మధ్య మ్యాచ్‌తో టోర్నీ షురూ అవుతుంది. టీమిండియా తన తొలిమ్యాచ్ శ్రీలంక వేదికగా సెప్టెంబరు రెండున పాక్‌తో తలపడుతుంది. ఇక టీమ్‌పరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్,సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, హార్ధిక్‌పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, కుల్‌దీప్‌యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణ, స్టాండ్‌బై ప్లేయర్‌గా సంజూశాంసన్‌లను ఎంపికచేసినట్లు సెలక్షన్‌కమిటీ ప్రకటించింది.

# ఎమోజీలతో స్పిన్నర్ చాహల్ ఉద్వేగం!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023లో చోటు దక్కకపోవడంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ భిన్నంగా స్పందించాడు. సోషల్‌మీడియా వేదికగా తన ఆవేదన వ్యక్తంచేసాడు. ఎమోజీలతోనే తనబాధను వ్యక్తంచేసిన చాహల్ సెలక్టర్లతోపాటు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు సవాల్ విసిరాడు. కారుమబ్బులను చీల్చుకుంటూ సూర్యుడు ఉదయిస్తాడని ఎమోజీలతో గుర్తుచేసాడు. తాను కూడా నేలకు కొట్టిన బంతిలా జట్టులోకి దూసుకొస్తానని సవాల్ విసిరాడు. ఆసియాకప్ 2023కోసం ఎ ంపికచేసిన జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత్‌సెలక్షన్‌కమిటీప్రకటించింది. తిలక్‌వరక్మతోపాటు గాయాలతో రికవరీ అయి రీఎంట్రీ ఇచ్చిన శ్రేయష్‌అయ్యర్, కేఎల్‌రాహుల్‌కు ప్లేస్ ఇచ్చిన సెలక్టర్లు చాహల్‌ను మాత్రం పక్కనపెట్టారు. చాహల్‌పై వేటువేసి అక్షర్‌పటేల్‌నెంపికచేసారు.స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటిచ్చారు. చీఫ్ సెలక్టర్ అగార్కర్‌మాట్లాడుతూ బ్యాటింగ్ సామర్ధ్యం కలిగిన అక్షర్‌పటేల్‌ను ఎంపికచేసేందుకు మణికట్టు స్పిన్నర్‌ను పక్కనపెట్టామన్నాడు. పటేల్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోకూడా సత్తాచూపించాడని అందుకే ఆతడిని ఎంపికచేసామని అగార్కర్ చెప్పాడు. రోహిత్‌శర్మ మాట్లాడుతూ చాహల్‌తోపాటు అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లకు టీమిండియా తలుపులు తెరిచే ఉన్నాయన్నాడు. చాహల్‌కోసం ఒక పేసర్‌ను పక్కనపెట్టలేని పరిస్థితి. ఆసియాకప్ 2023జట్టులో 17 మందికిమాత్రమే చోటుంది. అందుకే చాహల్‌ను తీసుకోలేకపోయామని చెప్పాడు. చాహల్ పోస్టును 2018లో రోహిత్‌కూడా ఇలాగే ట్వీట్‌చేసాడని ఫ్యాన్స్ రెండు పోస్టులతో మళ్లీ రీపోస్టులు పెట్టారు.

# చైనాలో 40 యేళ్ల వృద్ధి రివర్స్‌గేర్

**చైనా, ఆగస్టు 21:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న చైనా ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అనేక నివేదికలు పేర్కొంటున్న విషయం విదితమే. అమెరికా మీడియా సంస్థ వాల్‌స్ట్రీట్ జనరల్ కూడా తాజాగా ఇదే విధమైన అంచనా వేసింది. సిద్ధంగా ఉన్న టైమ్ బాంబు'లా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించిన తరుణంలోనే ఈ కథనం వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలోకి ప్రవేశిస్తోందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారని వాల్‌స్ట్రీట్ జనరల్ తన ప్రత్యేక కథనంలో పేర్కొంది. ప్రతికూల జనాభా సరళి, అమెరికాతోపాటు దాని మిత్ర దేశాలతో సంబంధాలు దెబ్బతినడం వంటి అంశాలు వాణిజ్యం, విదేశీ పెట్టుబడులను ప్రమాదంలో పడేస్తున్నాయని డబ్ల్యూఎస్‌జె అభిప్రాయపడింది. ఆర్థిక వ్యవస్థ బలహీనత ప్రభావం దీర్ఘకాలం ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశ 'ఆర్థిక నమూనా' పేలిపోయిందని తెలిపింది. చైనా ఆర్థిక చరిత్రలోనే అత్యంత భారీ మార్పును చూస్తున్నామని ఆర్థిక సంక్షోభాల వ్యవహారా ల్లో నిపుణులైన కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అడమ్ టూజ్ పేర్కొన్నట్లు డబ్ల్యూఎస్‌జె పేర్కొంది. బ్యాంకు ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ డేటా ప్రకారం, చైనా ప్రభుత్వం దాని ఆధీనంలోని సంస్థలు కలిపి తీసుకున్న రుణాలు ఆ దేశ జిడిపిలో 300 శాతానికి పెరిగాయని తెలిపింది. పవర్ కారిడార్‌ల విషయానికి వస్తే, గత దశాబ్ద వృద్ధి నమూనా దాని పరిమితులకు చేరుకుందని సీనియర్ అధికారులు గుర్తించినట్లు పేర్కొంది.



ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టాలను ఎదుర్కొంటోందని 40యేళ్లుగా కొనసాగిస్తోన్న వృద్ధి నమూనా విఫలమైపోయిందని పేర్కొంది. జనాభా, ఆర్థిక సమస్యలు, చైనాను 'పేలడానికి

# రికార్డుస్థాయికి ఇపిఎఫ్ఒ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒలో మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య భారీగా పెరిగింది. జూన్ నెలలో అత్యధికంగా వీరి సంఖ్య ఉన్న సంస్థ ప్రకటించింది. ఆగస్టు 2022 తర్వాత అత్యధికంగా మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య జూన్ నెలలో 11 లక్షలు చేరినట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంఖ్య మే నెలలో 9.2 లక్షల మంది ఉద్యోగులు ఇపిఎఫ్‌లో చేరారు. ఇక్కడ విశేషం ఏమిటంటే, ఇపిఎఫ్ఒలో తొలిసారిగా 0.28 మిలియన్ల మంది మహిళా సభ్యులు చేరినట్లు డేటా వెల్లడించింది. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన కొత్త మహిళా సభ్యుల శాతం గత 11 నెలల్లో అత్యధికంగా ఉంది. ఇపిఎఫ్ఒ పేరోల్ డేటా ఆర్థిక వ్యవస్థలో అధికారిక రంగ ఉద్యోగ సృష్టికి అధిక ఫ్రీక్వెన్సీ కొలతగా పరిగణించబడుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్థభాగంలో ఇపిఎఫ్ఒలో కొత్తగాప్రవేశించిన వారి సంఖ్య 10 లక్షల కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా చేరిన సభ్యుల్లో 18-25 సంవత్సరాల వయస్సు గల వారు ఈ నెలలో జోడించబడిన మొత్తం కొత్త సభ్యుల్లో 57.87శాతం ఉన్నారు. వీరు దేశంలోని సంఘటిత రంగ వర్క్‌ఫోర్స్‌లో చేరిన మొదటిసారి ఉద్యోగార్థులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇపిఎఫ్ఒ జూన్ 20123లో 17.8లక్షల మంది సభ్యులను నికరంగా జోడించింది. అలాగే డేటా ప్రకారం సుమారు 12.6 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. వీరు ఇపిఎఫ్ఒ సరికొత్త రికార్డులు తమ ఉద్యోగాలను మార్చుకున్నారని ఇపిఎఫ్ఒ వెల్లడించింది. 3,491 సంస్థలు ఈ నెలలో తమ మొదటి ఎలక్ట్రానిక్ చలాన్ కమ్ రసీదుని పంపడం ద్వారా తమ ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతను పొడిగించాయని డేటా వెల్లడించింది.




# 22 యాప్‌లపై గూగుల్ వేటు

**వాషింగ్టన్, ఆగస్టు 21:** మాల్‌వేర్ దాడుల నుంచి యూజర్లకు భద్రత కల్పించేందుకు డెవలప్ పాలసీని పాటించని యాప్‌లను ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే మరో 22 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. ఈ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు గూగుల్ ప్లేస్టోర్ నిబంధనలకు విరుద్ధంగా డేటా సేకరించడంతోపాటు, యూజర్ అనుమతి లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసి ప్రకటనలు స్క్రోల్ చేయడం వంటివి చేస్తున్నారని మెకాఫే సైబర్ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. దీనివల్ల యూజర్ ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ త్వరగా తగ్గిపోవడంతోపాటు, మొబైల్ డేటా కూడా ఖాళీ అవుతుందని వెల్లడించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి తొలగించిన వాటిలో లైవ్ టివి, మ్యూజిక్ డౌన్‌లోడ్, డిజిటల్ గిఫ్టింగ్, కొరియన్ లైవ్ టివి, ఆన్‌లైన్ లైవ్ టివి, ఉచిత మ్యూజిక్ రింగ్‌టోన్, సోషల్ మీడియా స్ట్రీమింగ్ కేటగిరి యాప్‌లు ఉన్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు ఈ యాప్‌లను సుమారు 2.5 మిలియన్ మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించింది. యూజర్లు వెంటనే తమ డివైజ్‌ల నుంచి వీటిని తొలగించాలని సూచించింది. ప్లేస్టోర్ నుంచి తొలగించిన యాప్‌ల వివరాలు కంపోజ్ మ్యూజిక్ విత్ ఇన్‌స్ట్రుమెంట్స్, ట్రాట్ మ్యూజిక్ బాక్స్, ఏటి ప్లేయర్, మ్యూజిక్ ప్లేయర్-ఆడియో ప్లేయర్, పబ్జీ మొబైల్, ఎమ్‌మ్యూజిక్, ఆన్‌ఎయిర్ ఎయిర్‌లైన్ మేనేజర్, లైవ్‌ప్లే, స్క్రీమ్‌కర్ లైవ్ స్ట్రీమింగ్, వాచ్ రియల్‌టైమ్ టివి డిఎంబి, కామ్ ఆన్‌ఎయిర్, ఆల్ ప్లేయర్, రింగ్ టోన్ ఫ్రీ మ్యూజిక్, బారో, న్యూలైవ్, బారోటివి, బారో, మ్యూజిక్ డౌన్‌లోడర్, మ్యూజిక్ బడా, జిహో సాఫ్ట్ మొబైల్ రికవరీ యాప్, డిఎంబి యాప్‌లున్నాయి.

# 120% పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఈ యేడాది రెండో త్రైమాసికంలో దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి 120శాతం నమోదైంది. హైబ్రిడ్ వాహనాలు 400 శాతం పెరిగాయని సోమవారం ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ సిబర్ మీడియా రీసెర్చ్ (సిఎంఆర్) నివేదిక ప్రకారం వాహనాల్లో అత్యాధునిక టెక్నాలజీ అయిన అడ్వాన్స్‌డ్ డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఎడిఎఎస్) వినియోగం గతేడాది కంటే 350శాతం అధికంగా ఉండడం వల్ల ఈవీల వృద్ధిగణనీయంగా పెరుగుతోందని సిఎంఆర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల్లో కనెక్టెడ్ ఫీచర్ల వినియోగం భారీగా పెరగడం కూడా ఇందుకు దోహదపడింది. ఇదే సమయంలో కార్ల తయారీ కంపెనీలు కూడా వేగంగా కొత్త మోడళ్లను విడుదల చేస్తూ వినియోగదారులను ఈవీ వైపు మారేందుకు సహకారం అందిస్తున్నాయి. ఇటీవల కార్లతయారీ



కంపెనీ లు లెవల్-2 ఎడిఎఎస్ ఈవీలను మార్కెట్లో విడుదల చేయడంపై దృష్టిసారించాయి. ఇందులో అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ సెంటరింగ్, ఆటోమేటెడ్ లే ఛేంజ్ వంటి కొత్త ఫీచర్లు ఉన్నాయి. మరోవైపు టయోటా, మారుతీ సుజుకి, హోండా మోటార్స్ సహా పలు కంపెనీలు హైబ్రిడ్ వాహనాలను విడుదల చేస్తూ మెరుగైనవృద్ధిని సాధిస్తున్నాయి. ఈ యేడాది చివరి నాటికి 5 శాతానికిపైగా ప్యాసింజర్ వాహనాలు పూర్తి ఎలక్ట్రిక్ విభాగంలో ఉండనున్నాయని నివేదిక పేర్కొంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, కొనుగోళ్ల మద్దతుతో సోమవారం రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల ప్రభావం మన మార్కెట్లపై పడింది. దేశీయంగా ఐటి సహా అన్ని రంగాల షేర్లూ రాణించాయి. దీంతో సెన్సెక్స్ 65వేల పాయింట్ల ఎగువన ముగియగా, నిఫ్టీ 19,400 స్థాయికి కాస్త దూరంలో ముగిసింది. చివరికి సెన్సెక్స్ 267.43 పాయింట్లు లాభపడి 65,216.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 83.45 పాయింట్లు లాభపడి 19,393.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.11గా ఉంది. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి వేరుపడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ స్టాక్ ఎక్చేంజీల్లో సోమవారం లిస్ట్ అయింది. ఉదయం బిఎస్‌ఇలో 1.20 శాతం పెరిగి రూ.265 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.262 వద్ద ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత ఇంట్రాడేలో 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌కు చేరింది. చివరికి బిఎస్ఇలో రూ.251.75 వద్ద, ఎన్ఎస్ఇలో 248 రూపాయల వద్ద షేర్లు ముగిసాయి.




# వాణిజ్యం

## ఢిల్లీ హైకోర్టులో గూగుల్‌కు ఊరట..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** గూగుల్ అందిస్తున్న సేవల్లో వినియోగదారులు ఎక్కువగా ఉపయోగించే ఓ విభాగం పేమెంట్‌సర్వీసెస్. 'గూగుల్ పే' ద్వారా ఇండియాలో యుపిఐ ఉపయోగించి చెల్లింపులు జరిపేందుకు యూజర్స్‌ను ఈ యాప్ అనుమతిస్తోంది. అయితే గూగుల్ పే ఢిల్లీ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. గోప్యతా నిబంధనలను గూగుల్ పే ఉల్లంఘిస్తోందంటూ ఢిల్లీ హైకోర్టులో రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలయ్యాయి. అయితే వీటిని న్యాయస్థానం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ నేతృ త్వంలోని ధర్మాసనం, ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో టెక్ దిగ్గజానికి ఉపశమన లభించినట్లయింది. పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్‌గా గూగుల్ పే అనధికార




కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అభిజిత్ మిశ్రా అనే వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించారు. పిఎస్ఎస్ సహా ఇతర చట్టపరమైన నిబంధనల ప్రకారం అధికారం పొందిన ఎంటిటిల జాబితాలో గూగుల్‌పే లేదని వాదించారు. తద్వారా ఈ సేవలు అందించే దుకు అవసరమైన పూర్తి స్థాయి పర్మిషన్ కూడా లేదన్నారు. అయితే ఈ పిటిషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు. గూగుల్ పే అనేది కేవలం థర్డ్ పార్టీ యాప్ ప్రొవైడర్ మాత్రమేనని పేర్కొన్నారు. అందువల్ల దీనికి చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం ప్రకారం ఆర్‌బిఐ నుంచి ఎటువంటి అనుమతి అవసరం లేదన్నారు. కాబట్టి ఈ పిటిషన్ పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెప్పారు. భాగస్వామ్య బ్యాంకులకు పెద్ద మొత్తంలో కస్టమర్ బేస్‌ను అందించేందుకు గూగుల్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ రూపొందించబడినట్లు ధర్మాసనం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14